
నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 16,ఆగష్టు 2026 16 పేజీలు















- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండాలను ఆవిష్కరించిన మంత్రులు పోలీసుల గౌరవ వందనం స్వీకరణ
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

2లో..

# ప్రపంచానికి ఆదర్శం.. స్వాతంత్ర్య సంగ్రామం

*సూర్యాపేట/యాదాద్రి భువనగిరి/నల్లగొండ, ప్రతినిధి, ఆగస్టు14, ప్రభాతవార్త:*



# అభివృద్ధి పథకాలలో యాదాద్రి భువనగిరి

- రూ.314 కోట్లతో 2.40 లక్షల మంది రైతులకు రైతుభరోసా
- 9,650 ఇందిరమ్మ ఇళ్లు.. 4,829 గృహప్రవేశాలు
- 2.52 లక్షల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు
- సాగునీటి ప్రాజెక్టులకు రూ.2 వేల కోట్లకు పైగా వ్యయం
- ప్రగతి పథంలో జిల్లా

2లో..

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*

సంక్షేమం.. అభివృద్ధి.. మౌలిక వసతులు.. సాగునీరు.. వ్యవసాయం.. విద్య, వైద్య రంగాలకు సమ ప్రాధాన్యం ఇస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రగతి పథంలో పరుగులు తీస్తోందని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివరించారు.



# పోరాటాల గడ్డ నల్లగొండ..

2లో..

- అభివృద్ధిలోనూ అగ్రగామిగా నిలబడతాం
- ఏ పోరాటమైనా నల్లగొండది ఒక చరిత్ర
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

*నల్లగొండ, ప్రతినిధి, ప్రభాతవార్త, ఆగస్టు 15,*

స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాటంలో నల్లగొండ జిల్లా కీలక పాత్ర పోషించిందని, ఇక అభివృద్ధిలోనూ జిల్లాను తెలంగాణకు ఆదర్శంగా నిలబెట్టడమే

# పేదల చిరకాల స్వప్నం సొంతింటి కల

*నల్గొండ, ప్రతినిధి, ప్రభాతవార్త, ఆగస్టు 15*

8లో...



# నేటితో గడువు ముగింపు

- ఈకేవైసీ చేయకుంటే గ్యాస్ కట్!
- నల్గొండలో 6.19 లక్షలు, సూర్యాపేటలో 4.06

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*

16లో...

# అభివృద్ధి పథకాలతో యాదాద్రి భువనగిరి..

### ప్రగతి పథంలో జిల్లా

**రూ.314 కోట్లతో 2.40 లక్షల మంది రైతులకు రైతుభరోసా**

**9,650 ఇందిరమ్మ ఇళ్లు.. 4,829 గృహప్రవేశాలు**

**2.52 లక్షల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు**

**సాగునీటి ప్రాజెక్టులకు రూ.2 వేల కోట్లకుపైగా వ్యయం**

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*

సంక్షేమం.. అభివృద్ధి.. మౌలిక వసతులు.. సాగునీరు.. వ్యవసాయం.. విద్య, వైద్య రంగాలకు సమ ప్రాధాన్యం ఇస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రగతి పథంలో పరుగులు తీస్తోందని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివరించారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన,ప్రగతి ప్రణాళికల్లో భాగంగా జిల్లాలోని ప్రతి వర్గానికీ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**ఇందిరమ్మ ఇళ్లలో పేదల గృహప్రవేశాలు..**

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో జిల్లాలో 9,650 మంది లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటికే 4,829 ఇళ్లలో గృహప్రవేశాలు పూర్తయ్యాయని తెలిపారు. నిర్మాణ దశలను బట్టి లబ్ధిదారుల ఖాతాల్లో రూ.237 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. 'గుడిసెలేని రాష్ట్రం' లక్ష్యంలో భాగంగా రెండో దశలో 2.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.

**సాగునీటికి రూ.2 వేల కోట్లకుపైగా కసరత్తు...**

జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం భారీగా దృష్టి సారించిందని గుత్తా తెలిపారు. ప్యాకేజీ-15 ద్వారా 63,300 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో రూ.617 కోట్లతో చేపట్టిన పనులు 79.88 శాతం పూర్తయ్యాయని చెప్పారు. ప్యాకేజీ-16లో రూ.1,059.75 కోట్లతో 55.51 కిలోమీటర్ల పనులు చేపట్టగా.. 60 శాతం పూర్తయ్యాయని వివరించారు. ఈ ప్యాకేజీ ద్వారా తొమ్మిది మండలాల్లో 1,65,500 ఎకరాలకు సాగునీరు అందించే ప్రతిపాదనలు ఉన్నాయన్నారు.రూ.358.16 కోట్లతో చేపడుతున్న గంధమల్ల జలాశయం పూర్తయితే ఆలేరు నియోజకవర్గంలో 56 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, 50 చెరువులకు నీరు అందే అవకాశం ఉందన్నారు. భూసేకరణ, పరిహారం చెల్లింపులు కొనసాగుతున్నాయని తెలిపారు. బునాదిగాని, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాలువల పనులు కూడా పురోగతిలో ఉన్నాయని, గోకారం రిజర్వాయర్ వరకు పనులు పూర్తిచేసి జూలై 21న నీటిని విడుదల చేసినట్లు పేర్కొన్నారు.

**2.52 లక్షల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు..**

జిల్లాలోని 515 రేషన్ దుకాణాల ద్వారా 2,52,265 కుటుంబాలకు ప్రతి నెలా 5 వేల మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 2025-26 యాసంగిలో 359 కొనుగోలు కేంద్రాల ద్వారా 51,945 మంది రైతుల నుంచి 5,25,538 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.1,245 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. సన్నధాన్యం పండించిన రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించినట్లు వివరించారు.జిల్లాలోని 2,52,265 రేషన్‌కార్డు కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని శనివారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రారంభించనున్నట్లు తెలిపారు.

**మహిళలకు మహాలక్ష్మి..**

ఇళ్లకు జీరో బిల్లు.మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 2.50 కోట్ల మంది మహిళా ప్రయాణికులకు రూ.131.78 కోట్ల విలువైన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకంలో 1,28,282 మంది లబ్ధిదారులకు 8,09,387 సిలిండర్లు అందించి రూ.25.91 కోట్ల సబ్సిడీని ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. గృహజ్యోతి పథకం కింద 1,52,733 మంది వినియోగదారులకు మార్చి 2024 నుంచి రూ.135.52 కోట్ల విలువైన విద్యుత్‌ను జీరో బిల్లుతో అందిస్తున్నట్లు వివరించారు.ఉపాధి.. పెన్షన్లకు పెద్దపీఉపాధి హామీ పథకం ద్వారా 15.74 లక్షల పనిదినాలు కల్పించి రూ.57.42 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. చేయూత కింద 95,779 మంది వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, గీత, చేనేత, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులకు నెలకు రూ.24.11 కోట్ల పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కొత్త చేయూత పెన్షన్లకు అర్హులు ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాల కింద రూ.629.35 కోట్ల లక్ష్యానికి గాను రూ.162.67 కోట్ల రుణ సదుపాయం కల్పించామని, స్త్రీనిధి ద్వారా 316 సంఘాలకు రూ.10 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు.

**విద్య.. వైద్య రంగాల్లో ముందడుగు.**

.జిల్లాలో 39,296 మంది విద్యార్థులకు సన్నబియ్యంతో వండిన అన్నం, వారానికి మూడుసార్లు గుడ్లు, రాగిజావ అందిస్తున్నట్లు తెలిపారు. 45,262 మంది విద్యార్థులకు ఉచిత ఏకరూప దుస్తులు, 2.93 లక్షల పాఠ్యపుస్తకాలు, 53,815 వర్క్‌బుక్స్ అందించినట్లు చెప్పారు. మార్చి 2026లో జరిగిన పరీక్షల్లో 12,332 మందికి గాను 7,973 మంది ఉత్తీర్ణులయ్యారని వివరించారు.

**రోడ్లు.. వంతెనలకు రూ.727 కోట్లు...**

గ్రామీణ ప్రాంతాల్లో హెచ్ఏఎం పథకం కింద 73 రహదారులను 313 కిలోమీటర్ల మేర రూ.273 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టినట్లు తెలిపారు. ఆర్అండ్‌బీ శాఖలో 11 రహదారులను 194 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేసేందుకు రూ.498.68 కోట్లు మంజూరు కాగా టెండర్ ప్రక్రియ పూర్తయిందన్నారు. రాష్ట్ర ప్రణాళిక నిధులతో 19 రోడ్లు, 31 వంతెనలకు రూ.727.56 కోట్లతో పనులు చేపట్టినట్లు వివరించారు.

**20,429 సీసీ కెమెరాలతో నిఘా..**

.నేరాల నియంత్రణకు జిల్లాలో గ్రామాలు, పట్టణాలు, ప్రధాన కూడళ్లలో 20,429 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యమిస్తూ ప్రజల్లో సామాజిక దురాచారాలపై అవగాహన కల్పించేందుకు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్యార్థుల దేశభక్తి నృత్యాలు ఆకట్టుకున్నాయి. విధుల్లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అక్షాంశ్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, మున్సిపల్ చైర్మన్ శ్రీ వాణి, వైస్ చైర్మన్ మంజుల, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, జడ్పీ సీఈవో శోభారాణి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పోరాటాల గడ్డ నల్లగొండ..

*నల్లగొండ, ప్రతినిధి, ప్రభాతవార్త, ఆగస్టు 15,*

స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాటంలో నల్లగొండ జిల్లా కీలక పాత్ర పోషించిందని, ఇక అభివృద్ధిలోనూ జిల్లాను తెలంగాణకు ఆదర్శంగా నిలబెట్టడమే తన లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం నిర్వహించిన వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించడంతో పాటు జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వివరించారు. 1857 సిపాయిల తిరుగుబాటు నుంచి మహా త్మాగాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, సుభాష్ చంద్రబోస్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, భగత్‌సింగ్ తదితరుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్రం లభించిందన్నారు. స్వాతంత్రం అంటే కేవలం ఒకరోజు పండుగ కాదని, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయడమే నిజ మైన స్వాతంత్ర్య స్ఫూర్తి అన్నారు.పోరాటాల చరిత్ర నల్లగొండదిచాకలి ఐలమ్మ, రావి నారాయణరెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, బొమ్మగాని ధర్మభిక్షం వంటి మహనీయుల త్యాగాలను మంత్రి స్మరించారు. నల్లగొండ అంటే పోరాటం.. నల్లగొండ అంటే త్యాగం..

**నల్లగొండ అంటే తిరుగుబాటు..**

నల్లగొండ అంటే ఆత్మగౌరవం అని అన్నారు. ఏ పోరాటమైనా నల్లగొండది కేవలం పాత్ర కాదు.. ఒక చరిత్ర అని, ఉద్యమ చరిత్రను తిరగేస్తే ప్రతి పేజీలో నల్లగొండ పోరాట స్ఫూర్తి కనిపిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం తాను మంత్రి పదవిని సైతం త్యాగం చేసి ఉద్యమంలో పాల్గొన్నానని, ప్రజల ఆశీస్సులే తనకు బలమన్నారు. నల్లగొండ నీటి సమస్యల పరిష్కారంతో పాటు జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**స్వాతంత్ర్య కానుకగా సంక్షేమ పథకాలు**స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 2.25 లక్షల కొత్త పింఛన్లు, 5 లక్షల కుటుంబాలకు గ్యాస్ సబ్సిడీ, సుమారు 4 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్, 1.06 కోట్ల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో మహిళలు, ట్రాన్స్‌జెండర్లకు 8.73 కోట్ల ఉచిత ఆర్టీసీ ప్రయాణాలు కల్పించి రూ.408.20 కోట్ల ప్రయోజనం అందించామని తెలిపారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం కింద 2,53,534 మంది లబ్ధిదారులకు రూ.50.03 కోట్ల సబ్సిడీ అందించామన్నారు. జిల్లాలో 5,42,194 కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 81,279 కొత్త రేషన్ కార్డులు జారీ చేశామని, 1,55,114 కొత్త పేర్లు నమోదు చేశామని వివరించారు

**.రైతులకు అండగా..** ప్రభుత్వం రైతుభరోసా కింద 5,35,253 మంది రైతులకు రూ.715 కోట్లు జమ చేశామని, రైతుబీమా కింద 1,143 మంది రైతుల కుటుంబాలకు రూ.57.15 కోట్లు అందించామని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో 44,500 ఎకరాల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రణాళిక రూపొందించామన్నారు. 2025-26లో 1,350 వ్యవసాయ పనిముట్లను రూ.6.73 కోట్ల రాయితీతో అందిస్తున్నామని, పత్తి, ధాన్యం కొనుగోళ్ల ద్వారా రైతులకు మద్దతు ధర కల్పించామని తెలిపారు.

**ఇందిరమ్మ ఇళ్లు.. మహిళా సాధికార** ఇందిరమ్మ ఇళ్ల పథకంలో జిల్లాకు మొదటి విడతగా 17,873 ఇళ్లు మంజూరు కాగా 4,360 ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. ఇప్పటి వరకు రూ.415 కోట్లు లబ్ధిదారులకు చెల్లించామన్నారు. రెండో విడతలో ప్రతి నియోజకవర్గానికి 2 వేల ఇళ్లు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. నల్లగొండలో రూ.2.50 కోట్లతో నీలగిరి మహిళా మార్ట్, గంధంవారిగూడెంలో రూ.3.50 కోట్లతో మహిళా శక్తి పెట్రోల్ పంపు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలు, వడ్డీలేని రుణాలు అందిస్తున్నామన్నారు.సాగునీరు, తాగునీటికి ప్రాధాన్యంఏఎంఆర్-ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు ద్వారా 30 టీఎంసీల కృష్ణా జలాలతో 3 లక్షల ఎకరాలకు సాగునీరు, 516 ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామాలకు తాగునీరు అందించే లక్ష్యంతో పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం 44 కిలోమీటర్లలో 35 కిలోమీటర్ల పనులు పూర్తయ్యాయని చెప్పారు. డిండి, బ్రాహ్మణవెల్లంల ఎత్తిపోతల పథకాల పనులు కొనసాగుతున్నాయన్నారు. నల్లగొండ పట్టణానికి 24 గంటల తాగునీరు అందించడమే లక్ష్యమని, రూ.83 కోట్లతో నీటి ప్లాంట్‌కు శంకుస్థాపన చేశామని, మరో రూ.300 కోట్లు మంజూరు చేయించామని తెలిపారు.

**విద్య, ఆరోగ్యం, ఉపాధికి పెద్దపీఠ** జిల్లాలో 1,247 పాఠశాలల్లో 75,469 మంది విద్యార్థులకు ఉచిత ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలల నిర్మాణం చేపడుతున్నామన్నారు. నల్లగొండలో రూ.20 కోట్లతో నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేసి నిర్వహించిన ఉద్యోగ మేళాలో 125 కంపెనీలు, 3,500 మంది యువత పాల్గొనగా సుమారు 600 మంది ప్రాథమికంగా ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని, జిల్లాలో 38,403 మంది పేదలు చికిత్స పొందగా రూ.119.11 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఆరోగ్య మహిళా కేంద్రాల ద్వారా 1,42,712 మందికి పరీక్షలు నిర్వహించామని వివరించారు.

**రహదారులు, పరిశ్రమల అభివృద్ధి** పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.583.47 కోట్లతో 3,679 పనులు మంజూరు కాగా 1,290 పనులు పూర్తయ్యాయని తెలిపారు. రహదారుల అభివృద్ధికి మొదటి దశలో 532.05 కిలోమీటర్ల పనులకు రూ.1,457.66 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. మర్రిగూడ బైపాస్ పైవంతెనను ప్రారంభించామని తెలిపారు. 41 పరిశ్రమలకు అనుమతులు ఇచ్చి రూ.388.40 కోట్ల పెట్టుబడులు, 1,402 మందికి ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో నాలుగు యూనిట్ల నుంచి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమైందని, ఐదో యూనిట్‌ను ఆగస్టు చివరి నాటికి ప్రారంభిస్తామని చెప్పారు.

**గ్రామీణాభివృద్ధి, సంక్షేమం...**చేయూత పథకం కింద జిల్లాలో 1,99,087 మంది లబ్ధిదారులకు నెలకు రూ.51.27 కోట్ల పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. కొత్త పింఛన్ల కోసం ఆగస్టు 31 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ఉపాధి పథకాల ద్వారా రూ.67.42 కోట్లు ఖర్చు చేసి ఉపాధి కల్పించామని తెలిపారు. విద్యార్థులు, గిరిజనులు, దళితులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, దివ్యాంగులు తదితర వర్గాలకు వసతి, ఉపకార వేతనాలు, ఆర్థిక సహాయం అందిస్తున్నామని వివరించారు. జిల్లాలో 4,86,591 ఇళ్ల జనాభా గణన పూర్తయిందని, ఓటర్ల ప్రత్యేక సవరణలో 89.54 శాతం మంది ఓటర్లను డిజిటలైజ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్, ఇంచార్జి మంత్రి, పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ప్రధాన న్యాయమూర్తి, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి ఆదర్శం... స్వాతంత్ర్య సంగ్రామం

*ప్రభాతవార్త, నడిగూడెం*

ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగా దేశానికి స్వాతంత్రం సిద్ధించింది. వారి త్యాగాలను గుర్తు చేస్తూ 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆయా జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాలలో, ఎస్పీ కార్యాలయాలలో, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, మున్సిపల్ చైర్ పర్సన్స్, సింగిల్ విండో చైర్మన్లు తమ తమ కార్యాలయాల ముందు జాతీయ జెండాలను ఎగురవేసి స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. సూర్యాపేట కలెక్టరేట్ లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలో రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని అహింసే అస్త్రంగా మహాసంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పందాను పరిచయం చేసింది మహాత్మా గాంధీ అని అన్నారు. మహానుభావుల త్యాగాలను గుర్తు చేసుకొని వారి ఆశయ సాధనకు కృషి చేయాలని ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ఏ మేరకు లబ్ధిదారులు లబ్ధి పొందారు ప్రభుత్వము ఎంత ఖర్చు చేసింది తదితర అంశాలను ఈ సందర్భంగా ఉత్తంకుమార్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. సంక్షేమ పథకాలకు ప్రజలనుండి మంచి స్పందన వస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు స్మార్ట్ రేషన్ కార్డులను కూడా వినియోగదారులకు అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. నల్లగొండ కలెక్టరేట్ లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. సంక్షేమంలో రాష్ట్రం దూసుకుపోతుందన్నారు. అర్హులందరికీ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రంలో వివిధ రంగాలు గణనీయమైన అభివృద్ధి సాధిస్తూ ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా పాలన, ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఎన్నో సమస్యలు పరిష్కారం జరిగినట్లు తెలిపారు. విద్యా రంగంలో వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ సందర్శించారు. ప్రదర్శించిన శకటాలను తిలకించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. చక్కగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించిన విద్యార్థులను అభినందించారు. ఉత్తమ అధికారులు, ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేసి సన్మానించారు. వివిధ శాఖల్లో ఉత్తమ అధికారులు, ఉద్యోగులను ఎంపిక చేసి ఈ వేడుకల సందర్భంగా సన్మానించి అవార్డులను అందజేశారు. మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లాల కలెక్టర్లు తేజస్ నందలాల్ పవర్, చంద్రశేఖర్, అనురాగ్, ఎస్పీలు, జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కట్టంగూర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కట్టంగూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త,** మండలంలోని పలు ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలు, విద్యా సంస్థలలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపు కున్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై మునుగోటి రవీందర్, మండల తహశీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఏ.పుష్పలత, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ అంజన్ రెడ్డి, పిఎసిఎస్ కార్యాలయంలో సీఈవో బంద మల్లారెడ్డి, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ జమున, కట్టంగూర్ మేజర్ గ్రామ పంచాయతీలో సర్పంచి ముక్కాముల శ్యామల శేఖర్, సంఘ బంధం కార్యాల యం వద్ద సంఘ బంధం మండల అధ్యక్షురాలు ఐతగోని ఝాన్సీ, నర్సింహగౌడ్, వ్యవసాయాధికారి కార్యాలయం లో ఎఓ గిరిప్రసాద్, ఉన్నత పాఠశాలలో హెచ్ఎం, మండల విద్యాధికారి అంబటి అంజయ్య, లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో అధ్యక్షులు గుడిపాటి శివప్రసాద్, కెజిబివిలో ప్రత్యేకాధికారిణి ఎం. నీలాంబరి, చేనేత సహకార సంఘం వద్ద చైర్మన్ నల్ల వందరి, ప్రాథమిక పాఠశాల లో హెచ్ఎం నరేష్ లు జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ జడ్పీటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరబోయిన వెంకన్న, డిప్యూటీ తహశీల్దార్ ఫ్రాంక్లిన్ అల్బర్ట్, ఎంపిఓ కె.స్వరూపారాణి, ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ భోనగిరి రమేష్, ఎపిఓ కె. రాంమోహన్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ దోరెపల్లి పద్మ, కట్టంగూరు ఉపసర్పంచ్ గుండు రాంబాబు గౌడ్, పోలీస్ సిబ్బంది, హైకోర్టు న్యాయవాది, డాక్టర్ శేరి ఛత్రపతి, మేడి ఇద్దయ్య, జిల్లా మహిళ కాంగ్రెస్



పార్టీ ఉపాధ్యక్షురాలు బొడ్డుపల్లి జానకమ్మ, మాజీ ఎంపిటిసిలు గట్టిగొర్ల సత్తయ్య, అయితగోని ఝాన్సీ నర్సింహగౌడ్, నాయకులు మిట్టపల్లి శివశంకర్, గద్దపాటి దానయ్య, కొంపెల్లి యాదయ్యగౌడ్, బుచ్చాల వెంకన్న గౌడ్, రెడ్డిపల్లి వీరస్వామి, పోగుల చంద్రయ్య, గాదగోని వెంకన్నగౌడ్, గోశిక అంజన్ కుమార్, కొంపెల్లి సైదులు, ఎరుకల లక్ష్మీనారాయణగౌడ్, కానుగు శ్రీను, చెరుకు శ్రీను, వార్డు సభ్యులు కల్లెం నాగేశ్వరరావు, ఏనుగు సైదులు, ఐతగోని సైదులుగౌడ్, ఏకుల సుజాత సైదులు, శ్రీరామ సంధ్యా వీరేశం, ముశం లావణ్య ఉమేష్, బొమ్మగాని మహేష్ గౌడ్, చిక్కుళ్ళ భవాని లింగస్వామి, ఐతగోని సైదమ్మ, కానుగు శ్రీను, మైనం ఉమా అంబేద్కర్, ఎరుకల శేఖర్ గౌడ్, పురకం శీను, నాయకులు మేడి విజయ్, మద్దెల గణేష్, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొనగా, ఆయా గ్రామపంచాయతీలలో సర్పంచులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

# గుండ్లపల్లిలో మిన్నంటిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

**డిండి, ఆగస్టు 15, ప్రభాతవార్త,**



దేశవ్యాప్తంగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు డిండి మండల వ్యాప్తంగా అత్యంత సంబరంగా, మువ్వన్నెల జెండా పండుగలా సాగాయి. మండల కేంద్రంతో పాటు పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లోనూ సర్పంచులు, అధికారులు, పాఠశాలల బాధ్యులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు వివిధ సంఘాల నాయకులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి తమ దేశభక్తిని చాటుకున్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు పంపిణీ చేసిన తీపి పదార్థాలతో మండల వ్యాప్తంగా ఉత్సాహపూరిత వాతావరణం నెల కొంది. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై సిహెచ్. బాలకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్, మండల పరిషత్ కార్యాలయంలో నర్రా వేజన, గుండ్లపల్లి గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ నల్లగంతుల రవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వద్ద ప్రిన్సిపల్ శిరీష పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు సందేశాన్ని అందించారు. ప్రభుత్వ జూనియర్, ప్రైమరీ పాఠశాలలో హెచ్ఎం రామారావు ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. పారిశ్రామిక శిక్షణ సంస్థలో లక్ష్మణ స్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ ఇక్బాల్ దొంతినేని జెండా ఎగురవేసి వేడుకలు నిర్వహిం చారు. వెటర్నరీ హాస్పిటల్లో వెంకటేష్, వెలుగు కార్యాలయం వద్ద సంఘ బంధం అధ్యక్షురాలు అనిత త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు. టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ టౌన్ ప్రెసిడెంట్ గిరమోని శ్రీను వేడుకలను నిర్వహించారు. బీజెపి ఆధ్వర్యంలో సైదా ఆధ్వర్యంలో జెండా ఎగుర వేశారు. చైతన్య యువజన సంఘం వద్దనున్న దినేష్ స్పోర్ట్స్ క్లబ్ వద్ద బాదమోని శ్రీనివాస్ గౌడ్, మైనారిటీ షాదీ ఖానా వద్ద ఖయ్యూం యాదవ సంఘం వద్ద భయ్యా మల్లయ్య జాతీయ పతాకాను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# కన్నుల పండువగా బోనాల పండుగ వేడుకలు

## సర్పంచ్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామోత్సవం

**కట్టంగూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త,**



కట్టంగూర్ మండలపరిధిలోని పందెనపల్లిలో ముత్యాలమ్మ బోనాల పండుగ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక కోలాహలం నడుమ మిన్ను ముట్టాయి. తరతరాలు గా వస్తున్న సంస్కృతి, సాంప్రదాయాలను కొనసాగిస్తూ గ్రామ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు బోనాలను సమర్పించి తమ మొక్కులను చెల్లించు కున్నారు. ఈవేడుకల సందర్భంగా స్థానిక సర్పంచ్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామం ఆయురా రోగ్యాలు, అష్టైశ్వర్యాల తో వర్ధిల్లాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షిస్తూ ఆయన గ్రామదేవతలకు స్వయంగా 101 కొబ్బరికాయల ను కొట్టి తన భక్తిప్రపత్తులను చాటుకున్నారు. గ్రామ మహిళలు నిష్ఠతో ఉపవాసాలు ఉండి, కొత్త కుండలను పసుపు, కుంకుమ, వేపాకులతో అలంకరించి నైవేద్యాలను (బోనాలను) సిద్ధం చేశారు. మంగళ వాయిద్యాలు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాల నడుమ గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి గ్రామదేవతల ఆలయాల వద్ద అమ్మవార్లకు బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ గద్దపాటి వీరేందర్, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు, యువకులు గ్రామ మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ప్రగతికి పాటుపడాలి

**చిట్యాల రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పెద్దకాపర్తి సర్పంచ్ కాటం వెంకటేశం, వెంబావి సర్పంచ్ గుణగంటి అలివేలు-వెంకన్న గౌడ్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగస్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకొని దేశ ప్రగతిలో భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. చిట్యాల మండలం లోని పెద్దకాపర్తి, వెంబావి గ్రామాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పెద్దకాపర్తి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కాటం వెంకటేశం, వెంబావి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గుణగంటి అలివేలు-వెంకన్న గౌడ్ జాతీయ పతాకాలను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రజలందరూ ఐకమత్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈకార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# ఆర్థిక ఇబ్బందులతో మాజీ సర్పంచ్ ఆత్మహత్య..


### అంబారిపేటలో విషాదఛాయాలు..



**శాలిగౌరారం ఆగస్టు 15 (ప్రభాత వార్త)** ఆర్థిక ఇబ్బందులతో మాజీ సర్పంచ్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని అంబారి పేట గ్రామంలో వెలుగు చూసింది. శాలిగౌరారం ఎస్సై పి.బాబు తెలిపిన వివరాల ప్రకారం అంబారిపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బీరం నర్సిరెడ్డి (54) ఆర్థిక ఇబ్బందులతో గ్రామంలో తమకు ఉన్నటువంటి వ్యవసాయ భూమిలో రెండు ఎకరాలు విక్రయించి అట్టి డబ్బును కొంతమందికి ఇచ్చేసి (అప్పు తీర్చి) కొంతకాలం క్రితమే హైదరాబాదుకు వెళ్ళిపోయారు.హైదరాబాదులో ఓ ప్రైవేట్ హాస్టల్ నడుపుతు తమ భార్యా పిల్లలతో జీవనం సాగిస్తున్నాడు.రెండు రోజుల క్రితం స్వగ్రామమైన అంబారిపేటకు వచ్చి స్నేహితులతో తాము కొంత ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. గతంలో ఆయన కుడి భుజానికి రెండు సార్లు శాస్త్ర చికిత్సలు చేయించుకోవడంతో ఇటు ఆర్థిక ఇబ్బందులతో పాటు అనారోగ్య సమస్యలు కూడా ఎదుర్కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. శుక్రవారం రాత్రి ఎవరూ లేని సమయంలో తమ ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తెలిపారు.ఈ ఘటన జరిగినట్లు ముందుగా అదే గ్రామానికి చెందిన చలకాని వీరయ్య,బీరం శంకర్ రెడ్డి లు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుమారుడు బీర ఉపేందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శాలిగౌరారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మరణం పై ఎలాంటి అనుమానం లేదని ఫిర్యాదుదారుడు స్పష్టం చేసినట్లు ఎస్సై బాబు పత్రిక విలేకరులకు తెలిపారు.

# జాతీయ పతాకానికి అవమానం

### నేరడుగొమ్ము కేజీబీవీలో తలకిందులుగా త్రివర్ణ పతాకం ఆవిష్కరణ



**నేరేడుగొమ్ము/ డిండి ప్రభాతవార్త,** నల్గొండ జిల్లా నెరడుగొమ్ము మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో తీవ్ర నిర్లక్ష్యం వెలుగుచూసింది. పాఠశాల ప్రాంగణంలో జాతీయ జెండాను తల కిందులుగా ఆవిష్కరిం చడం స్థానికంగా తీవ్ర దుమారం రేపింది. ఇందుకు సంబంధించి పాఠశాల నిర్వ హణలో భాగంగా జరిగిన కార్య క్రమంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసే సమయంలో తీవ్ర పొరపాటు జరిగింది. పతాకంలోని రంగుల క్రమాన్ని గమనించకుండా, పైన ఉండాల్సిన కాషాయ రంగు కిందకు, కింద ఉండాల్సిన ఆకుపచ్చ రంగు పైకు వచ్చేలా జెండాను తలకిందులుగా కట్టి ఆవిష్కరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేత స్వయంగా ఈ జెండాను ఆవిష్కరించడం, ఆపై దానికి నమస్కరించడం గమనార్హం. ఈ దృశ్యాన్ని గమనించిన స్థానికులు, ప్రజాసంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ గౌరవానికి, ప్రతీకకు చిహ్నమైన జాతీయ జెండా విషయంలో కనీస జాగ్రత్తలు తీసుకోకపోవ డం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు. విద్యార్థులకు ఆదర్శంగా నిలవాల్సిన విద్యాసంస్థ బాధ్యులే ఇలాంటి పొరపాటుకు ఒడిగట్టడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. త్రివర్ణ పతాకానికి జరిగిన ఈ అవమానంపై స్థానికులు, విద్యార్థి సంఘాలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ, సంబంధిత ప్రిన్సిపాల్ శ్వేతతో పాటు బాధ్యులైన సిబ్బందిపై తక్షణమే శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. సంఘటనపై విద్యాశాఖ అధికారులు విచారణ జరిపి నివేదిక సమర్పించనున్నట్లు సమాచారం.

కోదాడ వార్త

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నడిగూడెం, ఆగస్టు 15, ప్రభాతవార్త:

మండలంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, సింగిల్ విండో చైర్మన్లు, వివిధ పార్టీల అధ్యక్షులు , ప్రధానోపాధ్యాయులు,తమ తమ కార్యాలయం ముందు జాతీయ జెండాలను ఎగురవేశారు. తాసిల్దార్ ఎల్. మంగ, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎంఈఓ వనం సత్యనారాయణ, మండల వ్యవసాయ శాఖ అధికారి మైసూర్, ఏపీఎం దుర్గాప్రసాద్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ నాయక్, సింగిల్ విండో చైర్మన్ కొల్లు రామారావు, విద్యుత్ శాఖ ఏఈ గణేష్, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణ, గ్రంథాలయ అధికారి సర్వయ్య, సర్పంచ్ దున్న శ్రీనివాస్, పశువైద్యాధికారి అఖిల, విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ అధ్యక్షుడు ఖలీల్ అహ్మద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొక్క బిక్షపతి, భారత రాష్ట్ర సమితి గ్రామ శాఖ అధ్యక్షుడు భోనగిరి ఉపేందర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావు, బిజెపి అధ్యక్షుడు బండారు వీరబాబు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయిశ్వరి, మండలంలోని పలువురు సర్పంచులు కంభంపాటి సరిత చైతన్య, వేల్పుల సోమయ్య, గోసుల రాజేష్, కేశ కానీ సరిత లక్ష్మణ్ గౌడ్, పాటిబండ్ల రుక్మిణి వెంకటేశ్వరరావు, దాట్ల నాగేశ్వరరావు, భూతూ్కరి వెంకటరెడ్డి, దొడ్డి నరసింహారావు, ధారావత్ వరలక్ష్మి వెంకటరమణ, సరోజన తమ తమ కార్యాలయాల ముందు జాతీయ జెండాలు ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్రీడలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. వేడుకల సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు.

## మహానుభావుల ఆశయాలు ఆదర్శం కావాలి

నడిగూడెం, ఆగస్టు 15, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన నడిగూడెంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎస్ .ఎన్ .మూర్తి జాతీయ జెండాను ఎగరవేశారు. జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది మహానుభావుల త్యాగ ఫలితంగా స్వాతంత్రం వచ్చిందని వారి ఆశయాలు ఆదర్శం కావాలన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పత్రికలు నిర్వహించిన పాత్ర ఎనలేనిది అన్నారు. స్వాతంత్ర్య ఫలాలను భావితరాలకు అందించడంలో పాత్రికేయులు ప్రధాన పాత్ర వహించాలన్నారు. నేటి సమాజంలో పత్రికా రంగానికి ఎంతో ప్రాధాన్యత ఉన్నందున పత్రిక విలువలను పెంపొందించడంలో పాత్రికేయులు ప్రధాన భూమిక వహించాలన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దున్న శ్రీనివాస్, ఎస్సై తేజస్విని, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కే .ఉపేందర్, ప్రెస్ క్లబ్ గౌరవ



సలహాదారులు మొలుగురి గోపి, ఉపాధ్యక్షులు తంగెళ్ల లింగయ్య, నోముల బుచ్చయ్య, కోశాధికారి షేక్ మహ్మద్ రఫీ, సహాయ కార్యదర్శి ఏనుగుల వంశి, ప్రచార కార్యదర్శి నెమ్మది రమేష్, పాత్రికేయులు,శ్రీను,రఫీ, లక్ష్మణ్,,వెంకట చారి, నజీర్,జహీర్, మాజీ వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ, మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు గడ్డం మల్లేష్ యాదవ్, బాణాల నాగరాజు, బిఆర్ఎస్ నాయకులు ఎస్కే జలీల్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రోత్సాహానికి విరాళం



అనంతగిరి ఆగష్టు ఆగష్టు 15 ప్రభాత వార్త:

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్పీహెచ్ఎస్ పాల్వారం పాఠశాలలో వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల కోసం వివిధ ఆటల పోటీలు నిర్వహించారు.ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందించేందుకు హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం సహాయ ఆచార్యులు దొంతగాని వీరబాబు రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు.పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు దొంతగాని వీరబాబు తండ్రి దొంతగాని వెంకయ్య చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిరియాల వెంకటయ్య,ఉపాధ్యాయ బృందం దొంతగాని వీరబాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అనంతగిరిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### తాసిల్దార్ కార్యాలయంలో మొక్కలు నాటిన అధికారులు

అనంతగిరి ఆగష్టు 15 ప్రభాత వార్త:

దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం,ఎంపీడీఓ కార్యాలయం,పోలీస్ స్టేషన్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,అన్ని పాఠశాలలు,అంగన్వాడీ కేంద్రాల్లో జాతీయ జెండాను ఎగురవేసి అమరవీరులకు నివాళులు అర్పించారు.దీనిలో భాగంగా తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తాసిల్దార్ కమలాకర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో అధికారులు,సిబ్బంది కలిసి మొక్కలు నాటారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తాసిల్దార్ పిలుపునిచ్చారు.స్వాతంత్రం వచ్చి 80 ఏళ్లు పూర్తైన సందర్భంగా దేశభక్తిని పెంపొందించడంతో పాటు పచ్చదనాన్ని పెంచడం కూడా మన బాధ్యత అని అన్నారు.ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు.పాఠశాలల్లో విద్యార్థులు దేశభక్తి గీతాలు,నృత్యాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తి నినాదాలు చేశారు.ఈ కార్యక్రమాల్లో ఎంపీడీఓ.సుష్మ,ఎస్సై ఏడుకొండలు,వివిధ శాఖల అధికారులు,నాయకులు,సిబ్బంది,ఉపాధ్యాయులు,విద్యార్థులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజా సేవకు గుర్తింపు...జిల్లా ఉత్తమ ఆర్ఐ గా వెంకట నగేష్ ఎంపిక



అనంతగిరి ఆగష్టు 15 ప్రభాత వార్త:

దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా స్థాయిలో ఉత్తమ సేవలందించినందుకు గుర్తింపుగా మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ వెంకట నగేష్ కు జిల్లా ఉత్తమ రెవిన్యూ ఇన్స్పెక్టర్ అవార్డు లభించింది.సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన అధికారిక వేడుకల్లో జిల్లా కలెక్టర్ తేజవత్ నందలాల్ పవర్ చేతుల మీదుగా వెంకట నగేష్ కు ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేసి అభినందించారు.రెవిన్యూ శాఖలో భూ సమస్యల పరిష్కారం,ప్రభుత్వ పథకాల అమలు,రైతులకు తక్షణ సహాయం వంటి అంశాల్లో ఆయన చూపిన చొరవ,నిబద్ధతను పరిగణనలోకి తీసుకొని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా వెంకట నగేష్ మాట్లాడుతూ 80వ స్వాతంత్ర్య దినోత్సవం రోజు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం నాకు ఎంతో గర్వకారణంగా ఉంది. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు ఇది మరింత బాధ్యతను పెంచుతుంది.నా పనికి గుర్తింపు ఇచ్చిన ఉన్నతాధికారులకు,సహోద్యోగులకు,ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ అవార్డు లభించినందుకు వెంకట నగేష్ కు మండల ప్రజాప్రతినిధులు,రాజకీయ నాయకులు,అధికారులు,సిబ్బంది అభినందనలు తెలిపారు.ఆయన సేవలను కొనసాగించాలని ఆకాంక్షి ంచారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన



నడిగూడెం, ఆగస్టు 15, ప్రభాతవార్త:

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శనివారం నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో దేశ నాయకులు భారత్ మాత దేశ రక్షణ కోసం కాపలా ఉండే సైనికుల వేషధారణలో విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది .ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బుస్సా సులోచన, కరస్పాండెంట్ మహేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు దేశభక్తిని పెంపొందించుకొని స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు .ప్రత్యేక ఆకర్షణగా వచ్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉచితంగా బ్యాగుల పంపిణీ

నడిగూడెం, ఆగస్టు 15, ప్రభాతవార్త:



మండలంలోని బృందా వన పురం మండల పరిషత్ ప్రాథవి ుక పాఠశాలలో చదువు కున్న పూర్వ విద్యార్థి వీసా ఎక్స్పర్ట్స్ హైదరాబాద్ నిర్వా హకులు కే. శ్రీకాంత్ 30 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగ్స్ అందజేశారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకరిస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయనను సర్పంచ్, ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంభంపాటి సరిత, ఉప సర్పంచ్ పుట్ట సైదమ్మ, దాతలు కంభంపాటి శ్రీకాంత్, వీరస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.పద్మావతి, ఉపాధ్యా యులు ఎం.సురేష్, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## నిజమైన లబ్ధిదారులకు చేయూత ఫంక్షన్ లో అందేలా చూడాలి:

హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 15:

నిజమైన లబ్ధిదారులకు చేయూత ఫించను అందేలా వార్డు అధికారులు చూడాలని హాల్య మున్సిపాలిటీ చైర్మన్ చింతల చెండారెడ్డి కమిషనర్ రవీందర్ రెడ్డి వార్డు అధికారులను సూచించారు శనివారం మున్సిపాలిటీ కార్యాలయంలో చేయూత పింఛన్ల లో భాగంగా కౌన్సిలర్లతో, కో ఆప్షన్ సభ్యులు, వార్డు అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వితంతు, వికలాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, డయాలసిస్ పేషెంట్లు, ఫైలేరియా వ్యాధిగ్రహస్తులు అందరూ ఎవరైనా అర్హులు ఉన్నవారు ఉంటే దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు . ఇదివరకు దరఖాస్తు చేసుకున్న వారు కూడా మరల ఇప్పుడు ప్రభుత్వం కొత్త దరఖాస్తు ఫారం విడుదల చేయడంతో పింఛన్కు కొత్త దరఖాస్తు ఫారం ను పూరించి అన్ని కొత్త



డాక్యుమెంట్స్తో ఈ నెల 31వ తేదీ వరకు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లు అందజేయాలని తెలిపారు. అదే విధంగా గీత కార్మికులు అయితే ప్రొహింబేషన్!! ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారు జారీ చేసిన గుర్తింపు కార్డును, చేనేత కార్మికులు అయితే హ్యాండ్లూమ్ !! టెక్స్టైల్ డిపార్ట్మెంట్ వారు జారీచేసిన గుర్తింపు కార్డును దరఖాస్తుల వెంట జత చేయించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అధికారులుగా తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్





మోతె:ఆగస్టు 15 ప్రభాత వార్త..

మోతె తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ ఎం.వెంకన్న, నాయబ్ తహసీల్దార్ పుష్ప ఉత్తమ అధికారులుగా ఎంపికయ్యారు . స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ చేతుల మీదుగా వారు ప్రశంసా పత్రమును అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ఉత్తమ సేవలు అందించినందుకు వారిని అవార్డులకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ఐలు కరుణాకర్‌రెడ్డి, రమేష్, సీనియర్ సహాయకులు సుజిత్, దేవి, జీపీవోలు, జూనియర్ అసిస్టెంట్లు, ఇతర ఉద్యోగులు, మండల ప్రజలు, వివిధ పార్టీల నాయకులు వారిని అభినందించారు.

## కళాకారులకు అండగా ఉంటా

ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్

మిర్యాలగూడ, ఆగస్టు 15 ప్రభాతవార్త



కళాకారులకు కళాపోషకులకు ఎల్లవేళలా అండగా ఉంటానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు అన్నారు. శుక్రవారం రాత్రి మిర్యాలగూడ బీసీ భవన్ లో ఏర్పాటు చేసిన పాటతో ఒక పూట కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న కళాకారులను గుర్తించేందుకు కమిటీ వేసినందున కమిటీలో కళాకారులకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. గ్రామీణ స్థాయి కళాకారులను ప్రోత్సహించి రాష్ట్రస్థాయికి తీసుకెళ్లేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని, ఈ సందర్భంగా నిర్వాహకులను వారు అభినందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు మాడుగుల శ్రీనివాస్,నకిరేకంటి కిరణ్ కుమార్ బంజార ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్,మారం శ్రీనివాస్,బంటు వెంకటేశ్వర్లు,సర్పంచ్ బెజ్జం సాయి, బొప్పని నాగేష్,జయరాజు, దుర్గయ్య,వేణు, ఇలియాస్, రేగురి ప్రతాప్, కలకొండ శ్రీనివాస్,అరుణ, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## జపాన్ విద్యావిధానం అధ్యయనానికి ఎంపిక

నడిగూడెం, ఆగస్టు 15, ప్రభాతవార్త:



మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం. సాయిశ్వరి జపాన్ దేశ విద్యా విధానాన్ని అధ్యయనం చేసేందుకు గాను ఎంపికయ్యారు. అక్కడ అమలు చేస్తున్న ఉత్తమమైన విద్యా పద్ధతులు, నూతన బోధన విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం, విద్యా ప్రమాణాలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటిని తెలంగాణ రాష్ట్ర విద్యాభివృద్ధికి అన్వయించే అత్యంత అరుదైన ప్రతిష్టాత్మకమైన విదేశీ విద్య పర్యటనకు ఆమెకు అవకాశం లభించింది. ఆమె ప్రతిభను గుర్తించి అవకాశం కల్పించారు. తెలంగాణ రాష్ట్ర విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ఈ పర్యటన ఎంతగానో దోహదపడుతుంది. జపాన్ పర్యటనకు ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని అక్కడ విద్యా విధానాలను పూర్తిస్థాయిలో అవగతం చేసుకొని తెలంగాణ రాష్ట్రంలో సైతం అమలు చేసేలా తన వంతు కృషి చేస్తానని సాయి ఈశ్వరి తెలిపారు. ఆమె ఎంపిక పట్ల నడిగూడెం మండలం పిఆర్టియు నాయకులు హర్షం ప్రకటిస్తూ ఆమెను అభినందించారు. జపాన్ విద్యా పర్యటన విజయవంతంగా పూర్తి చేసుకోవాలని విద్యా రంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షి ంచారు. ఆమె ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయులు హర్షం ప్రకటించారు.

## ఉత్తమ ఏపీఎం గా రాజాపేట మురహరి

రాజాపేట ఆగస్టు 15 ప్రభాతవార్త,



యాదాద్రి భువనగిరి జిల్లా ఉత్తమ ఏపీఎం గా రాజపేట బొమ్మ మురహరి ఎంపికై శనివారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అవార్డు అందుకున్నారు. డిఆర్డిఏ విభాగం నుండి ఎంపికైన ఏపిఎం మురారిని రాజపేట సిబ్బంది అభినందించి సత్కరించి మిఠాయి అందజేశారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు ప్రశంసా పత్రం అందుకున్నారు. జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి, అదనపు కలెక్టర్లు, భువనగిరి ఎమ్మెల్యే, జిల్లా అధికారులు పాల్గొన్నారు.




## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

పెద్దవూర ఆగస్టు 15 ప్రభాతవార్త



80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శనివారం మండలంలోని చింతపల్లి తండా గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ జటావత్ రవి నాయక్ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో చైర్మన్ కంచర్ల సత్య నారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ ఎల్లయ్య యాదవ్, వార్డ్ మెంబర్లు జాతవత్ కమ్మి బాలు నాయక్,ఆడెపు సైదులు, నాయకులు చందు నాయక్, సిరాందాస్ రమేష్, వెంకటయ్య, మహేష్ తదితరులు పాల్గొన్న వారిలో వున్నారు.

## పశు వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి



పెద్దవూర ఆగస్టు 15 ప్రభాతవార్త

గ్రామంలోని ప్రజలు పశు వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి సర్పంచ్ మెండే ముత్యాలు అన్నారు. శనివారం తుంగతుర్తి గ్రామంలో పశువైద్యానికి ఉపయోగించే స్టాండును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు పనులు చేసుకునే సమయంలో మండల కేంద్రానికి వెళ్లి పశువులను వైద్యం చేయించాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నక్కల నాగమ్మ మట్టారెడ్డి, కార్యదర్శి సుధాకర్, పాలకవర్గం,గ్రామపెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## హాలియా మున్సిపాలిటీ ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 15:



80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హాలియా మున్సిపాలిటీలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పర్యావరణ ఇంజనీర్ పి.రవికుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎండి ఖలీల్ లను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి, కలెక్టర్ చంద్రశేఖర రావు చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంస పత్రాలను అందుకున్న రవికుమార్, ఖలీల్ లను మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు.

# ఉత్తమ విద్యుత్ లైన్ మెన్‌గా యం.డి.షరీఫ్ పాష

**చండూరు,ఆగష్టు15,ప్రభాతవార్త:**
చండూరు మున్సిపల్ లోప్రజలకు నిరంతర విద్యుత్ సేవలు అందించడంలో పాటు అంకితభావంతో పనిచేస్తూ,విధి నిర్వహణలో క్రమశిక్షణ,బాధ్యత,సేవాభావాన్ని ప్రదర్శించిన చండూరు మున్సిపల్ విద్యుత్ లైన్‌మెన్ యం.డి.షరీఫ్ పాషకు నల్లగొండ జిల్లా ఉత్తమ లైన్‌మెన్‌గా తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,నల్లగొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్‌లు ఉత్తమ విద్యుత్ లైన్ మెన్ అవార్డు అందించారు.విద్యుత్‌సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు ప్రజలకు ముందుగా గుర్తుకు వచ్చేది విద్యుత్ లైన్‌మ్యాన్.ఎండ,వర్షం,గాలి వంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ ప్రజల విద్యుత్ సమస్యలను పరిష్క రించేందుకు క్షేత్రస్థాయిలో సేవలందించడం ఆయన లక్ష్యం,విద్యుత్ పని అంటే కేవలం సాంకేతిక నైపుణ్యం మాత్రమేకాదు అప్రమత్తత, భద్రత, సమయ పాలన, ప్రజల పట్ల బాధ్యత కూడా ఎంతో అవసరం. ఈ విలువలను పాటిస్తూ తన విధులను సమర్థంగా నిర్వహించినందుకు యం.డి. షరీఫ్ పాషకు ఉత్తమ పురస్కారం లభించడం చండూరు విద్యుత్ విభాగానికి గర్వకారణం.అలాగే గతంలో విద్యుత్ కార్మికులు వర్షం పడినప్పుడు విద్యుత్ స్తంభాలు ఎక్కాలంటే భయపడేవారు.ఇటువంటి సంఘటనలు దృష్టిలో ఉంచుకొని మొట్ట మొదటిసారిగా స్తంభాలు ఎక్కడానికి ఇనుప చెప్పులు షరీఫ్ పాష కనిపెట్టారు.ఇనుప చెప్పులను ప్రతి ఒక్క విద్యుత్ కార్మికులు వాడి ప్రమాదాల బారిన పడకుండా ఉంటున్నారు.విద్యుత్ వినియోగదారులు విద్యుత్ బిల్లులు గడువు తేదీ లోపల చెల్లించాలని లేనిచో అపరాధ రుసుము పడుతుందని.ప్రతి నెల తన సొంత ఖర్చులతో ఆటోకు



మైకు పెట్టి ప్రచారం చేస్తున్న తీరు పలు విద్యుత్ వినియోగదారులను మేలుకొలుపుతున్నది అలాగే గతంలో బకాయి ఉన్నటువంటి సర్వీస్‌లకు విద్యుత్ బిల్లులో గడువు తేదీ లోపల చెల్లిస్తే వారికి తన సొంత ఖర్చులతో టపారియా టెస్టర్ ను బహుకరించి విద్యుత్ వినియోదారులు గడువు తేదీ లోపల చెల్లించడానికి ప్రోత్సహిస్తున్నాడు.ఈ సందర్భంగా ఆయనను నల్లగొండ విద్యుత్ సూపర్ సూపర్ డెంట్ ఇంజనీర్ శ్రీనివాసులు,నల్లగొండ డిఈ ఈ విద్యాసాగర్, 1104 యూనియన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి వెంకటయ్య,చండూరు మండల విద్యుత్ అధికారి సాయి గణేష్,ఎ.డి.ఈ నాగేశ్వరరావు,జిల్లా కార్య నిర్వహణ అధ్యక్షులు శ్రీనివాసులు,డివిజన్ అధ్యక్షులు రాంబాబు,జేఏఓ లోకేష్ రెడ్డి,బాలు,యం.డి. నిరంజన్ అలీ షజ్జు పాష ఆయన ను అభినందించారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**చండూరు రూరల్,ఆగష్టు15,ప్రభాతవార్త:**



ఘనంగా 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో గల కొండాపురం ఎం.పి.యుపిఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు భూతం ముత్యాలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ గిరి కరుణాకర్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. పూర్వ విద్యార్థులు 7వ తరగతి చదువులో ప్రతిభ కనభరిచి నగదు ప్రథమ బహుమతి ఎం. భార్గవికి రూ.5000,ద్వితీయ బహుమతి జి.మనుశ్రీకి రూ. 3000,తృతీయ బహుమతి నరేందర్ కు రూ.2000 అందజేశారు.ప్రతి సంవత్సరం చదువులో ప్రతిభ కనభరిచే విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను తన సొంత ఖర్చులతో ఇస్తామన్నారు.తనకు సర్పంచ్ పదవి ఉన్న, లేకున్న ఇదే పద్ధతి ప్రకారం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుకరణ అందిస్తామని అన్నారు.ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎ.భద్రయ్య,వి.భగవంత రెడ్డి,జే. పావని,డి.అరుణ,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు డి.ముత్యాలు,వెంకన్న,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ యాదమ్మ, గ్రామ కార్యదర్శి రమేష్,అంగన్వాడీ టీచర్ నాగమణి,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లిలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కొండమల్లేపల్లి,ఆగష్టు15,ప్రభాతవార్త:**
కొండమల్లెపల్లి మండల వ్యాప్తంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కొండమల్లేపల్లి పట్టణంతోపాటు పరిసర ప్రాంత గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో మువ్వెన్నెల జెండా రెపరెపలాడింది.మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం,మండల ప్రజా పరిషత్ కార్యాలయం, స్థానిక పోలీస్ స్టేషన్‌లో,పిఏసిఎస్ కార్యా లయం, వ్యవసాయ శాఖ,పిహెచ్ సి,స్థానిక గ్రామపంచాయతీ కార్యా లయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగరవేశారు. పట్టణ కేంద్రంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలతో పాటు,బీసీ ఎస్సీ ఎస్టీ గురుకుల పాఠశాలలో కూడా జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటుకున్నారు.

**చింతకుంట గ్రామంలో:** కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ



సర్పంచ్ కావటి వెంకటేష్ యాదవ్ జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావులకు త్యాగ ఫలితమే స్వాతంత్ర దినోత్సవం అన్నారు.స్వాతంత్రం కోసం అమరులు బాసిన మహానుభావుల చిత్రపటాలకు పూలమాలతో నివాళులు అర్పించారు. యువత సన్మార్గంలో నడుస్తూ భావి భారత పౌరులుగా ఎదగాలని సూచించారు.ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాలను నెరవేర్చు కోవా లన్నారు. చదువుకున్న యువత పెడదోవన పడకుండా భారతదేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**చండూరు రూరల్,ఆగష్టు15,ప్రభాతవార్త:**
మండలంలో గల ఇడికూడ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ పాల్వాయి రమాదేవి శ్రవణ్ కుమార్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్రం కోసం అమరులైన వారి త్యాగాల గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చండూరు మున్సిపల్‌లో: మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ వందనపు శ్రీదేవి,ప్రెస్ క్లబ్ దగ్గర బొమ్మరబోయిన వెంకన్న జాతీయ జెండాను ఆవిష్కరించారు.






## గట్టుప్పల్ నూతన ఎస్‌ఐగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్.సంపత్

**మర్రిగూడ/గట్టుపల్,ఆగష్టు15,ప్రభాతవార్త:**



గట్టుప్పల్ మండల నూతన ఎస్‌ఐగా ఎస్.సంపత్ పదవీ బాధ్యతలను స్వీక రించారు. ఆయన నల్లగొండ వన్ టౌన్ నుండి ఇక్కడికి బదిలీ అయ్యారు.

ఇక్కడ పనిచేసిన ఎస్‌ఐ సంజీవరెడ్డి మునగా లకు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా ఎస్‌ఐ సంపత్ మాట్లాడుతూ శాంతి భద్రతల దృష్ట్యా మండలంలోని ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మర్రిగూడ,ఆగష్టు15,ప్రభాతవార్త:**



80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం మర్రిగూడ మండలంలో ఆయా శాఖల అధికారులు,ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు, ఆయా గ్రామాల సర్పంచులు,పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో సి.ఐ.డి.రాజు,ఎస్‌ఐ రాంబాబు,తహసిల్దార్ కార్యాలయంలో జక్కర్తి శ్రీనివాసులు,ఎండిఓ కార్యాలయంలో జి సి మునయ్య,ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెంట్ శంకర్ నాయక్,ప్రభుత్వ వసతి గృహాలలో,ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులు జాతీయ జెండా ఆవిష్కరణ గావించి స్వాతంత్ర కోసం తమ జీవితాలను త్యాగం చేసిన అమరులను స్మరించుకుంటూ జాతీయ గీతాలాభాలతో కార్య క్రమాలను ముగించారు.అదేవిధంగా ఆయా గ్రామాలలో సర్పంచులు విద్యార్థు లకు ప్రోత్సాహక బహుమతులు కూడా అందజేచేశారు. అధికారులు, అనధికారులు ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి,ఎస్పీ చేతుల మీదుగా కానిస్టేబుల్ అనిల్‌కు ప్రశంసా పత్రం

**మర్రిగూడ,ఆగష్టు15,ప్రభాతవార్త:**



మర్రిగూడ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఎం.అనిల్ తన ఉత్తమ విధులకు గుర్తుగా 80 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌ల చేతుల మీదుగా ప్రసంశా పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా కానిస్టేబుల్ అనిల్‌ని నాంపల్లి సిఐ డి.రాజు,మర్రిగూడ ఎస్‌ఐ రాంబాబు,పోలీస్ స్టేషన్ సిబ్బంది అభినందించారు.

# సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలి

## ప్రభుత్వ విప్ వేముల వీరేశం

**నకిరేకల్, ప్రభాతవార్త, ఆగస్టు 15,** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సులభంగా, పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, వారి స్ఫూర్తితో ప్రజలందరూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సంఘాలకు రూ.50 కోట్ల విలువైన చెక్కును అందజేశారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం నిర్మల్ పట్టణంలోని సాగర్ కన్వెన్షన్‌లో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ వేముల వీరేశం ప్రారంభించి లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా డిజిటల్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు అందనున్న సేవలు, వాటి వినియోగం, ప్రయోజనాలను వివరించారు. ఆధునిక సాంకేతికతను



ప్రజా సేవల్లో విస్తృతంగా వినియోగించడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సులభంగా, వేగంగా, పారదర్శకంగా అందే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు ఈ కొత్త విధానాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందాలని కోరారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను ఆయన అభినందించారు. అనంతరం ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల స్టాళ్లను సందర్శించి, ప్రజలకు పథకాల ప్రయోజనాలు మరింత సమర్థవంతంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, నిర్మల్ ఎమ్మెల్యే ఎల్లేటి మహేశ్వర్ రెడ్డి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, రేషన్ డీలర్లు, సంబంధిత శాఖల సిబ్బంది, ఉద్యోగులు, విద్యార్థులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగస్ఫూర్తితో ఉన్నత శిఖరాలకు ఎదగాలి

## చిన్నకాపర్తి సౌమ్య విద్యామందిర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**చిట్యాల రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలు, పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సౌమ్య విద్యామందిర్ డైరెక్టర్ బొడిగె రవీందర్, ప్రిన్సిపల్ బొడిగె విజయకుమార్ అన్నారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బొడిగె రవీందర్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండాకు వందనం చేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. వారి త్యాగాల ఫలితంగా లభించిన స్వేచ్ఛను కాపాడుకోవడంతో పాటు దేశ ఐక్యత, సమగ్రతకు కట్టుబడి ఉండాలని అన్నారు. విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం, బాధ్యతాయుత పౌరసత్వం వంటి విలువలను అలవర్చుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు కష్టపడి చదువుతూ తమ ప్రతిభను నిరూపించు కోవాలని,



భవిష్యత్తులో దేశానికి సేవ చేసే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. అంతకు ముందు విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పలువురు విద్యార్థులు ప్రదర్శించిన జాతీయ నాయకుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. దేశభక్తి నినాదాలతో విద్యార్థులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్రారపు లావణ్య, మునుకుంట్ల వేణు, మునుకుంట్ల స్వాతి, గంధమల్ల చర్విత, రేగులగడ్డ ప్రశాంతి, సూరోజు హర్షిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

శాలిగౌరారం ఆగస్టు 15 (ప్రభాత వార్త)



శాలిగౌరారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని తాసిల్దార్, మండల ప్రజా పరిషత్,పోలీస్ స్టేషన్,రైతు వేదిక, ప్రభుత్వ ఆసుపత్రిలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఎమ్మార్వో మాధవరావు, ఎంపీడీవో రజిత, ఎస్సై పి.బాబు ల చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1947 లో స్వతంత్రం తెచ్చేందుకు కృషి చేసినటువంటి మహాత్మా గాంధీ,భగత్ సింగ్,సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి ఎందరో యోధులు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడారు.వేలాదిమంది జైలు శిక్షలు అనుభవించి దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు.తెలంగాణ విషయానికొస్తే ఆగస్టు 15న హైదరాబాదు సంస్థానానికి వెంటనే స్వతంత్రం రాలేదని, నిజాం పాలనకు వ్యతిరేకంగా తెలంగాణలో కూడా అనేక ప్రాంతాల్లో అనేకమంది ఉద్యమకారులు పోరాటం చేశారన్నారు. మన శాలిగౌరారం మండలంలోని వల్లాలలో కూడా ఆ ఉద్యమకారుల గుర్తింపులు ఉన్నాయన్నారు.చివరకు 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో విలీనం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మాధవరావు, ఎంపీడీవో రజిత,ఎస్సై బాబు,కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత ధనంజయ, కందాల సమరం రెడ్డి,అన్నబోయిన సుధాకర్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, శ్యామల మహేందర్ రెడ్డి,బండపల్లి కొమురయ్య ముఖ్య నాయకుల పాల్గొన్నారు.

# ఉరుమడ్ల పాఠశాల విద్యార్థులకు బహుమతుల బహూకరణ

**చిట్యాల రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

80వ స్వాతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకొని శనివారం చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠ శాలలో విద్యార్థులకు నిర్వ హించిన ఆటల పోటీల్లో విజేతలకు గ్రామానికి చెందిన ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ పల్లపు బుద్ధుడు రూ.4 వేల విలువైన బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాగర్ల భానుశ్రీ భిక్షం, బొప్పని యాదయ్య, ప్రధానోపాధ్యాయులు రూపని వెంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# పాఠశాలకు మైక్‌సెట్, నోట్‌బుక్స్ అందజేత

**చిట్యాల రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు పూర్వ విద్యార్థులు తమ వంతు సహకారం అందించారు. 1987-88 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల బృందం పాఠశాల విద్యార్థుల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రూ.20 వేల విలువైన మైక్‌సెట్‌తో పాటు నోట్‌బుక్స్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రూపని వెంకన్నకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించే వివిధ కార్యక్రమాలకు మైక్‌సెట్ ఉపయోగపడటంతో పాటు, విద్యార్థుల అవసరాలకు నోట్‌బుక్స్ ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. పూర్వ విద్యార్థులు తమ పాఠశాలను గుర్తు చేసుకొని విద్యార్థుల అభివృద్ధికి సహకారం అందించడం అభినందనీయమన్నారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టు మోహన్‌రెడ్డి, సాగర్ల భిక్షం, బొప్పని యాదయ్య, సర్పంచ్ సాగర్ల భానుశ్రీ భిక్షం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పందెనపల్లిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జాతీయజెండాను ఆవిష్కరించిన సర్పంచ్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**కట్టంగూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త,** పందెనపల్లి గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో, వైభవంగా జరిగాయి. గ్రామ పంచాయతీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ గద్దపాటి వీరేందర్, పంచాయతీ కార్యదర్శి రేణుక, వార్డు మెంబర్లు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మూడుదుడ్ల సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు. అనంతరం అందరికీ తీపి పదార్థాలు పంపిణీ చేశారు.

# పేదల చిరకాల స్వప్నం సొంతింటి కల సాకారం.




**స్వాతంత్ర దినోత్సవ వేళ నల్గొండ జిల్లా కేంద్రంలోని గొల్లగూడలో 552 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.**

**పేదల చిరకాల స్వప్నమైన సొంతింటి కలను సాకారం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

*నల్గొండ, ప్రతినిధి, ప్రభాతవార్త, ఆగష్టు 15*

శనివారం ఆయన నల్గొండ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన 80వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న అనంతరం నల్లగొండ పట్టణంలోని గొల్లగూడ ప్రాంతంలో నిర్మించిన 552 డబుల్ బెడ్‌రూం ఇండ్లను ప్రారంభించడమే కాకుండా, లబ్ధిదారులతో గృహప్రవేశం చేయించారు. అంతేకాక అక్కడే ఏర్పాటుచేసిన సమావేశంలో లబ్ధిదారులందరికీ ఇంటి కేటాయింపు ఉత్తర్వులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 552 మంది లబ్ధిదారులకు ప్రతి కుటుంబానికి ఇంటి అవసరాల కోసం రూ.10 వేల చొప్పున తన సొంత నిధులతో ఆర్థిక సాయం అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలివేసిన డబుల్ బెడ్‌రూం ఇళ్లకు మరమ్మతులు చేయించి పేదలకు అందిస్తున్నాం . ఇళ్లతో పాటు సీసీ రోడ్లు, డ్రైనేజీ, నీటి కనెక్షన్లు వంటి మౌలిక వసతులను కూడా కల్పించామని చెప్పారు. పేదలకు మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రేషన్ కార్డుల వంటి పథకాలను అమలు చేస్తున్నాం . నల్లగొండ గొల్లగూడ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో 143 మంది మైనార్టీలకు ఇళ్లు కేటాయించినట్లు తెలిపారు. తాను బతికున్నంతకాలం ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటానని, తనకు చేతనైనంతవరకు పేదలకు సహాయం చేస్తానని మంత్రి తెలిపారు.ఇళ్లు పొందిన లబ్ధిదారులు త్వరగా గృహప్రవేశాలు చేసుకుని సొంతింటిలో ఆనందంగా జీవించాలని కోరారు. గొల్లగూడ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో రేషన్ షాపు, సూపర్ బజార్ ప్రజలకు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు.ఇండ్లు రాని అర్హులైన వారు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి .నల్లగొండ పట్టణంలో ప్రతి వీధిలో సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని , సుమారు రూ 900 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్డు పనులు పురోగతిలో ఉన్నాయని, మరో వెయ్యి కోట్లతో పట్టణంతోపాటు, చుట్టుపక్కల, మొత్తం రూ.2 వేల కోట్లతో నల్లగొండ పట్టణాన్ని రోడ్లు, డ్రైన్లు, తాగునీటి పనులతో అభివృద్ధి చేయనున్నామని, రాబోయే రెండున్నర సంవత్సరాల్లో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు. నల్గొండ కార్పొరేషన్ లో ఇండ్లు రాని, అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇచ్చేందుకుతిప్పర్తి-మునుగోడు రోడ్డు, మిర్యాలగూడ రోడ్డు, దుప్పలపల్లి రోడ్డు, దేవరకొండ రోడ్డు లలో స్థలాలను పరిశీలించడం జరిగిందని, అర్హులైన పేదలకు 75 గజాల స్థలం ఇచ్చి రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.గత ఏడాది సుమారు 700 మంది లబ్ధిదారులకు రూ.5 లక్షల చొప్పున ఇళ్లు నిర్మించి ఇచ్చామని చెప్పారు.నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఎస్ ఎల్ బి సి వద్ద రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌నల్లగొండలో అన్ని వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు 2,500 మంది విద్యార్థులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు.నల్గొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ 552 ఇందిరమ్మ ఇళ్లకు గృహప్రవేశాలు చేయించడం అభినందనీయమని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయించారు .ఇంకా ఇళ్లు రాని అర్హుల కోసం నల్లగొండ నగరానికి నాలుగు వైపులా స్థలాలను పరిశీలిస్తున్నామని, మిగిలిన లబ్ధిదారులకు కూడా ఇళ్లు నిర్మించి అందిస్తామని చెప్పారు. ఎంపీ నిధులతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నివాస ప్రాంతంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

**జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ మాట్లాడుతూ**

ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేదల కలను సాకారం చేసేందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ ప్రాంతంలో 24 బ్లాకుల్లో 552 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి అందిస్తున్నాం .మొత్తం ఆరు ఎకరాల విస్తీర్ణంలో రూ.36 కోట్ల వ్యయంతో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇళ్లతో పాటు అవసరమైన మౌలిక వసతులను కల్పించి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు.పేదల చిరకాల స్వప్నమైన సొంతింటిని స్వాతంత్ర్య దినోత్సవం రోజున అందించడం సంతోషంగా ఉందని, లబ్ధిదారులు ఇళ్లను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డి ,డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆఫీస్ ఖాన్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్డీవో అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ లోకి లాల్ రాజ్ కుమార్, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్ పరుశురాం, స్థానిక కార్పొరేటర్ జ్ఞానేశ్వరి మాజీ జెడ్పిసి గుమ్మల మోహన్ రెడ్డి. గృహ నిర్మాణ అధికారి డి వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.



## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితమే నేటి స్వేచ్ఛ:

### ఎమ్మెల్యే బాలు నాయక్.

*దేవరకొండ, ఆగస్టు 15, ప్రభాత వార్త :*

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవరకొండ నియోజకవర్గంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి,స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.ముందుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వందేమాతరం గీతాన్ని ఆలపించిన అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.చివరగా ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్రం ఒక్కరోజులో రాలేదని, తరతరాలుగా సాగిన పోరాటాలు, త్యాగాలు, జైలు జీవితం, ప్రాణత్యాగాల ఫలితంగానే 1947 ఆగస్టు 15న దేశానికి స్వేచ్ఛ లభించిందన్నారు.1857లో జరిగిన ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం నుంచి 1947 వరకు దాదాపు 90 ఏళ్లపాటు భారతీయులు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వివిధ దశల్లో పోరాడారని తెలిపారు.మంగళ్ పాండే, రాణి లక్ష్మీ మ్మబాయి, బహదూర్ షా జఫర్, తాంతియా తోపే వంటి వీరులు స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తిగా నిలిచారని గుర్తుచేశారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో చంపారన్ సత్యాగ్రహం, సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, దండి యాత్ర వంటి అనేక ఉద్యమాలు ప్రజా ఉద్యమాలుగా మారాయని పేర్కొన్నారు.లోకమాన్య బాల గంగాధర్ తిలక్, లాలా లజపతిరాయ్, బిపిన్ చంద్ర పాల్, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభభాయ్ పటేల్, సుభాష్ చంద్రబోస్ వంటి నాయకులు తమదైన మార్గాల్లో స్వాతంత్ర్య ఉద్యమానికి బలాన్ని చేకూర్చారని అన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి యువ విప్లవకారులు దేశం కోసం ప్రాణత్యాగం చేసి యువతలో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించారని తెలిపారు.1942 ఆగస్టు 8న మహాత్మా గాంధీ ఇచ్చిన 'చేయండి లేదా చావండి' పిలుపుతో క్విట్ ఇండియా ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిందన్నారు. ఈ ఉద్యమంలో రైతులు, కార్మికులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని తెలిపారు.మనకు లభించిన స్వాతంత్రం వెనుక వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు ఉన్నాయి. వారి త్యాగాలను స్మరించుకోవడం మాత్రమే కాకుండా.. వారు కలలుగన్న స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, యువత విద్య, విజ్ఞానం, క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తూ సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గ్రామంలో ఘనంగా 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

*చందంపేట ప్రభత వార్త ఆగష్టు 15,*

నల్ల చలమూల గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు.అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ



వారికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా 1947 ఆగస్టు 15 భారతదేశానికి ఆంగ్లేయులపాలన నుంచి స్వేచ్ఛ లభించిన రోజు అని శతాబ్దాల నిరీక్షణ ఫలించడంతో దేశవ్యాప్తంగా ప్రజలను ఆనందోత్సవాలతో తెలిపారు పల్లెల నుంచి పట్టణాల వరకు ఎక్కడ చూసినా పండుగ వాతావరణం కనిపిస్తుంది. అని అయితే భారతదేశంకి స్వాతంత్రం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ ఆ చరిత్రగా రోజు అని కూడా తెలియజేశారు ఒక గ్రామపంచాయతీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, ఎందరో మహానుభావులు మహాత్మా గాంధీ భగత్ సింగ్ అల్లూరి సీతారామరాజు త్యాగాలను స్మరించుకోవాలి తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చేసిన త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా జీవితాన్ని అనుభవిస్తున్నామని పేర్కొన్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.గ్రామ ప్రజలు, పంచాయతీ వార్డ్ మెంబర్లు సిబ్బంది, యువత, విద్యార్థులు తదితరులు కార్యక్రమంలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు ఉత్తమ అవార్డు.

*దేవరకొండ, ఆగష్టు 15, ప్రభాత వార్త :*

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ సురిగి శంకర్ గౌడ్ ఉత్తమ అవార్డును అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు.మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఆయన అందించిన సేవలను గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రీమతి పున్న శైలజ, మున్సిపల్ కమిషనర్ రామదుర్గా రెడ్డి సురిగి శంకర్ గౌడ్‌ను అభినందించారు.ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేస్తూ ఉత్తమ అవార్డు అందుకోవడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ అవార్డు మరింత బాధ్యతతో పనిచేసేందుకు ప్రోత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు.



## రామునిగుండ్ల తండలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

బీబీనగర్, ఆగస్టు 15 ప్రభాతవార్త

మండలంలోని రామునిగుండ్ల తండ గ్రామపంచాయతీలో సర్పంచ్ బానోతు గోపీ నాయక్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం



ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోపీ నాయక్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు యువత, మహిళలు, విద్యార్థుల సంక్షేమానికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రావణి శ్రీనివాస్, వార్డు సభ్యులు సుధాకర్, పచ్య, రావి, పాఠశాల ఉపాధ్యాయులు హిమబిందు, ఉమాదేవి, అంగన్‌వాడీ టీచర్ సునీత, పంచాయతీ కార్యదర్శి విద్య, ఆశా వర్కర్లు జ్యోతి, భద్రమ్మ, గ్రామ యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు యాదాద్రి భువనగిరి జిల్లా సమీకృత కలెక్టరేట్ (ఐడీఓసీ) ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశభక్తి



చాటారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ సందడి నెలకొంది. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు సాత్విక్, కృతిక, టీజేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్‌రెడ్డి, కలెక్టరేట్ ఏవో, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

వలిగొండ ఆగస్టు 15 ప్రభాతవార్త :

స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో, యువజన సంఘాల ఆధ్వర్యంలో, కుల సంఘాల ఆధ్వర్యంలో, వివిధ పార్టీ కార్యాలయాల ముందు జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు జాతీయ జెండాలు చేత పూని ర్యాలీగా బయలుదేరి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ దశరథ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కుంభ వెంకట పాపిరెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.



## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

అడ్డగూడూరు, ఆగస్టు 15 (ప్రభాత వార్త):

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, పాఠశాలల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. తహసీల్దార్



కార్యాలయంలో ఎంఆర్ఓ శేషగిరిరావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వెంకటరెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో శంకరయ్య, పీఏసీఎస్ ఆవరణలో చైర్మన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లింగాల నర్సిరెడ్డి, తెలంగాణ చౌరస్తాలో ననుబోతూ సైదులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీల వద్ద ఆయా గ్రామాల సర్పంచ్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రంలోని పరిషత్ ఉన్నత పాఠశాలలో, గోవిందపురం పల్లోటి పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గత విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులను అభినందించారు. ప్రధానోపాధ్యాయుడు వెంకటాద్రి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.3 వేల, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.2వేల చొప్పున ప్రోత్సాహక నగదు బహుమతులను అందజేశారు. విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దాతల సేవలు అభినందనీయం

యాదాద్రి భువనగిరి(మోత్కూరు), బ్యూరో ప్రభాతవార్త:

మండలంలోని పాలడుగు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థులు సుమారు రూ.25 వేల విలువైన షూస్, స్నాక్స్‌ను అందజేశారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులందరికీ వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అంతటి భగవంత్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులను ప్రోత్సహిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల చదువుతో పాటు క్రీడలు, ఇతర రంగాల్లోనూ ప్రోత్సహించేందుకు దాతలు ముందుకు రావడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన క్రీడా పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు దివంగత యాస భారతమ్మ, పద్మారెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఫౌండేషన్ చైర్మన్ యాస నర్సిరెడ్డి విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వంగూరి రమేష్,



పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటగిరి, పూర్వ విద్యార్థులు ఇటికాల ఆంజనేయులు, బంగారోజు శంకరాచారి, గోశిక వెంకటేశం, సంగు మల్లేశం, గుండు సుభాష్, గొర్ల నరేందర్, గుదే మధుసూదన్, జక్కుల శ్రీశైలం, చిందం నరేందర్, బందెల ఆంజనేయులు, గోశిక నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ బిఎల్ఓ గా పచ్చిమట్లల సంతోష

బీబీనగర్, ఆగస్టు 15 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలో జరిగిన 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా బీబీనగర్ మండలం మహాదేవపురం గ్రామానికి చెందిన పచ్చిమట్టల సంతోష ఉత్తమ బిఎల్ వో గా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. శాసనమండలి చైర్మన్ కొత్త సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కలెక్టర్ అనురాగ్ జయంతి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఉత్తమ బి ఎల్ వో గా ప్రశంస పత్రాన్ని అందుకున్న పచ్చిమట్టల సంతోష ను పలువురు అభినందించారు.




## విద్యార్థులకు బహుమతుల ప్రధానం

బీబీనగర్, ఆగస్టు 15 ప్రభాత వార్త


మండలంలోని జైనపల్లి గ్రామంలో గల పాఠశాలలో స్వాతంత్ర్య



దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు దూడల మధు గౌడ్ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడంతో భవిష్యత్తులో క్రీడారంగంలో రాణించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, పంచాయతీ కార్యదర్శి రమణారెడ్డి పాల్గొన్నారు.

## ఎయిమ్స్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

బీబీనగర్, ఆగస్టు 15 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎయిమ్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అమితా అగర్వాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ భావం, అంకిత భావం, నిజాయితీ, క్రమశిక్షణ, దేశసేవ వంటి విలువలను ప్రతి ఒక్కరు పాటించాలని పిలుపునిచ్చారు. దేశ ఆరోగ్యం శ్రేయసుకు ఆరోగ్య సంరక్షణ సంస్థలు పోషించే కీలక పాత్రను తెలిపారు. రోగుల సంరక్షణ, విద్యా, పరిశోధన, సమాజసేవలో శ్రేష్టత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. వేడుకల్లో విద్యార్థులు సిబ్బంది ప్రదర్శించిన దేశభక్తి సాంస్కృతిక కార్యక్రమాలు ఐక్యత దేశభక్తి జాతీయ గర్వస్ఫూర్తిని ప్రతిబింబించాయి. అనంతరం ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమితా అగర్వాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి పరామర్శించి స్వీట్లు అందజేశారు.

## ఉత్తమ బి ఎల్ ఓ అన్నేపర్తి బిక్షపతి ఎంపి

వలిగొండ ఆగస్టు 15 ప్రభాత వార్త :

మండలంలోని నాగారం గ్రామానికి చెందిన బి ఎల్ ఓ అన్నిపర్తి బిక్షపతి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో వలిగొండ మండలం నుండి ఉత్తమ అవార్డును శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.



# మిర్యాలగూడ డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

**మిర్యాలగూడ, ఆగస్టు 15 ప్రభాతవార్త**

మిర్యాలగూడ రెవెన్యూ సబ్ డివిజన్లో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ ఫలాలు అర్హులైన వారందరికీ అందించి డివిజన్ ను నల్లగొండ జిల్లాలోని అభివృద్ధిలో ముందు ఉంచుతామని మిర్యాలగూడ ఆర్డీవో ఎస్ రమణారెడ్డి అన్నారు. శనివారం 80 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ డివిజన్లో 5378 గృహాలు నిర్మించేందుకు లక్ష ్యం కాగా నేటి వరకు 15 76 గృహాలు పూర్తిచేసి గృహ ప్రవేశం చేయడం జరిగిందన్నారు. 3802 గృహాలు వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నాయని, డివిజన్ మొత్తంలో 331 చౌక దుకాణాలలో ఖాళీగా ఉన్న 30 షాపులకు మోఖిక పరీక్ష నిర్వహించి 30 మంది డీలర్ల నియామకం చేయడం జరిగిందని, మరో 18 రేషన్ డీలర్లకు త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వన్నట్లు తెలిపారు.రైతు భరోసా 2026 సంవత్సరానికి 1,83 085 మంది రైతులకు 236.00 కోట్ల రూపాయలను వ్యవసాయ పెట్టుబడి సాయం కింద ఎకరానికి 6000 చొప్పున రైతులకు జమ చేశామన్నారు ఈ కార్యక్రమంలో



మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్,డీఏవో శ్రీనివాస్ శర్మ, ఇంచార్జ్ డిఎస్పి రవి, సీఐలు సోమ నరసయ్య, పి.ఎన్.డి. ప్రసాద్, మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్ రావు, తిప్పన విజయసింహారెడ్డి, కౌన్సిలర్లు పెద్ది శ్రీనివాస్ గౌడ్, గడ్డం దీపిక విజయ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లేష్, సిపిఐ జిల్లా నాయకులు బంటు వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులు పురుషోత్తం రెడ్డి, బంటు సైదులు, రెవెన్యూ అధికార, సిబ్బంది అబ్బాస్, జమాల్, ఠాగూర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఎంపీవోగా రమేష్

**మిర్యాలగూడ, ఆగస్టు 15. ప్రభాతవార్త:.**

మిర్యాలగూడ మండల పరిషత్ పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న మాతంగి రమేష్ జిల్లాస్థాయిలో ఉత్తమ ఎంపీ ఓ గా శనివారం అవార్డు అందుకొన్నారు. 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రోడ్లు!! భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ల చేతుల మీదుగా ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్, అడిషనల్ కలెక్టర్ జె. శ్రీనివాస్, అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) ఎన్. ప్రేమ్ కరణ్ రెడ్డి తదితరుల సమక్షంలో అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మాతంగి రమేష్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ గ్రామీణ శాఖల ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వ ప్రాధమ్యాలైన పలు సంక్షేమ



అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన వారికి అందించడంతోపాటు గ్రామాల సమగ్రాభివృద్ధికి అందరి సహకారంతో పనిచేసిన తనకు అవార్డు రావడం సంతోషకరమని, దీనితో తమపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. మండల సమగ్రాభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తానన్నారు. అవార్డు గ్రహీతను మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషగిరి శర్మ, కార్యాలయ సూపరిడెంట్ పి. కరుణాకర్ రావు, ఇతర ఉద్యోగులు, సిబ్బంది అభినందించారు.




## ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మాడుగులపల్లి, ఆగస్టు 15ప్రభాతవార్త**



మండలంలోని, కుక్కడం పి ఎం శ్రీ (ఎంపి యూపిఎస్ ) మండల పరిషత్ ప్రాథమి కొన్నత పాఠశాల యందు, 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జూభేదా భేగం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎందరో స్వాతంత్ర్య సమరయోధు లు,త్యాగ ధనుల పోరాట కృషి ఫలితంగా, బ్రిటిష్ వారి నుంచి 1947 లో స్వాతంత్రం పొందీ, 79 సంవత్సరాలు పూర్తి చేసుకొని. నేడు 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటున్నామనిఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు నోట్ బుక్కులను, పెన్నులను బహుమతిగా అందచేసి నట్లు తెలిపారు. కార్యక్రమం పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, రేణుక, రమాదేవి, శ్రీలత,వి రేణుక, సైమన్, సర్పంచ్ నకిరేకంటి ప్రసన్న రాబర్ట్, ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు రామ చంద్రా రెడ్డి, గోవింద్ రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్. స్వప్న, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు న్నారు.

## అర్వపల్లి పీహెచ్‌సీ సిబ్బంది శైలజకు ఉత్తమ సేవ అవార్డు.



**జాజిరెడ్డిగూడెం, ఆగస్టు 15 (ప్రభాత వార్త):**

అర్వపల్లి పీహెచ్‌సీలో అత్యధిక నార్మల్ డెలివరీలు నిర్వహించినందుకు వైద్య సిబ్బంది కోమారి శైలజకు ఉత్తమ సేవ అవార్డు లభించింది. ఈ సందర్భంగా అర్వపల్లి గ్రామ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ శైలజను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. పీహెచ్‌సీలో ఆమె అందిస్తున్న సేవలను సర్పంచ్ ప్రశంసిస్తూ, ఉత్తమ సేవ అవార్డు పొందడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మామిడి శ్రీనివాస్, వార్డు సభ్యులు నోముల కార్తీక్, మామిడి మల్లేష్, లింగంపల్లి సైదులు, కోమారి నాగరాజు తదితరులు పాల్గొని శైలజను అభినందించారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మద్దిరాల ఆగస్టు 15 ప్రభాత వార్త:**

ఘనంగా 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ తబిత మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి పోలీస్ స్టేషన్లో ఎస్సై వీరన్న రైతు వేదికలో ఏవో అనూష రూహి ప్రభుత్వ , ప్రవేటు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు పచ్చిపాల వెంకన్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు ఎస్ ఏ రజాక్ బిజెపి పార్టీ కార్యాలయంలో వల్లపు అశోక్ వివిధ యూత్ సంఘాల ఆధ్వర్యంలో 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఆ కార్యాలలో జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించారు

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పురస్కారాలు

**వేములపల్లి, ఆగస్టు 15 ప్రభాత వార్త**



ఆమనగల్లు గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో 202526 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు పత్తిపాటి సత్తెమ్మ సైదులు జ్ఞాపకార్థంగా అత్యుత్తమ మార్కులు సంపాదించిన పాఠశాల విద్యార్థినీ మున్నా మల్లీశ్వరి కి మెమెంటో తో పాటుగా 5016 రూపాయలను రెండవ అత్యుత్తమ మార్కు సంపాదించిన ఆదిమల్ల శ్రీజ మెమొంటోలతో పాటుగా 3016 రూపాయలను సర్పంచ్ పిల్లల సందీప్ పత్తిపాటి వినయ్ కుమార్ స్వరాజ్యలక్ష్మి ్మ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య లభిస్తుందని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల కలలను సహకారం చేయాలని సూచించారు. 15 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యోగేశ్వర్ గారు పాఠశాల ఉపాధ్యాయ బృందం అబ్బాస్ అలీ, సైదులు, రవికుమార్, గౌస్ ,శ్రీనివాస్ ,జయమ్మ, వినయ్ కుమార్, పుల్లయ్య ,వెంకన్న మరియు పద్మ మేడంలు పాల్గొన్నారు

## ఆలయానికి జన్న పరమేష్ విరాళం

రాజాపేట ఆగస్టు 15 ప్రభాతవార్త

రాజాపేట మండలం నమిల గ్రామంలోని ఆంజనేయ స్వామి వారి ఆలయానికి విరాళం అందజేసిన జెన్న పరమేష్ ను పలువురు అభినందించారు. తన పుట్టినరోజు సందర్భంగా గ్రామస్తుల క్షేమం కోరుతూ ఆలయానికి జన్న పరమేష్ 5000 రూపాయలు అందజేశారు.

## ఘనంగా విద్యుత్ ఉద్యోగుల స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మిర్యాలగూడ, ఆగస్టు 15 ప్రభాత వార్త**



మిర్యాలగూడ డివిజన్ విద్యుత్ కార్యాలయంలో శనివారం 80వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా ఐ ఎన్ టీ యూ సీ 327 యూనియన్ జిల్లా అధ్యక్షులు జే. అమర్ కుమార్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి భారత దేశ స్వాతంత్ర్య సాధనలో అమరులైన వీరులకు నివాళులు అర్పించారు. సంఘం మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి పి. రాజేశ్వర రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సభ్యులు సత్తార్, యల్లయ్యాచారి, రమణా రెడ్డి, కుమార్, జనార్దన్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## జీపీఓ ల సంఘం అధ్యక్షులు గా ముసుకు వెంకన్న నియామకం

**మాడుగులపల్లి, ఆగష్టు 15ప్రభాత వార్త**

మాడుగులపల్లి తహసీల్దార్ సరోజ పావని సమక్షంలో, మండల ( జీపీఓ ) గ్రామ పంచాయతీ అధికారు ల సంఘం అధ్యక్షులు గా, ముసుకు వెంకన్న,(కుక్కడం) జీపీఓ. ఉపాధ్యక్షులుగా రవి,( పూసల పాడు ) జీపీఓ. కమిటీ సభ్యులు గా,పెదమామ్ శ్రీనివాస్, ప్రశాంత్, ఇసాక్, రామ రావు, ప్రశాంత్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా,అయన మాట్లాడుతూ నా ఎంపికకు సంహరించిన, తహసీల్దార్, డిప్యుటీ తహసీల్దార్, ఆర్ ఐ లకు, ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, జీపీఓ ల సమస్యల పై, ప్రభుత్వం తరుపున అందాల్సిన బెనిఫిట్స్, హక్కులకై , పోరాడేందుకు ముందుంటానని మాట్లాడారు.



# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ సంబరాలు

## రెపరెపలాడిన మువ్వెన్నెల జెండా





**నేరేడుచర్ల ఆగస్టు 15 ప్రభాతవార్త** నేరేడుచర్ల పట్టణము ,మండలంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలను అత్యంత ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ సురగి సైదులు, మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఓ సోమ సుందర్ రెడ్డి, పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ సురేందర్, వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ అధికారి జావేద్, మార్కెట్ కమిటీ ఆవరణలో కార్యదర్శి టి సన్నీ,ట్రాన్స్కో కార్యాలయం ఆవరణలో సబ్ ఇంజనీర్ నాగరాజు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని పున్న నాగిని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ నీరజ, పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, కేంద్ర ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు చల్ల వెంకటేశ్వరరావు, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు నీలా రామ్మూర్తి,న్యూ అరవింద డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ కట్ట ప్రవీణ్ రెడ్డి, స్పందన జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ వెంకటరెడ్డి, పినాకిల్ పాఠశాలలో ప్రిన్సిపల్ షేక్ మదర్, ప్రగతి విద్యాలయంలో ప్రిన్సిపల్ కొప్పుల భాస్కర్ రెడ్డి, శ్రీ చైతన్య పాఠశాలలో ప్రిన్సిపల్ డి సత్యనారాయణ, శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో డైరెక్టర్ కొణతం సీతారామరెడ్డి, అంజలి స్కూల్లో ప్రిన్సిపల్ అలక సైది రెడ్డిలతో పాటు అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో జాతీయ జెండా ఎగురవేశారు, ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి, బి ఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అరి బండి సురేష్ బాబు, బిజెపి పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు పొనుగోటి జంగారావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నియోజకవర్గ ఇంచార్జ్ వాసపల్లయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శీను, తోపాటు మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, వాసవి క్లబ్ సభ్యులు, వ్యాపారవేత్తలు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు

# హుజూర్ నగర్ వార్త

## మండల కేంద్రంలోనే ప్రజావాణి కార్యక్రమం

**పాలకీడు, ఆగస్టు,15, ప్రభాతవార్త**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తేదీ 17.08.2026 నుండి ప్రతి సోమవారం మండల స్థాయిలో మండల ప్రజాపరిషత్ కార్యాలయం, పాలకీడు నందు ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది. మండలంలోని ప్రజలందరూ ప్రజావాణి ద్వారా ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ యొక్క సమస్యలకు పరిష్కారించు కోగలరని తెలియజేయడమైనది. ఇట్టి మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో మండల స్థాయిలో ఉన్న అందరు అధికారులు హాజరై, వారి వారి శాఖలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని శ్రీమతి జీ. లక్ష్మీ, మండల అభివృద్ధి అధికారి నోడల్ అధికారి, ప్రజావాణి కార్యక్రమం పాలకీడు మండలం వారు తెలియజేసినారు.

## గరిడేపల్లిలో మెగా రక్తదాన శిబిరం

**గరిడేపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త :**



స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రమైన గరిడేపల్లిలో అంబేద్కర్ చౌరస్తాలో గరిడేపల్లి యూత్ ఆధ్వర్యంలో హైదరాబాదుకు చెందిన తలసేమియా సికిల్ సొసైటీ వారి సహకారంతో శనివారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గరిడేపల్లి ఎస్సై శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ సామాజిక సేవ దృక్పథంతో గరిడేపల్లి యూత్ చేపట్టిన రక్తదాన శిబిరం ఎంతో అభినందనీయమన్నారు. యువత మంచి ఆలోచనలతో ముందుకు వెళ్లడం ద్వారా అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు. సమాజానికి సేవ చేయడమే నిజమైన దేశభక్తి అని అటువంటి గరిడేపల్లి యూత్ చేపట్టే సామాజిక కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 60 మంది ద్వారా రక్తం సేకరించడం జరిగిందని గరిడేపల్లి యూత్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో గరిడేపల్లి మండల వివిధ రాజకీయ పార్టీ నాయకులు, గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, పి ఎ సి ఎస్ మాజీ చైర్మన్లు బండ నర్సిరెడ్డి, పెండెం ముత్యాలు గౌడ్, ఉప సర్పంచ్ మాతంగి సంజీవ, బీఆర్ఎస్ పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ నాయకులు రాపోల్ నవీన్, కాంగ్రెస్ పార్టీ గరిడేపల్లి గ్రామ మాజీ అధ్యక్షులు పిట్ట సైదులు,బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి మన్సుర్ అలీ, తెలంగాణ మలిదశ ఉద్యమకారులు పెండెం ధనయ్య గౌడ్, పరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ కేతపల్లి నరసయ్య, మత్స్య శాఖ చైర్మన్ చామకూర దశరథ్, వార్డ్ సభ్యులు కర్నే అరుణ లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ మండల మాజీ అధ్యక్షులు బెజ్జం రమేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షులు కానుగు అనిల్, మచ్చ హుస్సేన్, గుండు సైదులు, మామిడి అనిల్, మాతంగి గోపయ్య, గరిడేపల్లి యూత్ కమిటీ సభ్యులు నకిరేకంటి సతీష్, చామకూరి హరీష్, కొత్తపల్లి రవి, అమరారపు జలంధర్,నకిరేకంటి రవి,ఆలంపల్లి శేఖర్, బచ్చలకూరి నాగార్జున, పిట్ట వెంకటేష్, మచ్చ నాగార్జున, ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న, బరిగల విజయ్, బుడిగ వెంకన్న,ఎమ్మెస్పి మండల అధ్యక్షుడు పోలేపల్లి రాంబాబు, కడప వీరస్వామి, కొత్తపల్లి మైసయ్య, మంద కమలాకర్, కందుల వెంకన్న, పిట్ట నాగార్జున,కొలిపాక సురేష్, పిట్ట నాగరాజ్,పెండెం తేజ,మచ్చ వీరేందర్, మాచర్ల వెంకటేశ్వర్లు, నందిపాటి రవి, పిట్ట రామాంజి, ఉల్లెందుల సాయి,మచ్చ సైదులు, పిట్టగోపి, బూడిగ చక్రవర్తి, కొత్తపల్లి పవన్, మాచర్ల కనకయ్య, మచ్చ ఆద్నా,బిల్లా రాము, ఉడుముల నవీన్, బచ్చలకూరి రాంబాబు, పిట్ట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి తహసిల్దార్ కార్యాలయంలో జెండా ఎగురువేస్తున్న తాసిల్దార్ స్రవంతి

### గరిడేపల్లిలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**గరిడేపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త :** గరిడేపల్లి మండలంలో శనివారం 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రైవేట్ కార్యా లయాల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ స్రవంతి, ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి డిఎల్పిఓ పార్థసారథి, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్, వ్యవసాయ అధికారి కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి ప్రియతమకుమార్, సంఘ బంధం కార్యాలయంలో ఏపీఎం అజయ్, గడ్డిపల్లిలోని ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపల్ ప్రసన్నకుమారి తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రైవేట్ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు రాజకీయ పార్టీ నాయకులు జాతీయ జెండాను ఎగరవేశారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత

**నేరేడుచర్లఆగస్టు 15 ప్రభాతవార్త**

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నేరేడుచర్ల పట్టణము మండలంలో వివిధ విద్యాలయాలలో దాతల సహకారంతో విద్యార్థులకు ప్రోత్సాహక బహు మతులను అందజేశారు, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ వార్షిక ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థినీ, విద్యార్థులకు లయన్స్ క్లబ్ మాజీ డిస్ట్రిక్ గవర్నర్ ముడుంబై రామానుజాచార్యులు జ్ఞాపకార్థం ఆయన సతీమణ ఆర్థిక సహకారంతో 25వేల రూపాయల నగదు బహుమతులను లయన్స్ క్లబ్ సభ్యులు విద్యార్థులకు అందజేశారు, పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు పో రెడ్డి శ్రీరామ్ రెడ్డి సహకారంతో 10 వేల రూపాయల నగదు ప్రోత్సాహకాలను, స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి సహకారంతో 10 వేల రూపాయల బహుమతులను, సోమ వరం పాఠశాలలో సర్పంచ్ షేక్ రహీముద్దీన్ 10 వేల రూపాయల విలువగల క్రీడా దుస్తులను పంపిణీ చేశారు, ఆయా కార్యక్రమాలలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నీరజ, పీఎంశ్రీ పాఠశాల ప్రధానో పాధ్యాయుడు బట్టు మధు, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సరికొప్పుల నాగేశ్వరారవు, కో ఆర్డినేటర్ విశ్వనాథం, ఉపాధ్యక్షులు బాల వెంకటేశ్వర్లు, మామిళ్ల శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలు అన్ని సక్రమంగా ప్రజలకు అందాలి

### స్పెషల్ ఆఫీసర్ కె. శ్రీరాములు



**మేళ్ళచెర్వుఆగస్టు15 ప్రభాతవార్త** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జాతీయ పతాకాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా కోఆపరేటివ్ అధికారి కె. శ్రీరాములు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలు అన్ని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు సక్రమంగా అందేవిధంగా అన్ని శాఖల అధికారులు, అన్ని గ్రామాల సర్పంచ్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సుధారాణి, మండల వ్యవసాయ కార్యాలయంలో జాటోత్ పద్మ, మండల మహిళా సమాఖ్యలో కొడారి సైదమ్మ, పోలీస్ స్టేషన్ లో ఎస్.ఐ. నవీన్ కుమార్, మండల విద్యాధికారి కార్యాలయంలో షేక్ ఫాతిమాబేగం, విద్యుత్ సబ్ స్టేషన్లో భోగాల నాగిరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా భుక్యా సుధాకర్ నాయక్, మైహెం మహా సిమెంట్ ప్రాంగణములో నందనమూడి శ్రీనివాసరావు, రెయిన్ ఇండస్ట్రీయస్ ప్రియా సిమెంట్లో ఆవుల సీతారామిరెడ్డి, జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో యం.పి.డి.ఓ. ఖాజా అజ్గర్ అలీ, రామిడి జానకిరామిరెడ్డి, కుడుముల జగదీష్ కుమార్, కన్నెకంటి శైలజ, బొల్లెంపంగు సుధాకర్, మహమ్మద్ అబ్దుల్ రహమాన్ తోపాటు అన్ని శాఖల ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యార్థులకు పుస్తకములు, పెన్నులు, బహుమతులను యం.పి.డి.ఓ అందజేశారు.

# వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**మోటకొండూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త**

:ఆగస్టు 15, 80వ, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని అన్ని గ్రామాల్లోనూ వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు అన్ని పాఠశాలలో, ప్రభుత్వ కార్యాల యాల్లోనూ జెండాను ఎగురవేశారు,ఎం పీ డీ వో కార్యాలయం వద్ద ఎం పీ డీ వో ఇందిరా,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజేంద్ర ప్రసాద్,స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్సై కుమారస్వామి, మండల కేంద్రంలోని గ్రామపం చాయతీ ఆవరణలో సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్,విద గ్రామా లలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ లు, మండలంలోని నాలుగు క్లస్టర్ రైతు వేదికలలో, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో కుల సంఘుల అధ్యక్షు లు,కాంగ్రెస్ పార్టీ, బి ఆర్ ఎస్ పార్టీ, సిపిఐ, సిపిఎం,టిడిపి పార్టీ,బిజెపి పార్టీ, వివిధ పార్టీల ఆధ్వర్యంలో,ఐ సీ డీ ఎస్,వెటర్నరీ,ప్రాథమిక ఆరోగ్యకేంద్రం,బ్యాంకుల్లో ఆయా కార్యాలయాల అధికారులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.ముందుగా జాతీయ గీతం ఆలపించి ప్రతిజ్ఞ చేశారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.అనంతరం విద్యార్థులతో



ప్రత్యేక ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.విద్యార్థులతో పాటు పలువురికి చాక్లెట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, సబ్ రిజిస్టర్ తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది, పోలీస్ సిబ్బంది,వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, గ్రామపం చాయతీ కార్యద ర్శులు,వివిధ కుల సంఘాల నాయకులు, వివిధపార్టీల నాయకులు, ఉపాధ్యాయులు,యూత్ అధ్యక్షులు,యూనియన్ల నాయకులు,విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**యాదగిరిగుట్ట ఆగస్టు 15 ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ న్మనర సింహస్వామి దేవస్థానం తో పాటు యాదగిరిగుట్ట మండ లంలోని అన్ని గ్రామ పంచాయతీ స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడు కలను నిర్వహించారు ఈ సందర్భంగా ఉదయం నుండే స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధిత అధి కారులు అన్ని ఏర్పాటు చేశారు. త్రివర్ణ పతాకాన్ని అందంగా ముస్తాబు చేసి అన్ని కార్యాలయాలలో వందేమాతర గీతాన్ని ఆల పించి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత కార్యాలయం లోని అధికారులు సిబ్బంది ఉన్నతాధికారులు తది తరులు పాల్గొన్నారు.



## చల్లూరు లో వ్యక్తి ఆత్మహత్య

**రాజాపేట ఆగస్టు 15(ప్రభాతవార్త):**

రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన బడే నాగరాజు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఎండి తక్యుద్దీన్ తెలిపారు. శనివారం మృతుడు నాగరాజు సోదరుడు పరశురాములు పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఐదు సంవత్సరాల క్రితం మృతుడు నాగరాజు భార్య తో విడాకులు అయ్యాయని, అప్పటినుండి తాగుడుకు బానిసైన నాగరాజు తీవ్ర మానసిక వేదనకు గురై ఒంటరితనం భరించలేక 14వ తేదీ రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతుని సోదరుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు

## ఘనంగా మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ.

**.ఆలేరు, ఆగస్టు 15 (ప్రభాతవార్త):**



ఆలేరు పట్టణం లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని శనివారం ఘనంగా ఆవిష్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహనీయుడు మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు పేర్కొన్నారు.దేశ స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీ ఎన్నో ఉద్యమాలు చేపట్టి, అహింసా మార్గంలో ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చారని గుర్తుచేశారు. ఆయనతో పాటు ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్రం లభించిందన్నారు. మహాత్మా గాంధీ ఆశయాలు, సత్యం, అహింసా సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.విగ్రహావిష్కరణను రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి ఇరుకుల్ల రామకృష్ణ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు మల్లగారి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి బెజగం సంతోష్, ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన్ బాలామణి భాస్కర్, సింగిల్ విండో చైర్మన్ జనగామ ఉపేందర్ రెడ్డి, ఆలేరు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్, ఐడియా మండల అధ్యక్షుడు నాగబండి మధు, రాష్ట్ర కమిటీ సభ్యుడు పసుపునూరి వీరేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సముద్రాల సత్యం, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వంగపల్లి అంజయ్య స్వామి , వైశ్య సంఘం నాయకులు సీహెచ్. ప్రకాష్, గంప కృష్ణ, బి. కాశీనాథ్, గార్లపాటి శ్రీనివాస్, జిల్లా శ్రీను, కామిటికారి కృష్ణ, బడుగు జాంగిర్, ఎం.డి. గుప్త, రెడ్డి ఇక్బాల్, మొరిగాడి రమేష్, గొట్టిపాముల రాజు, వార్డు కౌన్సిలర్లు బీజరి కళ్యాణి, యాట శివ, పాసికంటి సంపత్, వానరాశి మరియమ్మ, పాకాల మోనిక, గుప్త సమంత రెడ్డి, జట్ట సిద్దులు, బీజది మధు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ తహసిల్దార్‌గా వి. ఆంజనేయులు

**ఆలేరు, ఆగస్టు 15 (ప్రభాతవార్త):**

ఆలేరు మండల తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న వి. ఆంజనేయులు యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయిలో ఉత్తమ తహసిల్దార్ అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో టీఎస్ఎల్‌సీ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, చేతుల మీదుగా ఆయన అవార్డును స్వీకరించారు.మండలం కొలనుపాకలో విధులు నిర్వహిస్తున్న ఏఈఓ శివకుమార్ కూడా ఉత్తమ సేవలకు గుర్తింపుగా అవార్డును అందుకున్నారు. అలాగే ఎలేటిన్స్ డీటీ రామదాసు కూడా అవార్డు అందుకున్నట్లు తెలిపారు.విధుల పట్ల అంకితభావంతో, సమర్థవంతంగా సేవలు అందించినందుకు వీరికి జిల్లా స్థాయిలో ఈ అవార్డులు లభించాయి. అవార్డులు అందుకున్న వి. ఆంజనేయులు, వి. రోజన్ కుమార్, శివకుమార్, రామదాసులను అధికారులు, సహచరులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అభినందించారు.



**యాదగిరి గుట్ట వార్త**

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయం



**ఆలేరు, ఆగస్టు 15 (ప్రభాతవార్త):**

భారత స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయమని తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఆలేరు పట్టణంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, పి.ఎస్.ఎస్. కార్యాలయం, మార్కెట్ కమిటీ కార్యాలయాల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్రం లభించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షి ంచారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆలేరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్ ,ఆలేరు తహసిల్దార్ కార్యాలయంలో వి. ఆంజనేయులు , తాపీ కళాకారుల భవన నిర్మాణం సంఘం పట్టణ అధ్యక్షులు దూడల ప్రవీణ్, ఆలేరు మున్సిపల్ 6 వ వార్డు బహదూర్ పేట కురుమ సంఘం ఆవరణంలో కురుమ సంఘం అధ్యక్షులు కుళ్ళ చంద్ర శేఖర్, జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## కెనరా బ్యాంక్ ప్రోత్సాహక ఉపకార వేతనాలపంపిణీ

**రాజాపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త**

రాజాపేట మండలంలో సంగిశెట్టి నరసయ్య మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు కెనరా బ్యాంక్ యాదాద్రి గుట్ట శాఖ వారు (ప్రోత్సాహక ఉపకార వేతనాలు) శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల సమావేశంలో బ్యాంక్ మేనేజర్ నాగేశ్వర్ రావు పాల్గొని, 10వ తరగతి వరకు ప్రతి తరగతి నుంచి విద్యలో విశేష ప్రతిభ కనబరిచిన ఒక ఎస్సీ బాలికను ఎంపిక చేసి ఒక్కొక్కరికి రూ. 5,000/ చొప్పున చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. మనోజ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన, బలహీన వర్గాల విద్యార్థులకు చేయూతనందించేందుకు బ్యాంక్ వారు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. ప్రధానోపాధ్యాయులు కె. మనోజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతిభ గల విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు..



# ముత్యాలమ్మ గుడి వద్ద విద్యుత్ స్తంభాలు లైట్ల ఏర్పాట్లు

తిరుమలగిరి ఆగస్టు 15 ప్రభాతవార్త.



వెలిశాల గ్రామంలో నేడు జరిగే ముత్యాలమ్మ బోనాల పండగ శుభ సందర్భంగా వెలిశాల గ్రామంలోని అమ్మవారి ఆలయం వద్ద ఎన్నో సంవత్సరాలుగా విద్యుత్ స్తంభాలు, లైటింగ్ సదుపాయం లేక భక్తులు, గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.తెలుసుకున్నూతనంగా గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం అమ్మవారి కృపతో, ఆలయం వద్ద విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి, లైటింగ్ సదుపాయం కల్పించే పనులు శరవేగంగా నిర్మాణం చేపట్టి అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులకు రాత్రివేళల్లో కూడా సౌకర్యవంతమైన వాతావరణం కల్పించే విధంగా ఏర్పాటు చేశారుఈ సమస్యపై వెంటనే స్పందించి విద్యుత్ స్తంభాలను గ్రామానికి తెప్పిచ్చి శనివారం నాడు పనులు ప్రారంభించేందుకు సహకరించిన సూర్యాపేట డి ఈ మరియు ఏడి తిరుమలగిరి ఏఈ లైన్‌మెన్ గారికి, కాంట్రాక్టర్ రమేష్ ఆ గ్రామ సర్పంచ్ కుంభం మంజుల సతీష్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు. తెలియజేశారు. ప్రజల అవసరాలు, గ్రామ అభివృద్ధి, భక్తుల సౌకర్యమే మా ప్రథమ లక్ష్యం.అమ్మవారి ఆశీస్సులతో వెలిశాల గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తాము అని ఆమె తెలిపారు గ్రామంలో ఏ అభివృద్ధికైనా అందరి సహకారంతో ముందుంటామని ప్రజలకు ఏ ఆపత్కాలొచ్చిన నేరుగా మా ఇంటికి వచ్చి సమస్యలను చెప్పుకోవచ్చునని మధ్యవర్తులతో పని లేకుండా నేరుగా మమ్మల్ని కలవాలని ఆమె తెలిపారు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

# రెప రెపలాడిన మూడు రంగుల జెండా

ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

తిరుమలగిరి ఆగస్టు 15 ప్రభాతవార్త.

తుంగతుర్తి నియోజకవర్గం లోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రాలలో 80 వ స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా జాతీయ జెండాను నాయకులు ఉద్యోగస్తులు జాతీయ జెండాలను ఎగురవేశారు తిరుమలగిరి మండల కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ఎం వెంకటరెడ్డి మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ ఐ శాంతయ్య జెడ్ పి హెచ్ ఎస్ తిరుమలగిరి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దామర శ్రీనివాస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మణికంఠ రాజ్ ప్రభుత్వ పశువుల దావాఖాలో డాక్టర్ వినోద్ పి ఎస్ ఎస్ కార్యాలయంలో పిఎసిఎస్ చైర్మన్ పాలవు చంద్రశేఖర్ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వినోద్ కుమార్ మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి సిహెచ్ నాగేశ్వరరావు. మహిళా సంఘం కార్యాలయంలో మహిళా సంఘం అధ్యక్షురాలు తాటిపాముల కవిత విబిజీ రాంజీ ఉపాధి పథక కార్యాలయంలో ఏపీఓ లక్ష్మి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లాజర్ జాతీయ జెండాను ఎగరవేశారు ఇదేవిధంగా ప్రభుత్వ కార్యాలతో పాటు ప్రైవేటు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షులు జనార్ధన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంఖ్యపల్లి రఘునందన్ రెడ్డి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు బంగారు రాజు టౌన్ అధ్యక్షులు మేకల శ్రీనివాస్ రెడ్డి జెండాలు ఎగరవేశారు లైన్స్ క్లబ్ కార్యాలయంలో లయన్ పూర్ణ చందర్ మూడు రంగుల జెండాలు ఎగురవేసి పలువురు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగమే నేడు ఈ స్వతంత్ర దినోత్సవ ఫలాలు అని కొనియాడారు గాంధీ సర్దార్ వల్లభాయ్ పటేల్ భగత్ సింగ్ సుభాష్ చంద్రబోస్ మహనీయుల త్యాగమే నేటి స్వతంత్ర దినోత్సవాన్ని స్వేచ్ఛగా నిర్వహించుకుంటున్నామని అన్నారు వారి అడుగుజాడలో నడిచి మన స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంటున్నామని ఆయన చెప్పారు అలాంటి మహనీయుల త్యాగం ఎన్నడు మరువబోమని వారు చెప్పారు జెండావిష్కల అనంతరం పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## తుంగతుర్తి మండలంలో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

తుంగతుర్తి. ఆగస్టు 15.ప్రభాతవార్త.

తుంగతుర్తి మండల కేంద్రం తోబాటు మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు, ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి దేశ స్వాతంత్రం రావడానికి మన దేశ నాయకులు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మందుల సామేలు, జూనియర్ సివిల్ కోర్టు లో జడ్జి మొహమ్మద్ గౌస్ పాషా, స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ ఉపేందర్ రావు, తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దయానంద్, స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి.ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో చలపతి పిఏసిఎస్ కార్యాలయంలో పిఏసిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు తుంగతుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మల్లెపాక సాయిబాబు బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు తాటి కొండ సీతయ్య తో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అధికారులు, సర్పంచులు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.



## స్మార్ట్ కార్డుల పేరుతో ప్రజా ధనం దుర్వినియోగం

తుంగతుర్తి. ఆగస్టు 15.ప్రభాతవార్త.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అవసరం ఉన్న పథకాలను హామీ ఇచ్చిన పథకాలను అమలు చేయకుండా ఎలాంటి ఉపయోగం లేనటువంటి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తుందని మాజీ ఎంపీపీ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం తుంగతుర్తి లోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఇప్పటికే ఉన్న ఆహార భద్రత కార్డులతో రేషన్ ఇస్తున్నప్పటికి మరేం అవసరం వచ్చిందని స్మార్ట్ కార్డులు ఇస్తున్నారో ప్రభుత్వం జవాబు చెప్పాలని అన్నారు. ఆపేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడమే నని అన్నారు. ప్రజలకు వాగ్దానం చేసిన సంక్షేమ పథకాలను కొనసాగించాల్సిన ప్రభుత్వం వాటిని ఒక్కొక్కటి రద్దు చేస్తూ ఎవరు అడుగని అవసరం స్మార్ట్ రేషన్ కార్డులు ఇస్తు ప్రచారం చేసుకోవడం సరికాదని అన్నారు. ప్రభుత్వం మీద ప్రజలు పెంచుకున్న వ్యతిరేకతను. ప్రశ్నించే అభిప్రాయాన్ని పక్కదారి పట్టించడానికె కార్డుల పంపిణి కార్యక్రమం అన్నారు. ప్రజలకు అవసరం లేని ఇలాంటి పథకాలను చెయ్యొద్దు అని అన్నారు. అవసరం ఉన్న రైతు భీమా. కళ్యాణ లక్ష్మి శాదిముబారక్ కెసిఆర్ కిట్లు. నాలుగువేల రూపాయల పెన్షన్ లాంటి పథకాలను అందించి ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు..ఈ సమావేశం లో జిల్లా నాయకులు గుండాగానిరాములుగౌడ్. గునిగంటిసతీష్ తదితరులుపాల్గొన్నారు



సూర్యాపేట వార్త



## ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి

తుంగతుర్తి. ఆగస్టు 15. ప్రభాతవార్త.

మండల పరిధిలోని వివిధ గ్రామాలప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే స్వీకరించి, సత్వర పరిష్కారం కల్పించేందుకు మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి చలపతి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు తహసీల్దార్, మండల పంచాయతీ అధికారి, మండల వ్యవసాయ అధికారి, ఉద్యానవన అధికారి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, మండల విద్యాశాఖ అధికారి, వైద్యాధికారి, సిడిపిఒ, సంక్షేమ శాఖల అధికారులు, ఆర్డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, విద్యుత్, హౌసింగ్, గ్రౌండ్ వాటర్, ఫారెస్ట్ తదితర శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు పాల్గొంటారు.ప్రజలు తమకు సంబంధించిన సమస్యలు, ఫిర్యాదులు, వినతులను నేరుగా ప్రజావాణిలో సమర్పించవచ్చు. స్వీకరించిన ప్రతి ఫిర్యాదును ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేసి, సంబంధిత శాఖలకు పంపించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు సంబంధించిన వివరాలు, అవసరమైన ఆధార పత్రాలతో ప్రజావాణికి హాజరై తమ ఫిర్యాదులను అధికారులకు అందజేయాలని కోరారు.

## పోలీస్ సేవా పథకం రావడం మరింత బాధ్యతను పెంచింది

తుంగతుర్తి. ఆగస్టు 15. ప్రభాతవార్త.



తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ప్రతిష్టాత్మకమైన పోలీస్ సేవా పథకం అవార్డు తనకు రావడం మరింత బాధ్యతను పెంచిందని తుంగతుర్తి సీఐ ఉపేందర్ రావు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం తన సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేయడం ఎంతో గర్వంగా, సంతోషంగా ఉందన్నారు. శనివారం 80వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పోలీస్ పేరేడ్ మైదానంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ చేతుల మీదుగా పోలీస్ సేవ పథకాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సిఐ ఉపేందర్ రావు మాట్లాడుతూ..ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు, శాంతిభద్రతల పరిరక్షణలో మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంచేలా విధులు నిర్వహిస్తానన్నారు. ఈఅవార్డు తనకు మాత్రమే కాకుండా విధి నిర్వాహణలో సహకరిస్తున్న పోలీస్ సిబ్బంది, ఉన్నతాధికారులు, ప్రజలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని సీఐ ఉపేందర్ రావు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, బాధితులకు న్యాయం అందించడంలో ముందుండి పనిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా సీఐ కి పోలీస్ అధికారులు, తుంగతుర్తి మద్దిరాల నూతనకల్ పోలీస్ స్టేషన్ లా సిబ్బంది, అభినందనలు తెలిపారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

తుంగతుర్తి . ఆగస్టు 15.ప్రభాతవార్త.

మండల కేంద్రానికి చెందిన బొంకూరి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని 1986!!87 పదవ తరగతి మిత్రులు శనివారం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మిత్రులందరికీ కుటుంబ సభ్యులకు 75 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో చిత్తలూరి యాదగిరి , ఎర్ర హరికృష్ణ, చెవ్వ వెంకటేశ్వర్లు , కటకం వెంకన్న , పప్పుల వెంకన్న. ఒరిగంటిసుభాష్ ,అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిందితుల అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

**నూతనకల్.. ఆగస్టు 15 ప్రభాతవార్త..**

గేదెలు గేద దూడలను దొంగతనానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను శనివారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ ఆర్ నాగరాజు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా కొనిజర్ల మండల కేంద్రం రామనరసయ్య నగర్ కు చెందిన గుగులోతు ప్రసాద్ బానోతు నాగులు గత నెల 31న మిర్యాల గ్రామానికి చెందిన రైతు వేల్పుల అవిలయ్య కు చెందిన వ్యవసాయ భూమిలోని పశువుల కొట్టం నుంచి రెండు గేదెలు రెండు దూడలు దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు. శుక్రవారం రాత్రి చిననెమిల ఎక్స్ రోడ్ లో వాహనాలు తనిఖీ చేస్తుండగాగిబి 04గి 4056 నెంబర్ గల అశోక్ లేలాండ్ టాటా ఏసీ వాహనంలో నిందితులు పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా అట్టి వాహనాన్ని ఆపి అందులో ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా నిందితులు మిర్యాల గ్రామం తో పాటు మద్దిరాల మండలం కుక్కడం మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం గ్రామాలలో రాత్రి సమయంలో పశువుల కొట్టాలలో ఉంచిన పశువులను



దొంగిలించి నల్లగొండ పశువుల సంతలో విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైందని ఆయన తెలిపారు. నిందితుల నుండి అశోక్ లేలాండ్ వాహనం రెండు సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకొని ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు తెలిపారు. పశువుల దొంగతనం కేసును చేదించిన నూతనకల్ ఎస్సై ఆర్ నాగరాజు సిబ్బంది నవీన్ రెడ్డి హరినాయక్ లక్షీ ్మనారాయణ హోంగార్డు దామోదరలను సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా అభినందించినట్లు ఎస్ఐ తెలిపారు.




## పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ

**రాజాపేట ఆగస్టు 15 ప్రభాతవార్త**



స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బసంతాపురం గ్రామములో మెండు రత్నమాల సత్తిరెడ్డి సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో జెండా ఆవిష్కరణ జరిగింది. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పలకలు పెన్నులు పెన్సిళ్లు బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గ్రామ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలున్నారు. బసంతాపురం గ్రామంలో చాలా రోజుల నుండి కొంతమంది రైతులకు ట్రాన్స్ఫార్మర్ ఓవర్ లోడ్ వలన మోటర్లు నడవకపోవడంతో గ్రామ సర్పంచ్ ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గతో మాట్లాడి ఎమ్మెల్యే సహకారం తో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు జరిగింది. ఇందుకు గ్రామ రైతులు సర్పంచ్ ని అభినందించారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి సర్పంచ్ కి రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు

## పాఠశాలకు ఫోటో ఫ్రేముల బహూకరణ

**రాజాపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త**



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాజపేట 11వ వార్డు మెంబర్ మల్యాల భరత్ హరిజన వాడలోని పాఠశాలకు జాతీయ ఉద్యమ నాయకులు తెలంగాణ సిద్ధాంతకర్తల ఫోటో ఫ్రేములను బహూకరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ నాయకుల పట్ల గౌరవం, తెలంగాణ చరిత్రపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజపేట గ్రామ సర్పంచ్ కోయ మధు , ఉప సర్పంచ్ నమిలే కేదారి , రాజాపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తడ్క రాజు , బాలికల ఉన్నత పాఠశాల రాజాపేట ప్రధానోపాధ్యాయురాలు కిరణ్మయి , వార్డు మెంబర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ , ఉపాధ్యాయులు శ్రీమతి, రామలింగాచారి గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోయ మధు గారిని ,పాఠశాలకు ఫోటో ఫ్రేములు అందించిన మల్యాల భరత్ గారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సన్మానించారు.

## విద్యార్థుల విన్యాసాలు అద్భుతం..

**.. పిడి సంపత్ ని సత్కరించిన పెద్దలు**

**రాజపేట ఆగస్టు 15 ప్రభాతవా**



రాజాపేట మండలం బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థినిలు చేసిన ట్రెడిషనల్ రిథమిక పర్ఫామెన్స్ విన్యాసాలు పిరమిడ్ షో కు గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులను మంత్ర ముగ్ధులను చేసింది ఈ కార్యక్రమం జయప్రదం చేయడంలో ఆ పాఠశాల ఫిజికల్ డైరెక్ట ర్ సంపత్ ని పలువురు ప్రశంసిస్తూ ఘనంగా సన్మాని ంచారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభా, గ్రామ సర్పంచ్ ఇండ్ల అనుష సుమన్ గ్రామ పెద్దలు భోగ హరినాథ్ వార్డు సభ్యులు ఉపాధ్యాయ సిబ్బంది నవీన్ ప్రదీప్ కన్నా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సీ ప్రతిభావంతులకు కేఆర్ఆర్ ఫౌండేషన్ నగదు ప్రోత్సాహకాలు

**రాజాపేట ఆగస్టు 15 ప్రభాతవార్త..**

రాజాపేట మండలం చల్లూరు ఉన్నత పాఠశాల లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చల్లూరు గ్రామానికి చెందిన, కేఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంచర్ల రామచంద్రారెడ్డి, చల్లూరు పాఠశాలలో ఎస్ఎస్సి లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు రూ.42,000 నగదు బహుమతులను అందజేశారు. చల్లూరు ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థుల్లో ఎస్ఎస్సీలో 567 మార్కులతో పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన గుంటి శ్రావంతికి రూ.15,000లు, 551 మార్కులు సాధించిన సామల వైష్ణవికి రూ.10,000,లు, 548 మార్కులు సాధించిన సామల అక్షయకు రూ.5,000 నగదు బహుమతులను అందించారు. అలాగే 500కు పైగా మార్కులు సాధించిన అక్షి త, భూలక్షి ్మ, చైతన్య, భరత్ కుమార్, అరవింద్, మనోజ్ రెడ్డిలకు ఒక్కొక్కరికి రూ.2,000 చొప్పున నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భీమగాని రూప బాలనర్సయ్య, ఉప సర్పంచ్ శ్రీ బొంత సుధాకర్, వార్డు సభ్యులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ నగదు బహుమతులు అందించిన కంచర్ల రామచంద్రారెడ్డిని అభినందించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారిలో మరింత ఉత్సాహం, పోటీతత్వం పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చల్లూరు ప్రధానోపాధ్యాయురాలు బి. వసంత, ఉపాధ్యాయులు కేఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంచర్ల రామచంద్రారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందిస్తున్నందుకు ఆయనను అభినందించారు.



## అంగన్‌వాడీ భవనానికి శంకుస్థాపన



**మోతె ఆగస్టు 15 ప్రభాత వార్త..**

మండలం లోని రాఘవపురం ఎక్స్ రోడ్‌లో నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి సహకారంతో భవన నిర్మాణానికి రూ.12 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. చిన్నారులకు విద్యతోపాటు పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష ్యమన్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో సర్పంచి కోల లింగయ్యగౌడ్, ఉపసర్పంచి సుజిత్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కారింగుల లింగమూర్తి, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**మోతె, ఆగస్టు 15 ప్రభాతవార్త...**



మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎంకన్న, ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్ రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై లచ్చిరెడ్డి, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో చైర్మన్ ధనమూర్తి జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో సందీప్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ పుష్ప, ఏపీఎం మంజుల, ఏపీవో నాగేష్, సీనియర్ అసిస్టెంట్ సుజిత్ కుమార్, ఆర్ఐలు కర్ణాకర్‌రెడ్డి, రమేష్, జి పి ఓ లు, అధికారులు, సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున పూర్వ విద్యార్థుల చేయూత

**నూతనకల్..ఆగస్టు 15 ప్రభాతవార్త..**

. మద్దిరాల మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన రజని నూతనకల్ మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో 20042005 విద్యా సంవత్సరం లో పదవ తరగతి విద్యనభ్యసించింది. రజని భర్త ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నాటి పూర్వ విద్యార్థులు రజని కుటుంబానికి మనోధైర్యం కల్పించేందుకు తాము విద్యనభ్యసించిన పాఠశాలలో శనివారం పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ ప్రిన్సిపాల్ మారగాని విజయలక్షి ్మ చేతుల మీదుగా రూ.48000/ఆర్థిక సాయం అందజేశారు. నాగార్జున స్కూల్ చైర్మన్ మారగాని వెంకట్ గౌడ్ పాఠశాల పూర్వ విద్యార్థిని కి తమ వంతుగా రూ. 10000/ ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బాణాల నరేష్ రెడ్డి తీగల నరేష్ పులుసు సైదులు శేరి మధు నరేష్ సురేష్ బాబు ఆకుల అనూష పాశం స్వాతి తదితరులున్నారు.



## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

హుజూర్ నగర్ క్రైమ్, ఆగస్టు 15, ప్రభాతవార్త:





80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు హుజూర్ నగర్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. హుజూర్ నగర్ కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి నక్కా శ్యాంసుందర్ ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కాసరగడ్డ దీప, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్ లతో కలసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు న్యాయమూర్తులు,బార్ అసోసియేషన్ అధ్యక్షులు నారపరాజు శ్రీనివాసరావు లు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, న్యాయ, పోలీసు శాఖల సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. పోలీసు స్టేషన్ ఆవరణ లో ఎస్ ఐ నరేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు . కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**మఠంపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త:** మండల వ్యాప్తంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యా లయాల్లో హెచ్ ఆ శాఖల అధికారులు గ్రామపంచాయతీ కార్యా లయాల్లో ఆయా గ్రామ పంచాయతీ సర్పంచులు జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ హిమబిందు, గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ ఏసమళ్ళ వీరలక్ష్మి పాపయ్య, ఎంపీడీవో కార్యాలయంలో సూపరెంట్ కృష్ణవేణి, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ వెంకటాచారి మఠంపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ ప్రవీణ్ కుమార్ గాంధీ విగ్రహం వద్ద వంగవీటి వేణు అంబేద్కర్ విగ్రహం వద్ద ఏపిమల్ల రాములు, ఇందిరా గాంధీ విగ్రహం వద్ద ఆ దూరి కిషోర్ రెడ్డి, వైఎస్ఆర్ విగ్రహం వద్ద కర్ని వెంకటేశ్వర్లు మండల వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల సర్పంచులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు సైకిల్ పంపిణీ. మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండా బ్రహ్మ రెడ్డి విద్యార్థులకు 40 వేల రూపాయలు విలువచేసే తొమ్మిది సైకిల్లను విద్యార్థులకు అందజేశారు గ్రామానికి చెందిన విద్యార్థులు పక్క గ్రామం రఘునాథపాలెం కు ప్రతిరోజు చదువు కోవడం కోసం నడిచి వెళ్లడం గమనించిన బ్రహ్మరెడ్డి వారికి ఇబ్బంది కలగకూడదని ఉద్దేశంతో స్వాతంత్ర దినోత్సవం రోజున విద్యార్థులకు 9 సైకిళ్లను అందజేశారు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు బ్రహ్మరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### పలుచోట్ల ఎగిరిన మువ్వన్నెల జెండా





**హుజూర్ నగర్ టౌన్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో భారత స్వాతంత్ర దినోత్సవం ఆగస్టు 15 మువ్వన్నెలా జెండా పండగ శనివారం దేశ భక్తి గీతం జనగణమనతో పలు చోట్ల ఘనంగా నిర్వహిం చారు. పలు ప్రభుత్వ కార్యాల యాలు, పాఠశాలలు, కళాశాల లో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ను ఎగురవేసి దేశ స్వాతంత్రం కోసం కృషి చేసిన ప్రాణాలర్పిం చిన జాతి పోరాట నేతలను వారి సేవలను కొనియాడి స్వాతంత్రోద్యమ లక్ష్య సాధనకు అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 15 సందర్భంగా ఆర్డీవో కార్యాల యంలో ఆర్డీవో వి శ్రీనివాసు లు, తహసీల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ బండ కవిత, మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ రాధికా దేశముఖ్,ఎంపీడీవో కార్యాల యం లో ఎంపీడీవో జయంత్ రెడ్డి పోలీస్ కార్యాలయం లో సిఐ జి చరమంద రాజు, విద్యు త్ డి ఈ కార్యాలయంలో డి ఈ రామ్మోహన్ రెడ్డి, సబ్ జైల్ లో జైలర్ గౌతమ్,ఎమ్మార్సీ కార్యా లయం లో ఎంఈఓ సైదానా యక్ లు జాతీయ జెండాను ఎగరవేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ గీతా బా యి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ సోమపంగు రామారా వు, బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో హెడ్మాస్టర్ తాత రాజు శ్రీనివాస్, జిల్లా పరిషత్ బాలి కల ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ దాడి నర్సి రెడ్డి లు జాతీ య జెండాను ఎగరవేశారు.

## గ్రామ పంచాయతీలలో ఘనంగా జెండా పండుగ



మేళ్ళచెర్వు ఆగస్టు15 ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలను సర్వాంగా సుందరంగా అలంకరించి 80వ భారత స్వాతంత్య్ర దినోత్సవ కార్యక్రమాల జెండా పండుగను సర్పంచ్లు ఘనంగా అట్టహాసంగా నిర్వహించారు. మేళ్ళచెర్వు గ్రామ పంచాయతీలో సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాసరెడ్డి, వెంకట్రామాపురంలో బేత రామిరెడ్డి, ఎర్రగట్టుతండాలో సోమిరెడ్డి వీరారెడ్డి, వేపలమాధారంలో కుక్కల కనకయ్య, వెల్లటూరులో కాటెబోయిన సత్య నారాయణ, హేమ్లాతండాలో భుక్యా అరుణారమేష్, జగ్గుతండాలో బాణోతు మంజుల సుధాకర్, కప్పలకుంట తండాలో భూక్యా శ్రీనివాసనాయక్, దుబ్బ తండాలో బానోతు సైదా, కందిబండలో గాయం త్రివేణిగోపిరెడ్డి, నల్లబండ గూడెంలో తొడేటి గోపికృష్ణ, మంగళికుంట తండాలో బాణోతు నాగమణి రవి, రేవూరులో జువ్వెనబోయిన గురవయ్య యాదవ్, రామాపురంలో కొత్తపల్లి నాగులుమీరా, యతిరాజాపురం తండాలో భూక్యా స్వామి, రామాంజనేయతండాలో లకావత్ సైదమ్మరాములు, జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో గ్రామ కార్యదర్శులు అబ్దుల్ ఫరీద్, మోసిన్, గుర్వారెడ్డి, వీరబాబు, అక్షయతేజ, గోపి, సిసింద్రి కుమారి, రామకృష్ణ, సునిత, వెంకటేశ్వర్లు, దీప్తి, స్వాతి, ఉప సర్పంచ్లు నాగమణి, కరీం, సైదమ్మ, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, సుజాత, భవాని, ఉదయలక్ష్మి, సత్రు, లింగయ్య, రమేష్, దుర్గాభవాని, వీరభద్రరావు, బాల, లక్ష్మితో పాటు, వార్డుల సభ్యులు, గ్రామాల పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మండల అధికారులకు ప్రశంసా పత్రాలు

### స్వాతంత్ర సమరయోధుడు బండ పుల్లారెడ్డిని సన్మానించిన మంత్రి ఉత్తమ్





**గరిడేపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త :** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన గరిడేపల్లికి చెందిన మాజీ సర్పంచ్, స్వాతంత్ర సమరయోధులు బండ పుల్లారెడ్డిని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి శనివారం ఘనంగా సన్మానించారు. దీంతోపాటు విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండలానికి చెందిన అధి కారులను, సిబ్బందిని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్, ఎస్పీ నరసింహా ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో ఏపిఎం అజయ్, కోర్టు కానిస్టేబుల్ బొడ్డు సైదులు, కల్వపల్లి కి చెందిన అంగన్వాడీ టీచర్ ఇందిర, పంచాయతీ రాజ్ శాఖకు చెందిన సాధు వెంకటేశ్వర్లు,108 అంబులెన్స్ పైలట్ శ్రీనివాస్ ఉన్నారు. విధి నిర్వహణలో చూపిన ప్రతిభ, సేవలను గుర్తించి వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

## ఆకట్టుకున్న 400 మీటర్ల జాతీయ జెండా ప్రదర్శన

ప్రత్యేక ర్యాలీ నిర్వహించిన అధికారులు ప్రజాప్రతినిధులు

**హుజూర్ నగర్ టౌన్, ఆగస్టు15, ప్రభాతవార్త :** 80 వ దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం హుజూర్ నగర్ పట్టణం లో దేశభక్తిని స్ఫూర్తిని చ్చేలా రూపొందించిన 400 మీటర్ల పొడవైన జాతీయ జెండాను ప్రదర్శించారు. అలాగే పరువులు అధికారులు ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను చేతబూని దేశభక్తిని చాటుతూ నిర్వహించిన పట్టణంలో ఈ భారీ ర్యాలీ కార్యక్రమం పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మున్సి పల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొ ని దేశభక్తిని చాటుకు న్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరా డిన, ప్రాణాలొడ్డిన వీరులను త్యాగాలను స్మరిం చుకుంటూ, జాతీయ సమైక్య తను పెంపొం దించేలా ఈ కార్యక్రమం పురవీధులలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లి కార్జునరావు ఆర్డీ వో వి శ్రీనివాసులు తహసిల్దార్ బండ కవిత, మున్సిపల్ కమిష నర్ సతీష్, ఎంఈఓ సైదానా యక్, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్, రెవెన్యూ, ఉద్యోగు లు, విద్యార్థులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొ న్నారు



# నేటితో గడువు ముగింపు..

**ఈకేవైసీ చేయకుంటే గ్యాస్ కట్!**

**ఉమ్మడి జిల్లాలో 12.55 లక్షల కనెక్షన్లు..**

**చివరి రోజున హడావుడి**

**నల్గొండలో 6.19 లక్షలు, సూర్యాపేటలో 4.06 లక్షలు,**

**యాదాద్రిలో 2.28 లక్షలు**

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*

వంటింటికి నిత్యావసరమైన వంటగ్యాస్ కనెక్షన్లకు ఆధార్ ఆధారిత ఈకేవైసీ గడువు ముగింపు దశకు చేరడంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో వినియోగదారులు ఉరుకులు పరుగులు పెడుతున్నారు. నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కలిపి 12,50,147 గ్యాస్ కనెక్షన్లు ఉండగా.. ఇప్పటికీ ఈకేవైసీ పూర్తి చేయని వినియోగదారుల్లో ఆందోళన నెలకొంది. గడువులోపు ప్రక్రియ పూర్తి చేయకపోతే కనెక్షన్ సేవల్లో అంతరాయం, సిలిండర్ బుకింగ్, సరఫరా లేదా రాయితీ ప్రయోజనాల్లో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉండటంతో చివరి రోజున గ్యాస్ ఏజెన్సీల వద్ద రద్దీ పెరిగింది. ఉమ్మడి జిల్లాలో అత్యధికంగా నల్గొండ జిల్లాలోని 31 గ్యాస్ ఏజెన్సీల పరిధిలో 6,19,662 కనెక్షన్లు కొనసాగుతున్నాయి. సూర్యాపేట జిల్లాలో 4,06,655, యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,28,830 కనెక్షన్లు ఉన్నాయి. మూడు జిల్లాల్లో కలిపి 12.55 లక్షలకు పైగా గ్యాస్ కనెక్షన్లు ఉండటంతో ఈకేవైసీ ప్రక్రియ లక్షలాది కుటుంబాలకు సంబంధించిన కీలక అంశంగా మారింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇప్పటివరకు సుమారు 1,90,267 మంది గ్యాస్ వినియోగదారులు ఈకేవైసీ పూర్తి చేసుకున్నట్లు జిల్లా స్థాయి గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇంకా మిగిలిన వినియోగదారులు తమ కనెక్షన్ వివరాలను ధ్రువీకరించుకోవాల్సి ఉంది. పట్టణాలు, మండల కేంద్రాలతోపాటు గ్రామీణ ప్రాంతాల నుంచి వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీలను ఆశ్రయిస్తున్నారు. నిజమైన వినియోగదారులను గుర్తించడం, ఒకే వ్యక్తి పేరుతో ఉన్న అదనపు కనెక్షన్లను గుర్తించడం, అనర్హులకు ప్రభుత్వ రాయితీ ప్రయోజనాలు అందకుండా చూడటం వంటి లక్ష్యాలతో ఆధార్ ఆధారిత ఈకేవైసీ ప్రక్రియను చేపడుతున్నారు. చాలా కాలంగా వివరాలను నవీకరించని వారు, ఆధార్‌లో పేరు, చిరునామా, సెల్‌ఫోన్ నంబర్ వంటి వివరాల్లో మార్పులు ఉన్నవారు ఈ ప్రక్రియపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. గ్యాస్ కంపెనీకి అనుగుణంగా సంబంధిత అధికారిక దరఖాస్తు ద్వారా ఆధార్ ఆధారిత ముఖ గుర్తింపు విధానంతో ఈకేవైసీ పూర్తి చేసుకునే అవకాశం ఉంది. ఆన్‌లైన్ ప్రక్రియపై అవగాహన లేని వారు సంబంధిత గ్యాస్ ఏజెన్సీని ఆశ్రయించి వేలిముద్రల ద్వారా ధ్రువీకరణ చేయించుకోవచ్చు. ఇందుకోసం ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ లేదా వినియోగదారు సంఖ్య, గ్యాస్ పుస్తకం వంటి వివరాలను సిద్ధంగా ఉంచుకోవడం ఉపయోగకరం. ఈకేవైసీ ప్రక్రియలో వృద్ధులు, వేలిముద్రలు సరిగా పడని వారు, ఆధార్‌లో పేర్లు లేదా ఇతర వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చివరి రోజున గ్యాస్ ఏజెన్సీల వద్ద రద్దీ పెరిగితే సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. దీంతో చివరి నిమిషం వరకు వేచి చూడకుండా ప్రక్రియను పూర్తి చేసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు. ఈకేవైసీ ద్వారా వినియోగదారుల గుర్తింపును ధ్రువీకరించడంతోపాటు అర్హత కలిగిన వారికి ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా ఉజ్వల పథకం లబ్ధిదారులకు ఈ ప్రక్రియ కీలకంగా మారింది. ఈకేవైసీ పూర్తి చేయకపోతే రాయితీ ప్రయోజనాల విషయంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండటంతో అర్హులైన వినియోగదారులు తమ వివరాలను వెంటనే ధ్రువీకరించుకోవాల్సిన అవసరం ఉంది. ఈకేవైసీ గడువుపై కొంత గందరగోళం నెలకొంది. నేటితో ఈ కేవైసీ గడువు ముగుస్తుంది. దీంతో గడువు పొడిగిస్తారనే ప్రచారాన్ని నమ్మకుండా సంబంధిత గ్యాస్ ఏజెన్సీ లేదా చమురు సంస్థ నుంచి అధికారిక సమాచారాన్ని తెలుసుకోవాలని సూచిస్తున్నారు. చివరి గడువు సమీపించడంతో గ్యాస్ ఏజెన్సీలపై పని ఒత్తిడి పెరిగింది. వేలాది మంది వినియోగదారులు ఒకేసారి ఏజెన్సీలను ఆశ్రయించే అవకాశం ఉండటంతో వృద్ధులు, మహిళలు, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే వారికి ప్రత్యేక సహాయాన్ని అందించాల్సిన అవసరం ఉంది. అదనపు సిబ్బందిని అందుబాటులో ఉంచి, సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించేలా సంబంధిత సంస్థలు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

# నల్లగొండను అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతా: మంత్రి కోమటిరెడ్డి

*నల్లగొండ టౌన్ ఆగస్టు 15, ప్రభాత వార్త:*

నల్లగొండను అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతానని మంత్రి వెంకట్ రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ.. నల్లగొండ పోరాటాల గడ్డని అభివృద్ధిలో తెలంగాణకు ఆదర్శంగా నిలుపుతానని ప్రకటించారు. నల్లగొండ అంటే పోరాటం, త్యాగం, ఆత్మగౌరవం. చాకలి ఐలమ్మ, రావి నారాయణరెడ్డి వంటి వీరుల స్ఫూర్తితో జిల్లాను ముందుకు తీసుకెళ్తాం" అన్నారు. రైతు భరోసా కింద 5.35 లక్షల మంది రైతులకు రూ. 715 కోట్లు, ఇందిరమ్మ ఇండ్లకు 17,873 మంజూరు, రూ. 2.56 లక్షల కుటుంబాలకు గృహ జ్యోతి జీరో బిల్లు, రూ.408 కోట్లతో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రూ. 50 కోట్లతో గ్యాస్ సబ్సిడీ అందించామన్నారు. 13006 కోట్లతో రాష్ట్ర రహదారుల విస్తరణ, ఎస్ఎల్బీసీ ద్వారా 3 లక్షల ఎకరాలకు సాగునీరు, యాదాద్రి!! థర్మల్ నుండి 76.8 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి, నల్లగొండకు 83 కోట్ల వాటర్ ప్లాంట్, 300 కోట్ల తాగునీటి పథకం, నాక్ స్కిల్ సెంటర్ ద్వారా 600 మందికి ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచామని, మహాత్మా గాంధీ యూనివర్సిటీలో బి .ఫార్మసీ, లా కోర్సులు ప్రారంభించామని, ప్రతి నియోజకవర్గంలో 200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, శాసన మండలి సభ్యులు నెల్లికంటే సత్యం, శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్, అడిషనల్ ఎస్పి రమేష్, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలను ప్రజల మరింత చేరువకు తీసుకువెళ్లి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ .**

*నల్గొండ, ప్రతినిధి, ప్రభాతవార్త ,ఆగస్టు 15*

80వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా శనివారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల శ్రమ ఫలితంగా మనకు స్వతంత్రం సిద్ధించిందని, మనందరం స్వతంత్ర ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉంది .ప్రస్తుతం భారతదేశం వివిధ రంగాలలో పరుగులు పెడుతున్నదని, అంతేకాక దేశంలో చిన్నవయసు. ఉన్న వారు ఎక్కువగా ఉన్న దేశంగా ఉందని ,దీన్ని అవకాశంగా తీసుకొని మరింత అభివృద్ధి సాధించేందుకు మనమందరం దేశానికి సహకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదని, అయితే జిల్లాలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలందరూ అభివృద్ధిలో భాగస్వాములై ప్రభుత్వ అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ ప్రేఎం కరణ్ రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.



# భద్రతా ఫిచర్ లతో స్మార్ట్ రేషన్ కార్డులు.

**ముఖ్యమంత్రి నుండి సాధారణ పౌరుడి వరకు సన్న బియ్యమే తింటున్నారు.**

**రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ.**

**రాబోయే రోజుల్లో పేద వారికి మరిన్ని సంక్షేమ పథకాలుస్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ .**

**రాబోయే కాలంలో పేదవారికి మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తాం రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి .**

*నల్గొండ, ప్రతినిధి, ప్రభాతవార్త, ఆగస్టు 15*

నల్గొండ కలెక్టరేట్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్ లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలోని గంధం వారి గూడెం లో మూడు కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో నీలగిరి జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన నీలగిరి మహిళా శక్తి పెట్రోల్ పంపును ప్రారంభించారు నీలగిరి మహిళా శక్తి పెట్రోల్ పంపులు రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా రూపొందించడం జరిగింది. పెట్రోల్ పంపు పక్కనే సూపర్ మార్కెట్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు నీలగిరి సమాఖ్య సూపర్ మార్కెట్ అలాగే మహిళా శక్తి పెట్రోల్ పంపు తెలంగాణలోని నెంబర్ వన్ గా ఉండాలని ఉద్దేశంతో ఇక్కడ మహిళా సంఘాల పెట్రోల్ పంపు కేటాయించినట్లు తెలిపారు , అలాగే గొల్లగూడలో 552 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేసి పేదవారిచే గృహప్రవేశం చేపయించి సొంత ఇంటి కల నెరవేర్చడం జరిగిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదవారికి తెల్ల రేషన్ కార్డు ఇవ్వడంతోపాటు,కొత్త సభ్యులను రేషన్ కార్డులలో చేర్చామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సంగారెడ్డిలో ప్రారంభమైన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 3.40 కోట్లమందికి ప్రతి ఒక్కరికి కేజీ 50 రూపాయలు పైగా విలువ చేసే నాణ్యమైన 6 కేజీల సన్న బియ్యం ఉచితంగా ఇవ్వడం జరుగుతున్నదని, రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి సాధారణ పౌరుడి వరకు సన్న బియ్యం తింటున్నారని, రేషన్ కార్డు జారీ ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని, రేషన్ కార్డు లేని వారు దరఖాస్తు చేసుకున్న రెండు రోజుల్లోనే విచారణ చేసి లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు. నల్గొండ జిల్లాలో నూతనంగా 81279 రేషన్ కార్డులు ఇవ్వడం ద్వారా 2,38,171 మందికి లబ్ది చేకూరిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదవారికి అవసరమైన రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత బస్సు ప్రయాణం ఉచిత విద్యుత్ రైతు భరోసా లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు 12 వేల కోట్ల రూపాయలను ఆదా చేసుకోవడం జరిగిందని,నల్లగొండ జిల్లాలో మొదటి సంవత్సరం నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని, రెండవ విడత 2500 చొప్పున ఇండ్లు మంజూరు అయ్యాయని, ఇంకా కావాలంటే ఎన్నైనా మంజూరు చేయించి నల్గొండ జిల్లాను గుడిసెలు లేని జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తానని ,అలాగే జిల్లాలో ప్రతి ఎకరానికి సాగు నీరు అందించేలా ప్రాజెక్ట్ లు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు అర్హత ఉండాలంటే రేషన్ కార్డు ఉండాలని, ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని. . ప్రతి రేషన్ కార్డుదారుకు సన్న బియ్యం ఇస్తున్నామని చెప్పారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత పది ఏండ్లు రేషన్ కార్డులు ఇవ్వలేదని, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు, ప్రభుత్వం ప్రతి ఒక్కరూ తినేలా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నకిలీ రేషన్ కార్డులు తయారు చేసేందుకు వీలు లేకుండా 9 రకాల భద్రత ఫీచర్స్ తో స్మార్ట్ రేషన్ కార్డులు రూపొందించడం జరిగిందని, జిల్లాలో 1051 రేషన్ దుకాణాల ద్వారా 5.41 రేషన్ కార్డు ల లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి 6 కేజీల చొప్పున ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని జులై,ఆగస్టు,సెప్టెంబర్ మూడు మాసాలకు సంబంధించి బియ్యం పంపిణీ చేసామని వివరించారు. అనంతరం మంత్రి,ఎంపీ,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల చేతులమీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ సి శంకర్ నాయక్, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎస్పీ శరత్ చంద్ర పవర్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ హఫీజ్ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ అశోక్ రెడ్డి డి.ఎస్.ఓ వెంకటేశ్వర్లు, డిఎం రాంపతి నాయక్, చౌకధర దుకాణాల డీలర్లు తదితరులు పాల్గొన్నారు



# వట్టిమర్తి పాఠశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**చిట్యాల రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త :**
చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై. జానకి జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు గ్రామానికి చెందిన నర్ర జనార్ధన్ రెడ్డి రూ.9 వేల ఆర్థిక సహాయం తో పాటు సర్పంచ్ మేడి శ్రీలత శ్రీను కలిసి బహుమతులను అందజేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన సీఐ బుర్ర శ్రీనివాస్ రూ.5 వేల విలువైన చాక్లెట్లు, బిస్కెట్లు, అరటి పండ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. అలాగే జహీరుద్దీన్ రూ.25 వేలతో పాఠశాల గోడలకు రంగులు వేయించి, వాటిపై ఆకర్షణీయమైన బొమ్మలు గీయించారు. నర్ర భిక్షం రెడ్డి



రూ.4 వేలతో పాఠశాలకు కార్పెట్లు కొనుగోలు చేసి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జానకి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ప్రోత్సాహానికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. దాతలందరికీ పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కొండమల్లేపల్లి, ఆగష్టు 15, ప్రభాతవార్త:**



హోరేబు మినిస్ట్రీస్ కొండమల్లేపల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలో భాగంగ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ "ధోని సునీల్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో ఉన్న ప్రజలందరు శాంతి సమాధానములు కలిగి ఉండాలని, ప్రేమానురాగాలతో మతాలకు అతీతంగా సమర స్యంగా యేసుక్రీస్తు చూపించిన మార్గాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని తన ఉపన్యాసం ద్వారా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. భారతదేశాన్ని పరిపాలించే భారత ప్రధాని దేశానికి వెన్నెముక్కగా ఉన్న రైతుల క్షేమం కొరకు, రాష్ట్ర పరిపాలన కొరకు ప్రార్థనలు నిర్వహించారు. ఈ ప్రార్థనలో పాస్టర్ ఇమ్మానుయేల్, సంఘపెద్దలు ఏసురత్నం, మురళీకృష్ణ. లోవరాజు, శాంసన్, హోసన్నా, రూబెన్, జాషువా, స్టీఫెన్, నెహెమ్యా, జగన్, శాంతి కుమార్, నాతనేల్యు, సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

# వాడవాడల రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**చిట్యాల, ఆగస్టు 15, ప్రభాతవార్త**
80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను చిట్యాల లో ఘనంగా నిర్వహించు కున్నారు. వాడవాడలా వివిధ సంఘాల బాధ్యులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీతా రమేష్, తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ విజయ్ కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పాండు, పోలీస్ స్టేషన్లో సిఐ సురేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద వైస్ చైర్మన్ యాదయ్య, గ్రంథాలయం వద్ద గ్రంథపాలకుడు అనిల్, స్థానిక కనకదుర్గ దేవాలయం వద్ద టీయూడబ్ల్యూజే 143 మండల అధ్యక్షుడు రేగొండ వేణుమాధవ్, సిపిఎం



కార్యాలయం వద్ద మాజీ సర్పంచ్ జిట్టా నగేష్ లు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ వేడుకలలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు, కౌన్సిలర్లు నాగిళ్ల సుధాకర్, షేక్ షబానా అజీమొద్దీన్, గాలి యాదమ్మ లింగయ్య, కోనేటి ఎల్లయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ, దేశపాక లతా రాజేష్, కుక్కల మోహన్, ఏర్పుల పరమేష్, నిమ్మనగోటి శ్రీనివాస్, బొబ్బల సందీపారామిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు పాటి అరుణ మాధవరెడ్డి, బెల్లి సత్తయ్య, షేక్ షాహజాది ఇబ్రహీం, ఇమ్రాన్ వివిధ పార్టీల నాయకులు డిసిసి అధికార ప్రతినిధి పోకల దేవదాస్, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పందిరి శ్రీనివాసులు, ఎద్దులపురి కృష్ణ, నర్రా మోహన్ రెడ్డి, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకున్న మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం

**చండూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త:**



80 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నల్లగొండలో చండూరు మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేశం జిల్లాస్థాయి ఉత్తమ ఉద్యోగుల విభాగంలో ఉత్తమ ఉద్యోగి అవార్డు, ప్రశంస పత్రంను శనివారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్‌ల చేతులమీదుగా అందుకున్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కట్టంగూర్, ఆగస్టు 15 ప్రభాతవార్త**



లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో శనివారం కట్టంగూర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు గుడికపాటి శివప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. మండలంలోని ఈదులూరు ఉన్నత పాఠశాలలో క్రీడల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు రూ.5,000 నగదు బహుమతులను అందజేశారు. అలాగే 2025-26 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో మండల స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించారు. ప్రథమ బహుమతిగా రూ.3,000, ద్వితీయ బహుమతిగా రూ.2,000, తృతీయ బహుమతిగా రూ.1,000 చొప్పున లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ చిక్కు శేఖర్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ, విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచాలని లయన్స్ క్లబ్ ప్రతినిధులు సూచించారు. సమాజ సేవలో భాగంగా విద్యార్థులను ప్రోత్సహించడం తమ క్లబ్ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి కల్లూరి వెంకటేశ్వర్లు, రెడ్డిపల్లి సాగర్, పోగుల రాములు, కడవేరు మల్లికార్జున్, రాపోలు వెంకటేశ్వర్లు, జెల్లా అశోక్, ఆకుల సోమేశ్వర్, దండంపెల్లి వెంకన్న, ఐతగోని సత్యం, శ్రీపాద రామకృష్ణ, మన్నెం అంజయ్య పాల్గొన్నారు.

# కట్టంగూరులో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన తాజా మాజీ జెడ్పీటీసీ తరాల బలరామ్



**కట్టంగూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త,** కట్టంగూరు మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అత్యంత వైభవంగా, ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారు. తాజా మాజీ జెడ్పీటీసీ తరాల బలరామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో త్రివర్ణ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరిం చారు. జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలు అమరమైనవని, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాల నరసింహ గౌడ్, పరడ మాజీ ఎంపీటీసీ మంగ దొడ్ల వెంకన్న, అంతటి శ్రీను, పిట్టలపల్లి మాజీ సర్పంచ్ వనస సైదులు, పులిగిల్ల వెంకన్న, చౌగోని జనార్దన్, లింగస్వామి, నరసింహ, సైదులు, శ్రీను, రామకృష్ణ, మల్లేష్, చంద్రయ్య, లింగయ్య, నాగేష్ తదితర మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిత్రుల జ్ఞాపకాలను పదిలం చేస్తూ..

## పాఠశాలలో రూ.50 వేల విలువైన వేదిక నిర్మాణం

**చిట్యాల రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త :**
తాము చదువుకున్న పాఠశాలతో ఉన్న అనుబంధాన్ని చాటుకుంటూ.. తమతో కలిసి చదువుకున్న నలుగురు మిత్రుల జ్ఞాపకాలను పదిలం చేసేందుకు తాళ్లవెల్లంలకు చెందిన పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చారు. చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 1994-95 నుంచి 1999-2000 విద్యా సంవత్సరాల మధ్య 1వ తరగతి నుంచి 6వ తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు సుమారు రూ.50 వేలతో నిర్మించిన కళా వేదికను 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం గ్రామ ప్రజాప్రతినిధులు, సీఐ సిరికొండ సురేష్ లతో కలిసి ఈ వేదికను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో విజేతల బహుమతుల కోసం మాజీ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్ రూ.5 వేలు, మాజీ ఎంపీటీసీ వడ్డేపల్లి లక్ష్మీపతి



రూ.3 వేలు ఆర్థిక సహాయం అందించారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన పూర్వ విద్యార్థులు, దాతలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ జోగు సురేష్, ఉపసర్పంచ్ పానుగుల్ల సునీత బుచ్చి రాములు, ప్రధానోపాధ్యాయులు ఎలుకరాజు ఆంజనేయులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నక్కా స్వప్న చంద్రశేఖర్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, కిరణ్‌కుమార్, కాటమయ్య, లింగారెడ్డి, మోనిక, శివాని, గ్రామపెద్దలు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త ఆగస్టు 15:** ములుగు జిల్లా పోలీస్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, దేశ సేవ పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. పోలీసు శాఖ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు జిల్లాలో శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండానే అన్నదాన సత్రం

### స్కానర్‌తో వసూళ్ల దందా?

### యాదాద్రి దేవస్థానం మడిగేల్లో శ్రీ అన్నపూర్ణ నిత్యాన్నదాన సత్రం నిర్వహణపై తీవ్ర ఆరోపణలు

### భక్తుల నుంచి డిజిటల్ చెల్లింపుల వసూళ్లు..

### దేవస్థానం ఆదాయానికి గండిపడుతోందన్న అనుమానాలు

**యాదగిరిగుట్ట, ఆగస్టు 15 (ప్రభాత వార్త**

:భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచే యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో మరో వివాదం తెరపైకి వచ్చింది. దేవస్థానం పరిధిలోని మడిగేల్లో శ్రీ అన్నపూర్ణ నిత్యాన్నదాన సత్రంపేరుతో ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే కార్యకలాపాలు సాగుతున్నాయన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. అన్నదానం పేరుతో భక్తులకు భోజనం అందిస్తూ, మరోవైపు స్కానర్ ద్వారా డిజిటల్ చెల్లింపులు స్వీకరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దేవస్థానానికి చెందిన ఆస్తిని వినియోగిస్తూ ప్రైవేటు కార్యకలాపాలు కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే దేవస్థానంలోని నిత్యాన్నదాన సత్రం సమీపంలోనే మరో పేరుతో అన్నదాన సత్రం నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. అసలు ఈ సత్రానికి ఎవరు అనుమతి ఇచ్చారు? దేవస్థానం మడిగేలను ఏ ఉద్దేశంతో కేటాయించారు? కేటాయించిన ప్రయోజనానికి భిన్నంగా అన్నదాన సత్రం నిర్వహించేందుకు అనుమతులు ఉన్నాయా? భక్తుల నుంచి డిజిటల్ రూపంలో స్వీకరిస్తున్న మొత్తాలు ఏ ఖాతాలో జమవుతున్నాయి? అనే ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి. స్కానర్‌తో డబ్బులు ఎందుకు?శ్రీ అన్నపూర్ణ నిత్యాన్నదాన సత్రం పేరుతో భక్తులకు భోజనం అందిస్తున్న చోట డిజిటల్ చెల్లింపుల కోసం స్కానర్ ఏర్పాటు చేసినట్లు సమాచారం. అన్నదానం ఉచితంగా అందిస్తున్నట్లయితే భక్తుల నుంచి డబ్బులు ఎందుకు స్వీకరిస్తున్నారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకవేళ విరాళాల రూపంలో మొత్తాలు స్వీకరిస్తున్నట్లయితే వాటికి రశీదులు ఇస్తున్నారా? ఏ సంస్థ లేదా వ్యక్తి పేరుతో చెల్లింపులు స్వీకరిస్తున్నారు? ఆ మొత్తాలు ఏ బ్యాంకు ఖాతాలోకి వెళ్తున్నాయి? రోజువారీగా ఎంత మొత్తం వసూలవుతోంది? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. దేవస్థానం మడిగే.. అనుమతి ఎవరిది?.. దేవస్థానానికి చెందిన వాణిజ్య సముదాయంలోని మడిగేలను నిర్దేశిత నిబంధనల ప్రకారమే వినియోగించాల్సి ఉంటుంది. అయితే అక్కడ అన్నదాన సత్రం పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లయితే సంబంధిత అనుమతులు, ఒప్పందాలు, అద్దె వివరాలను అధికారులు వెల్లడించాల్సిన అవసరం ఉంది. దేవస్థానం ఆస్తిని వినియోగించుకునేందుకు ఎలాంటి అనుమతులు లేకపోతే, ఇంతకాలం కార్యకలాపాలు ఎలా కొనసాగుతున్నాయన్న ప్రశ్నలు భక్తుల్లో వ్యక్తమవుతున్నాయి.

## కారు ఢీకొని బాలుడు మృతి

**మోతె ఆగస్టు 15 ప్రభాత వార్త**



..రోడ్డు దాటుతుండగా కారు ఢీకొని బాలుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలో రాఘవాపురం ఎక్స్ రోడ్డు గ్రామంలో సూర్యాపేటఖమ్మం జాతీయ రహదారిలో పిఎస్ఆర్ పంక్షన్ హాల్ వద్ద శనివారం చోటు చేసుకుంది. తెల్పిన వివరాల ప్రకారం రాఘవాపురం గ్రామానికి చెందిన బయ్య సైదులు కుమారుడు బయ్య మహేష్ పిఎస్ఆర్ పంక్షన్ హాల్ నుంచి బయటకు వెళ్లి రోడ్డు దాటుతుండగా సూర్యాపేట వైపు నుంచి ఖమ్మం వైపు వేగంగా ప్రయాణిస్తున్న కారు ఢీకొని (బయ్య మహేష్ (14) అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎస్సై లచ్చిరెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## యాదాద్రి కి పెరిగిన భక్తుల రద్దీ

**యాదగిరిగుట్ట ఆగస్టు 15 (ప్రభాతవార్త ):**



యాదగిరిగుట్టశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో శనివారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సెలవు దినం పురస్కరించుకొని భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది దీంతో ఆలయ పరిసరాలు ప్రసాద విక్రయశాల, క్యూలైన్లు, గర్భాలయము తదితర ఆలయ ప్రాంతా లన్నీ భక్తులతో నిండిపో యాయి స్వామి అమ్మ వాళ్ళ దర్శనానికి సుమారు నాలుగు గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు స్వామి అమ్మ వార్లను సుమారు 75 వేల మంది దర్శించుకున్న ట్లు దేవ స్థానం అధికారులు తెలిపారు. దేవాలయ ప్రాంతాలలో ఎక్కడ చూసినా భక్తుల కోలాహలం కనిపించింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దేవస్థానం అధికారులు ప్రత్యేకమైన ఏర్పాటు చేయడం జరిగింది వాహనాల పార్కింగ్లో వాహనాలు ఏర్పాటు చేసుకోవడానికి స్థలం లేకుండా పోయిందని భక్తులు వాపోయారు.

## రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ అడ్మిన్ గా బాధ్యతలు చేపట్టిన యాస లింగారెడ్డి

**ఆత్మకూరు ఎం ఆగస్టు 15 ప్రభాత వార్త**



ఆత్మకూరు ఎం మండల కేంద్రానికి చెందిన యాస లింగారెడ్డి కి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ అడ్మిన్ గా పదోన్నతిగా పొందిన అతనికి ఆత్మకూరు ఎం వాస్తవ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన యాస లింగారెడ్డి మాట్లాడుతూ రైతు కుటుంబంలో పుట్టి, ఇంజనీర్ల విద్యను అభ్యసించి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖలో ప్రభుత్వ ఉద్యోగం సాధించి, తన విధులను క్రమశిక్షణ తో పాటు నిరంతరం కృషిచేసి పట్టుదలతో నిర్వోర్యం కష్టపడుతూ ఏ ప్రభుత్వమైనా ముందుండి పనిచేస్తూ ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసలు పొందుతూ ప్రజలతో సాధించిన అతనికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు .అంచలంచెలుగా మరెన్నో కీలక శాఖలు పోషించి ఆత్మకూరు ఎం మండలానికి పేరు తేవాలని తెలిపారు. పదోన్నతి పొందిన యాస లింగారెడ్డి ఎంతో మందికి స్ఫూర్తి దాయకంగా ఎన్నో సేవలు చేశారని తెలిపారు.

## కే హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత,

**ఆత్మకూరు ఎం ఆగస్టు 15 ప్రభాత వార్త**



ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో ఎస్ఎస్సి మొదటి ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులు ఈ రోజు విష్ణు యాస సుధాకర్ రెడ్డిలకు కే హెచ్ ఆర్ సహకారంతో ఆర్థిక సహాయంతో పాటు బహుమతి అందజేశారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బి.సు చందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, జిల్లా నాయకుడు యాస ఇంద్రారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, మాజీ ఎంఈఓ మహదేవ రెడ్డి, అఖిలపక్ష పార్టీల నాయకులు గడ్డం దశరథ, నరసింహ చారి, జన్నాయి కోడె నగేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో నిత్య కళ్యాణం

**యాదగిరిగుట్ట ఆగస్టు 15 ప్రభాతవార్త**





యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో శనివారం స్వామి అమ్మవార్లకు ఆలయ అర్చకులు ఘనంగా నిత్య కళ్యాణాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు ఉదయం పంచామృతాలతో అభిషేకించి పట్టు వస్త్రాలను ధరింపజేసి వివిధ రకాల పుష్పమాలికలతో శోభాయమానంగా అలంకారం చేశారు అనంతరం స్వామి అమ్మవార్లను ప్రత్యేక పీఠంపై అధిష్టింపజేసి వేదమంత్రాలతో కళ్యాణాన్ని ప్రారంభించారు కళ్యాణం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామి అమ్మవాళ్ళ కళ్యాణం అనంతరం ప్రత్యేక సేవలు ఆ దిష్టింపజేసి మంగళ వాయిద్యాలతో ఆలయ తిరుమల వీధులలో ఊరేగించారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు,సురేంద్ర ఆచార్యులు, మాధవా చార్యులు, శ్రీధరాచార్యులు, వేద పండితులు,అర్చకులు అధికారులు వాసం వెంకటేష్ , నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఆత్మకూరు ఎం ఆగస్టు 15 ప్రభాత వార్త**



ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో శనివారం నాడు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జండాలను తాసిల్దార్ లావణ్య ,పోలీస్ స్టేషన్లో లక్ష్మీనారాయణ, ఎంపీడీవో కార్యాలయంలో రాములు నాయక్, సింగిల్ విండో కార్యాలయంలో యాస లక్ష్మారెడ్డి, పోస్ట్ ఆఫీస్ లో ఎస్ పి ఎం ముద్దసాని వెంకటస్వామి, వివిధ కార్యాలలో ఎగరవేశారు. వివిధ గ్రామాలలో సర్పంచులు గ్రామ పంచాయతీలు ఎగరవేశారు. అనంతరం ఆత్మకూర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఉత్తీర్ణత పొందిన వారికి ఆర్థిక సహాయం కే హెచ్ ఆర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## భూ తగాదా విషయంలో అన్నదమ్ముల మధ్య గొడవ తమ్ముడు మృతి

**యాదగిరిగుట్ట ఆగస్టు 15, (ప్రభాతవార్త )**

యాదగిరిగుట్ట మండలం గొల్లగుడిసేల గ్రామంలో. గత కొంతకాలంగా అన్నదమ్ముల మధ్య జరుగుతున్న భూతగాదా విషయంలో అన్న, తమ్ముడిపై దాడి చేసి హత్య చేసిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే యాదగిరిగుట్ట మండలం గొల్ల గుడిసెల గ్రామంలో అన్నదమ్ములు సుక్కల బిక్షపతి, వెంకటేష్ ల మధ్య భూ తగాదా విషయంలో గతంలో చాలాసార్లు తగాదాలు జరిగాయి. ఈ క్రమంలో శనివారం సైతం 20 గుంటల స్థలం విషయంలో ఇద్దరి మధ్య గొడవ జరగడంతో అన్న బిక్షపతి , అతని భార్య కేతమ్మ, కుమారుడు అరవిందు కలసి సోదరుడు వెంకటేష్ పై దారి చేయడంతో వెంకటేష్ కు తలపై బలమైన గాయం తగలడంతో తీవ్ర రక్తస్రావం కలగడంతో వెంకటేష్ కుటుంబ సభ్యులు హుటాహుటిన భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా దారి మధ్యలోనే వెంకటేష్ మృతి చెందినట్లు ఆసుపత్రి వైద్యులు ధ్రువీకరించారు. దీంతో విషయం తెలుసు కున్న స్థానిక పోలీసులు బిక్షపతి అతని భార్య కేతమ్మ కుమారుడు అరవింద్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

## అర్వపల్లి మండల కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాజిరెడ్డిగూడెం, ఆగస్టు 15 (ప్రభాత వార్త):**



అర్వపల్లి మండల కేంద్రంలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ బి. శ్రీకాంత్, ఎంపీడీఓ ఝాన్సీ, ఎస్ఐ మధు నాయుడు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ నాయకుల త్యాగాలను స్మరించుకుని వారికి ఘన నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి

**తిరుమలగిరిఆగస్టు 15. ప్రభాతవా**

తిరుమలగిరి మండల పరిధిలోని ఉన్న 16 గ్రామపంచాయతీ లతోపాటు మున్సిపాలిటీ గ్రామాలప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే సత్వర పరిష్కారం కల్పించేందుకు మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి లాజర్ తెలిపారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయనవిలేకరులతో మాట్లాడుతూప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయం లో మండల స్థాయి ప్రజావాణి నిర్వహించబడుతుంది.ప్రజలు తమకు సంబంధించిన సమస్యలు, ఫిర్యాదులు, వినతులను నేరుగా ప్రజావాణిలో సమర్పించవచ్చు. స్వీకరించిన ప్రతి ఫిర్యాదును ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేసి, సంబంధిత శాఖలకు పంపించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు సంబంధించిన వివరాలు, అవసరమైన ఆధార పత్రాలతో ప్రజావాణికి హాజరై తమ ఫిర్యాదులను అధికారులకు అందజేయాలని కోరారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**నాగారం ఆగస్టు 15 ప్రభాత వార్త.**

మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దేవేంద్రప్రసాద్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వి.అంజిరెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో సీఐ నాగేశ్వర్‌రావు, వ్యవసాయ కార్యాలయంలో ఏవో కృష్ణకాంత్, పీఆర్ కార్యాలయంలో డీఈఈ బాబురావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నాగరాజు, విద్యుత్ కార్యాలయంలో ఏఈఈ ఎన్.మహేంద్రకుమార్, మహిళా సమైక్య కార్యాలయంలో ఏపీఎం వెంకటిరెడ్డి, మోడల్‌స్కూల్‌లో ప్రిన్సిపల్ వేముల బాలరాజు, కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కన్నెబోయిన వెంకటబిక్షం, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయజెండాలను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లను పంపిణీ చేసి, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చిరంజీవి, డీటీ షాహిన్‌బేగం, ఏపీఎం సుమలత, ఏపీవో రవి, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వేములపల్లిలో జాతీయ జెండా ఆవిష్కరించిన రెగట్టి రవీందర్ రెడ్డి



**వేములపల్లి, ఆగస్టు 15ప్రభాత వా**

వేములపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ రెగట్టి రవీందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. వారి త్యాగాలు, సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్, విళీగ్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాడ వాడలా మువ్వన్నెల రెప రెప లు

**మిర్యాలగూడ, ఆగస్టు 15 ప్రభాతవార్త**



భారత దేశ 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను శనివారం మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. హర్ ఘర్ తిరంగా ఎగురవేయాలన్న ప్రధాని మోదీ పిలుపుమేరకు ప్రజలు జాతీయ జెండాలు ఎగురవేసి తమ దేశ భక్తిని చాటుకున్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి ఓ దివ్యంగుడితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వతంత్ర ఫలాలు భవిష్యత్తు తరాలకు అందించేందుకు అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో దేశ సమగ్రకు కట్టుబడి ఉండాలన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో రమణా రెడ్డి జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలతో పాటు డివిజన్ పరిధిలో చేసిన అభివృద్ధి ప్రగతి నివేదికను వివరించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ చిలుకూరి సుధాబాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష కమిషనర్ నర్రా శ్రీజా రెడ్డి లతో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు. రైస్ మిల్లర్ల సంఘం భవనంలో అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ జెండా ఆవిష్కరణ చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జెండా ఆవిష్కరణలో ఎమ్మెల్యే అతిథిగా హాజరై క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో ఇంచార్జి డీ ఎస్పీ రవి, ఎం ఈ ఓ ధర్మా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**.. బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో.**

.. పట్టణంలోని రెడ్డి కాలనీలో ఉన్న బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల ఫణి కుమార్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా జెడ్పిహెచ్ఎస్ బకల్వాడ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా 200607 విద్యా సంవత్సరానికి చెందిన పాఠశాల పూర్వ విద్యార్థులందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా గత విద్యా సంవత్సరం 2004 25 లో పదవ తరగతి లో అత్యధిక మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులను గుర్తించి వారికి ప్రోత్సాహకంగా 10 వేల రూపాయల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు అలుగుబెల్లి, కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు నల్ల మేకల వెంకయ్య ముదిరాజ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మిర్యాలగూడ మండలం తుంగపహాడ్ గ్రామపంచాయితీ లో 80వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెద్దూరి వెంకట రెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగంట్ల లింగయ్య యాదవ్, నూదిరెడ్డి, శేఖర్ రెడ్డి మచ్చ వెంకన్న, ఎర్రబోలు శ్రీనివాసరెడ్డి. తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను స్పెషల్ ఆఫీసర్ జూలకంటి వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. పీఎం గుంటి దిలీప్ కుమార్, వ్యవసాయ, ఈజీఎస్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ పంచాయితీ కార్యదర్శి గా బీరవోలు సతీష్ రెడ్డి



**మాడుగులపల్లి, ఆగస్టు 15ప్రభాత వార్త**

మాడుగులపల్లి మండలం చెరువుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న బీరవోలు సతీష్ రెడ్డి కీ జిల్లా స్థాయిలో ఉత్తమ పంచాయతీ కార్యదర్శి గా శనివారం అవార్డు అందుకున్నారు. 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రోడ్లు!! భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ల చేతుల మీదుగా ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్, అడిషనల్ కలెక్టర్ జె. శ్రీనివాస్, అదనపు కలెక్టర్ ఎన్. ప్రేమ్ కరణ్ రెడ్డి తదితరుల సమక్షంలో అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత సతీష్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీరాజ్ గ్రామీణ శాఖల ఆధ్వర్యంలో, పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన వారికి అందించడం తోపాటు గ్రామ సమగ్రాభివృద్ధికి అందరి సహకారంతో పనిచేసిన తనకు అవార్డు రావడం సంతోష కరమని అన్నారు.

## జిల్లా ఉత్తమ తహసిల్దార్ అవార్డు స్వీకరణ

**నడిగూడెం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



నడిగూడెం మండల తహసీల్దార్ ఎల్ . మంగ జిల్లా ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపికయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ తహసీల్దార్ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.మండలంలో విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించినందుకు మంగను జిల్లా ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపిక చేశారు.ఈ సందర్భంగా ఉత్తమ తహసీల్దార్‌గా అవార్డు అందుకున్న ఆమెను పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది అభినందించారు. మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షి ంచారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

**నడిగూడెం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

మండలంలోని ఈకే పేట తండా గ్రామపంచాయతీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సర్పంచ్ ధారావత్ వరలక్ష్మి వెంకటరమణ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ని సమస్యలన్నీ ఒక్కటి ఒక్కటిగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. నూతన గ్రామపంచాయతీ ఏర్పడిన తర్వాత మొదటిసారిగా స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. నూతన కార్యదర్శి రాంబాబు, ఇన్చార్జి కార్యదర్శి శోభన్ వర్మ లను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ స్పెషల్ ఆఫీసర్ అభిలాష్, ఉప సర్పంచ్ ప్రమీల, వార్డు సభ్యులు అమ్మ, శివ, కౌసల్య, బుజ్జి, ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 15:**

80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను హాలియా మున్సిపాలిటీ, అనుమల మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ చింతల చంద్రారెడ్డి, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ చందర్రావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుజాత, పోలీస్ స్టేషన్లో సిఐ రాఘవరావు, ఎస్సై సాయి ప్రశాంత్, వ్యవసాయ కార్యాలయంలో తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ బిఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, స్వర్ణకారుల సంఘం, ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో, కళాశాలలో జాతీయ జెండా ఎగురవేసి వందేమాతర గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గౌనీ రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్లు నకిరేకంటి అన్నపూర్ణ సైదులు, కుందూరు వెంకట్ రెడ్డి, కడమంచి ప్రమీల శీను, చిట్టిపోలు శ్రీదేవి కరుణాసాగర్, బొంగరాల యేసు రాజు, గౌహర్ జబీన్ మజారుద్దీన్, చెరుపల్లి ముత్యాలు, పిల్లి చంద్రకళ ఆంజనేయులు, దీపావతు ప్రసాద్



నాయక్, ఎడవల్లి మేరీ రంజిత్, కోఆప్షన్ సభ్యులు కొమ్మనబోయిన జయమ్మ, చెన్ను రాజేశ్వరి, శేఖర్ రెడ్డి, ఎండి రషీద్, రావుల శ్రీనివాస్ యాదవ్, వర వెంకటరెడ్డి, వడ్డే సతీష్ రెడ్డి, పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు కటకం మురళీ చారి అలుగుల రమణారెడ్డి నామిని సుధాకర్ఇతర అధికారులు, పుర ప్రముఖులు, ప్రజలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాల్వపల్లి గ్రామపంచాయతీ కీ అవార్డుబెస్ట్ పంచాయతీ సెక్రెటరీ అవార్డు అందుకున్న సెక్రెటరీ భాను

**రాజాపేట, ఆగష్టు 15 ప్రభాతవా**



రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామపంచాయతీ ఆదర్శంగా నిలిచింది. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తూ పారదర్శకంగా పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి వాకిటి భాను స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా స్థాయిలో బెస్ట్ పంచాయతీ సెక్రటరీ అవార్డును మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ల చేతుల మీదుగా అందుకున్నారు. కాల్వపల్లి గ్రామానికి మొదటిసారి అవార్డు వచ్చినందుకు సర్పంచ్ ఇంజ లక్ష్మి కృ, బీసీసీ జిల్లా కార్యదర్శి ఇంజన్ నరేష్, ఉప సర్పంచ్ కళ్లెం పాండు వార్డు సభ్యులు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేసారు.

## క్రీడా సామాగ్రి అందజేత



**రాజాపేట, ఆగస్టు 15 ప్రభాతవా**

రాజపేట మండలం కొత్తజాల ప్రైమరీ స్కూల్ లో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్కూల్ పిల్లలకు స్పోర్ట్స్ కిట్స్ ను దాతలు గొల్లపల్లి రాజేశ్ రెడ్డి,, మరికొండ కర్ణాకర్ లు అందజేశారు. కొత్తజాల గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఇంకా మరెన్నో పదోన్నతులు పొందాలని ఠాకూర్ లావణ్య ధర్మేందర్ సింగ్ అన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**రాజాపేట ఆగస్టు 15 ప్రభాతవార్త**



భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం రాజాపేట మండలంలో అన్ని గ్రామాలలో ఘనంగా జరిగాయి. ఉదయం నుండే పండుగ వాతావరణం నెలకొంది. అన్ని గ్రామ పంచాయతీలు అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ సంస్థలు యువజన సంఘాలు పార్టీల నాయకులు కార్యాలయాల వద్ద జెండా ఎగరవేసి జాతీయతను చాటుకున్నారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రత్యేక అధికారి దేవ్ సింగ్, తహసిల్దార్ కార్యాలయం వద్ద గోలి రవికుమార్, విద్యుత్తు సబ్స్టేషన్ వద్ద చంద్రశేఖర్, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వైద్యాధికారి మోసెస్ రాజ్, ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు తక్మరాజు, మసీదు వద్ద తయ్యాబలి, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం యువజన విభాగం అధ్యక్షులు నంగునూరు రాజు, గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ కోయ మధు, పిఎసిఎస్ కార్యాలయం, ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నమిల మహేందర్ గౌడ్, పాలకేంద్రం వద్ద మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఎంఈఓ చందా రమేష్, తదితరులు జండా ఎగరవేస్తారు. ఎంపీడీవో నాగవేణి, సూపరిండెంట్ అల్లం ఇన్నారెడ్డి, మాజీ ఎంఈవో బల్ల దామోదర్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ గౌటె లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## టాపర్లకు స్టేషనరీ కిట్లు అందజేత

**రాజాపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త**

రాజాపేట మండలం దూది వెంకటాపురం పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల్లో ప్రతిభ కనబరిచిన టాపర్లకు వ్యాపారవేత్త పరుష గణేష్ స్టేషనరీ కిట్లు, వాటర్ బాటిళ్లు అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నడిమింటి నరేష్, వార్డు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. విజయలక్ష్మి కృ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు చదువులో మరింత రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షి ంచారు. దాత గణేష్ ను అభినందించి సత్కారంతో



## కొత్తపల్లి పాఠశాలలో ఘనంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 15:**

అనుముల మండలంలోని మండల ప్రాథమిక పాఠశాల కొత్తపల్లిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను సర్పంచ్ అలుగుల బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని, వారి కృషి ఫలితంగా విద్యార్థులు వజ్రాల్లా తీర్చిదిద్దబడుతున్నారని అన్నారు. పాఠశాల అభివృద్ధికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోవర్ధన్, మార్కెట్ డైరెక్టర్ సజ్జల రఘుపతి రెడ్డి ఉడుతూరు భాస్కర్ రెడ్డి ఏపీసీ చైర్మన్ గౌతమి నరేష్, జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం దాస వెంకన్న, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం లోక్యానాథ్, జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులురాజ్యలక్ష్మి కృ, చింతల వెంకటేశ్వర్లు, రామకృష్ణ, సైదులు ప్రశాంత్, వాణి, జ్యోతి వార్డు సభ్యులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు దివ్యలక్ష్మి కృ, సరిత, నాగరాజు, అండాలు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంపోడు ఆదర్శ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**(పెద్ద అడిశర్లపల్లి)15 ఆగష్టు ప్రభాతవార్త:**

తెలంగాణ ఆదర్శ ఆశ్రమ పాఠశాలలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ఏకే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు, పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ఆయన చేతుల మీదగా బహుమతులు అందించడం జరిగింది,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. దేశానికి త్యాగమూర్తుల చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివన్నారు. విద్యార్థులు ఆటలతో పాటు చదువుల్లో కూడా రాణించాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ముఖ్య నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవం

**నిడమనూరు ప్రభాతవార్త ఆగష్టు 15**



మండలంలో స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని 80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. జూనియర్ సివిల్ కోర్టులో జడ్జ్ పృథ్వీరాజ్ జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎస్ డి ఇమామ్ మూడు రంగుల జెండాని ఎగురవేశారు. రెవిన్యూ కార్యాలయంలో మండల తాసిల్దార్ జంగాల కృష్ణయ్య మూడు రంగుల జెండాను ఆవిష్కరించారు. వ్యవసాయ మార్కెట్లో మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై డి విజయ్ కుమార్ మూడు రంగుల జెండాను ఎగరవేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సంధ్యా శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు, పశు వైద్యశాలలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ బత్తుల సాయి కీర్తి జాతీయ జెండాను ఎగురవేశారు. డాక్టర్లు మండల కేంద్రంలోని స్థానిక పాత పోలీస్ స్టేషన్ ఎదురుగా డాక్టర్ కాశీనాథ్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఏ జి పి ఉన్నం చిన్న వీరయ్య, ఆర్ఐ. సైదులు, మండల విద్యాధికారి వెంకన్న, మోహనకృష్ణ, సతీష్, నజీర్, కవిత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ బొల్లం జయమ్మ, గిరి, మాజీ ఎంపిటిసి లు మెరుగుసరిత, మధు, విశ్వనాథుల రాణిరమేష్ యువ నాయకులు కమ్మల శ్రీను, పుల్లయ్య, కొండేటి శ్రీను, పోలే రవి జూనియర్ అసిస్టెంట్, కీర్తి, సునీత, రామలింగయ్య, డైరెక్టర్ మన్యం శంకర్, నాయకులుమేరా శంకర్, పంతులు తుకారం, మండలంలోని సర్పంచులు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎగరవేశారు. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

చిలుకూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త



:చిలుకూరు మండలంలోని వివిధ గ్రామపంచాయతీ కార్యాలయాలలో, ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు, తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ధృవకుమార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు, పోలీస్ స్టేషన్లో ఎస్సై మోహన్ బాబు, బాపూజీ శాఖ గ్రంధాలయంలో చైర్మన్ గారినే శేషగిరిరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి, పశువుల దవాఖానాలో డాక్టర్ వీరారెడ్డి, పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు వివిధ కార్యాలయాలలో ఆయా శాఖ అధికారులు మువెన్నెల జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వివిధ అధికారులు, వివిధ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మునగాల ,ఆగస్టు 15, ప్రభాతవార్త



:మునగాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవిన్యూ కార్యాలయంలో తాసిల్దార్ సరిత, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, సర్కిల్ కార్యాలయంలో సిఐ రామకృష్ణారెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్సై ఎంసంజీవరెడ్డి, జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్ఎం పి వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, సింగిల్ విండో కార్యాలయం లో చైర్మన్ కందిబండ సత్యనారాయణ, వ్యవసాయ కార్యాలయం లో ఏవో బుంగ రాజు, విద్యుత్ ఉపకేంద్రంలో ఏఈ వికాస్, గ్రంథాలయంలో ఇంచార్జ్ అనంతుల శ్రీను, న్యూ ప్రజ్ఞ పాఠశాలలో కరస్పాండెంట్ కే కృష్ణమూర్తి, ట్రినిటీ పాఠశాలలో కరస్పాండెంట్ జాకప్ రాజ్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో అధ్యక్షుడు కాసర్ల కోటేశ్వరరావు, మండల పరిధిలోని పలు గ్రామాల్లో గ్రామ పంచాయతీలలో సర్పంచులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు . అనంతరం పలువురు మాట్లాడుతూ ఎంతోమంది మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్రం లభించిందన్నారు. తొలుత జాతిపిత మహాత్మా గాంధీ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల లు వేసి ఘన నివాళుల ర్పించారు.ఈ కార్యక్రమాల లో గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాలెన్నారం మాజీ సర్పంచ్ రామయ్య మృతి

చిలుకూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త

:చిలుకూరు మండలంలోని పాలెంనారం గ్రామ మాజీ సర్పంచ్ తమ్మన బోయిన రామయ్య (78) గుండెపోటుతో అకస్మాత్తుగా శుక్రవారం రాత్రి మృతి చెందారు, రామయ్య చిలుకూరు మండల వైస్ ఎంపీపీగా, మండల పార్టీ అధ్యక్షుడిగా, ప్రస్తుతం కోదాడ పబ్లిక్ క్లబ్ సభ్యుడిగా సేవలందించాడు, పాలన్నారం గ్రామ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన సేవలను పలువురు గుర్తు చేశారు, వివిధ పార్టీల నాయకులు, మాజీ సర్పంచులు రామయ్య భౌతిక గాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు, ఆయన మృతి పట్ల సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వివిధ నాయకులు తెలిపారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

అదనపు సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్



మునగాల, ఆగస్టు 15, ప్రభాతవార్త

:నేటి సమాజం లో విద్యార్థిని విద్యార్థులు చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని కోదాడ పట్టణ అదనపు సివిల్ జడ్జ్ మహమ్మద్ ఉమర్ అన్నారు. 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలనుపురస్కరించుకొని న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల లో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చట్టాల పై అవగాహన పెంచుకోవాలన్నారు.నేటి సమాజం లో రోజురోజుకీ మైనర్ బాల బాలికల పై పెరుగుతున్న ఫోక్సో, లైంగిక వేధింపులు సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రణాళిక బద్ధంగా చదువుకొని లక్ష ్య సాధన దిశగా పయనించాలన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని, దేశాభివృద్ధి పై యువత దృష్టి సరించాలన్నారు గంజాయి, హెరాయిన్,కోకయిన్ లాంటి మాదకద్రవ్యాల కు అలవాటు కాకూడదని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి రాజ్యాంగం పట్ల, చట్టాల పట్ల గౌరవాన్ని పెంచుకోవాలని రాజ్యాంగంలో ని 14వ అధికరణం చట్టం దృష్టి లో అందరూ సమానులేనని బోధిస్తున్నదని ఆయన గుర్తు చేశారు. ఏ ఒక్కరూ చట్టాలకు అతీతులు కారని నేరం చేసిన ప్రతి వ్యక్తి చట్టబద్ధంగా శిక్షకు గురికావాల్సి వస్తుందని అన్నారు. చదువు పట్ల శ్రద్ధ పెట్టకుండా చెడు వ్యసనాల కు విద్యార్థులు లోను కాకూడదని తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. పాఠశాలల్లో బోధించే విద్య ఎంతో గురు తరమైనదని విద్య ను అభ్యసించి క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని ప్రతి ఒక్కరూ అలవర్చుకొని తమ ఊరికి, తమ పాఠశాల తో పాటు తమ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలనిఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, ఉప సర్పంచ్ కాసర్ల వెంకట్, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గట్ల నరసింహారావు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మెంబర్ ఉయ్యాల నరసయ్య, ఎస్సై ఎం సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాసర్ల కోటేశ్వరరావు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ వీరబాబు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మత్స్య సహకార సంఘం నిధుల గోల్‌మాల్ పై ఈ నెల 18న విచారణ

అనంతగిరి ఆగస్టు 15 ప్రభాత వార్త

:మండల పరిధిలోని వాయిల సింగవరం గ్రామంలో మత్స్య సహకార సంఘంలో జరిగిన అవకతవకలపై విచారణ వేగవంతమైంది.సంఘంలో జరిగిన నిధుల దుర్వినియోగం,ఇతర అవినీతి ఆరోపణలపై సంఘం సభ్యులు కే.కృష్ణ,శ్రీనివాసరావు అందించిన ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారులు స్పందించారు. ఈ మేరకు మత్స్యశాఖ డైరెక్టర్ సుజాత ఈ నెల 18వ తేదీన విచారణ నిమిత్తం గ్రామానికి రానున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి ఒక ప్రకటనలో వెల్లడించారు.సహకార సంఘంలో చోటుచేసుకున్న వివిధ రకాల అవినీతి అంశాలపై తమకు అందిన ఫిర్యాదులను పరిశీలించి,సమగ్ర విచారణ జరపాల్సిందిగా ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చాయని ఆయన తెలిపారు.అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న చైర్మన్ కాంటు నాగార్జున విచారణ ప్రక్రియకు తప్పనిసరిగా హాజరుకావాలని అధికారులు ఇప్పటికే ప్రతిని పంపి స్పష్టం చేశారు.గతంలో ఒకసారి వాయిదా పడిన ఈ విచారణకు ఈసారైనా హాజరుకావాలని,నిరక్ష ్యం వహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా మత్స్యశాఖ అధికారి హెచ్చరించారు.ఈ విచారణతో సంఘంలో నెలకొన్న ఉత్కంఠకు తెరపడే అవకాశం ఉంది.

## సేవలు అభినందనీయం

నడిగూడెం, ఆగస్టు 15, ప్రభాతవార్త:



విద్యార్థులను క్షేమంగా నిత్యం పాఠశాలకు ఆర్టీసీ బస్సులో తీసుకువచ్చి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుస్తున్న కోదాడ డిపోకు చెందిన డ్రైవర్ కె. రత్తయ్య, కండక్టర్ ఎం. శ్రీనును శనివారం కరివిరాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయిశ్వరి, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. వారి సేవలు అభినందనీయమన్నారు. బస్సు సౌకర్యం కల్పించడంతో విద్యార్థులు నిత్యము కరివిరాల మోడల్ స్కూల్ కు వచ్చి వెళ్తున్నారని డ్రైవర్, కండక్టర్ కూడా ఎంతగానో సహకరిస్తున్నారని ప్రిన్సిపాల్ అన్నారు. తమను సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందని తమ బాధ్యతను మరింత పెంచిందని సన్మాన గ్రహీతలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రెప రెపలాడిన మువ్వన్నెల జెండా....



... కోదాడ, ఆగస్టు 15,ప్రభాతవార్త:

80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలలో, స్వచ్ఛంద సంఘాల కార్యాలయాలలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. స్థానిక శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి పట్టణంలోని అన్ని కార్యాలయాలలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆజాద్ నగర్లోని మహిళా మండలి, హుజూర్నగర్ రోడ్డు లోని మార్కెట్ కార్యాలయం, గాంధీ పార్క్, మున్సిపల్ కార్యాలయాలలో ఆమె జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాయకుల అహింసా మార్గంలో సాధించిన స్వతంత్ర భారతావని నిబద్ధతతో, బాధ్యతతో రక్షి ంచుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు, యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడి దేశ సమైక్యతను సమగ్రతను కాపాడాలన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాలలో నిర్వహించబడిన జండా ఆవిష్కరణ లలో ఆమె పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక కోర్టు ఆవరణలో జరిగిన వేడుకలలో జడ్జి లు సురేష్,భవ్య లు జెండా ఆవిష్కరణ గావించారు. పలు స్వచ్ఛంద సంఘాల ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఆయా సంఘాల బాధ్యులు ఘనంగా నిర్వహించుకున్నారు.

## ప్రతిబగల విద్యార్థులకు ఎంఆర్సి ఫౌండేషన్ చేయూత

హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 15:

80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హాలియా జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో గత సంవత్సరం 2025!!26 పదో తరగతిలో ఇంగ్లీషు, తెలుగు మీడియంలో ప్రథమ, ద్వితీయ మార్పులు సాధించిన నలుగురు విద్యార్థులకు ముడుంబై రామానుజాచార్యుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయూత అందించారు. ఈ సందర్భంగా రామానుజాచార్యుల సతీమణి మంగతాయారు విద్యార్థులు సాయి వర్ధన్, నరసింహ, వర్షిత, కావ్యలకు ఒక్కొక్కరికి 5000 చొప్పున 20వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైదులు మాట్లాడుతూ చదివిన పాఠశాలను గుర్తుంచుకొని గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న వారికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్సీ ఫౌండేషన్ సభ్యులు నాగిరెడ్డి, వెంకటయ్య, హుస్సేన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఊరువాడ జాతీయ జెండా రెపరెపలు

*బీబీనగర్, ఆగష్టు 15 ప్రభాతవార్త*

మండల వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఊరువాడ అంతటా జాతీయ జెండా రెపరెపలాడింది 8వ స్వాతంత్ర దినోత్సవాన్ని ప్రోత్సహించిన ఆయా ప్రభుత్వ ప్రైవేటు సంస్థల వద్ద నివారణ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట తహసిల్దార్ ఎం.



శ్యాంసుందర్ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ స్టేషన్ లో సిఐ ఎం. ప్రభాకర్ రెడ్డి, పిఏసిఎస్ వద్ద చైర్మన్ పొట్టోల్ల శ్యామ్ గౌడ్, స్థానిక గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ వంజాల శ్రీనివాస్ గౌడ్, మండల మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద ఏపీఎం మీనా, కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, రాచమల్ల శ్రీనివాసులు, భువనగిరి సదానందం గౌడ్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, గోలి నరేందర్ రెడ్డి, పంజాల వెంకటేష్ గౌడ్, కాసుల ఆంజనేయులు గౌడ్ గోళి నర్సింహారెడ్డి, పాల్గొనగా లిటిల్ బర్డ్స్ గ్రామర్ స్కూల్ ఆధ్వర్యంలో 150 మీటర్ల పొడవు గల జాతీయ జెండాతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు అనంతరం స్కూల్ కరెస్పాండెంట్ మల్ల గారి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వివిధ గ్రామాల్లో సర్పంచులు గ్రామ పంచాయతీల వద్ద జెండాలను ఎగురవేశారు.

## శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

## జిల్లాలో 2.51 లక్షల స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..

*యాదాద్రి భువనగిరి, బ్యూరో ప్రభాతవార్త:*

క్యూ ఆర్ కోడ్ భద్రతతో కూడిన ట్యాంపర్ ప్రూఫ్ కార్డులతో రేషన్ పంపిణీలో అక్రమాలకు అడ్డుకట్ట వేయడంతోపాటు అర్హులైన ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. జిల్లాలో 2,51,513 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. శనివారం భువనగిరి కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అక్షాంశ్ యాదవ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డితో కలిసి గుత్తా సుఖేందర్‌రెడ్డి లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ క్యూ ఆర్ కోడ్ వంటి భద్రతా ప్రమాణాలతో రూపొందించిన స్మార్ట్ కార్డుల వల్ల రేషన్ వ్యవస్థ మరింత పారదర్శకంగా మారుతుందని అన్నారు. కార్డుల్లో అవకతవకలకు తావులేకుండా ట్యాంపర్ ప్రూఫ్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. 2025 ఏప్రిల్ నుంచి అర్హులైన లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని గుత్తా తెలిపారు. ఇప్పటివరకు 5,034 టన్నుల సన్నబియ్యం కోసం కిలోకు రూ.49.11 చొప్పున రూ.24.73 కోట్లకు పైగా ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు ఒకేసారి రేషన్ పంపిణీ చేసేందుకు జిల్లాకు 15,104 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం కేటాయించినట్లు చెప్పారు. ఇందుకోసం రూ.74.19 కోట్లకు పైగా నిధులు వెచ్చిస్తున్నట్లు వివరించారు. రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి స్మార్ట్ రేషన్ కార్డు అందేలా చర్యలు చేపట్టామని తెలిపారు. కొత్త రేషన్ కార్డుల కోసం మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. సన్నబియ్యం దుర్వినియోగం కాకుండా టీరేషన్ యాప్ ద్వారా పంపిణీ ప్రక్రియను పర్యవేక్షి స్తున్నామని వెల్లడించారు. రేషన్ దుకాణాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న బియ్యాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి, మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబూరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ మంజుల, ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి రోజారాణి, అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

*యాదాద్రి భువనగిరి (మోత్కూరు), బ్యూరో ప్రభాతవార్త:*

దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో యువత పాత్ర కీలకమని సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. యువతలో ప్రగతిశీల, అభ్యుదయ భావాలు, దేశభక్తి, లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలు, నైతిక విలువలను పెంపొందించేందుకు అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) నిరంతరం కృషి చేస్తోందన్నారు. శనివారం మోత్కూరులోని కేఆర్ భవన్‌లో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎండీ నయీమ్ అధ్యక్షతన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, సమగ్ర యువజన విధానాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. విద్య, వైద్యం వ్యాపారీకరణను అరికట్టడంతో పాటు అవినీతికి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దేశ రాజధాని ఢిల్లీలో



విద్యార్థులపై లాఠీచార్జి చేయడం ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని అన్నారు. ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులు, యువకులపై కక్షసాధింపు చర్యలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేశారు. యువత తలుచుకుంటే ఏదైనా సాధించగలదని, ఐటీవల జంతర్‌మంతర్ వద్ద విద్యార్థులు, యువత నిర్వహించిన ఆందోళన ఇందుకు నిదర్శనమని తెలిపారు. అదే స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలని కోరారు. సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో యాదగిరిగుట్టలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విద్య, వైద్య రంగాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించే యువజన ప్రదర్శన, బహిరంగ సభతో పాటు రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలని దామోదర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్, సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మొగుళ్ల శేఖర్‌రెడ్డి, సుద్దాల సాయికుమార్, సహాయ కార్యదర్శి బద్దుల శ్రీనివాస్, కోశాధికారి గొట్టిపాముల సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు ఫ్యాన్ల బహుకరణ

*బీబీనగర్, ఆగష్టు 15 ప్రభాతవార్త*

మండలంలోని పడమటి సోమారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు గ్రామ యువకుడు ఆల్వ అజయ్ రెడ్డి పదివేల విలువగల ఐదు ఫ్యాన్ లను అందజేశారు. అజయ్ రెడ్డి భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరెన్నో చేపట్టాలని గ్రామానికి విద్యార్థులకు మరింత సేవ చేయాలని పలువురు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం అంజయ్య, ఉపసర్పంచ్ తంతరపల్లి ప్రదీప్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆల్వ మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు లింగారెడ్డి, పుష్పమ్మ బాల్



రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నాగలక్ష్మి కృష్ణ, అమృత రాములు, సదానందం, రేష్మ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## తాటికొల్ గ్రామంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

*దేవరకొండ, ఆగష్టు 15, ప్రభాత వార్త :*

తాటికొల్ గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సత్తార్ మాట్లాడుతూ, ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చేసిన త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా జీవితాన్ని అనుభవిస్తున్నామని పేర్కొన్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది, యువత, విద్యార్థులు తదితరులు కార్యక్రమంలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## మోత్కూరులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*యాదాద్రి భువనగిరి(మోత్కూరు) బ్యూరో ప్రభాతవార్త:*

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మోత్కూరు మండలంలో శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలతోపాటు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, వ్యాపార, సామాజిక సంస్థల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దార్ జ్యోతి,



ఎంపీడీవో బాలాజీ నాయక్, మున్సిపల్ చైర్మన్ గద్దం స్వప్న సోమనర్సయ్య, ఏఎస్ఐ వెంకన్న, ఎక్సైజ్ సీఐ రవిచంద్రరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి తదితరులు తమ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రుగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ ఆధ్వర్యంలోనూ స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. ఫొటో, వీడియోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షుడు కోమటి జనార్దన్, క్లాత్ మర్చంట్ అండ్ రెడీమేడ్ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లాడి సోమేశ్వర్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు మహేశ్వరం వెంకటేశ్వర్లు తదితరులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఆయా గ్రామాల సర్పంచులు కూడా గ్రామాల్లోని కార్యాలయాల ఎదుట జాతీయ పతాకాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.

## పెద్ద మూల గ్రామంలో ఘనంగా 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

*చందంపేట ప్రభత వార్త ఆగష్టు 15,*

పెద్ద మూల గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా 1947 ఆగస్టు 15 భారతదేశానికి ఆంగ్లేయులపాలన నుంచి స్వేచ్ఛ లభించిన రోజు అని శతాబ్దాల నిరీక్షణ ఫలించడంతో దేశవ్యాప్తంగా ప్రజలను ఆనందోత్సవాలతో తెలిపారు పల్లెల నుంచి పట్టణాల వరకు ఎక్కడ చూసినా పండుగ వాతావరణం కనిపిస్తుంది. అని అయితే భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ ఆ చరిత్రగా రోజు అని కూడా తెలియజేశారు ఒక గ్రామపంచాయతీ సర్పంచ్ కొండల్ సరస్వతి ముఖ్య అతిథి ఎంఈఓ రామలింగం మాట్లాడుతూ, ఎందరో మహానుభావులు మహాత్మా గాంధీ భగత్ సింగ్ అల్లూరి సీతారామరాజు త్యాగాలను స్మరించుకోవాలి తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చేసిన త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా జీవితాన్ని అనుభవిస్తున్నామని పేర్కొన్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పంచి ఆటపాటలలో నాట్య ప్రదర్శన కూడా నిర్వహించారు చాలా చక్కగా ఈ కార్యక్రమాన్ని చేసినందుకు పాఠశాల ఉపాధ్యాయులు ఎంఈఓ రామలింగం గారు చాలా సంతోషం వ్యక్తం చేశారు ఈ యొక్క కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ చేపూరి సంజీవ కుమార్ స్కూల్ హెడ్మాస్టర్ వేణు అంగన్వాడి టీచర్ మంజుల ఆయాలు గ్రామ ప్రజలు, పంచాయతీ వార్డ్ మెంబర్లు సిబ్బంది, యువత, రత్నగిరి ఆంజనేయులు హరిబాబు రమాకాంత్ అంజి అనిల్ రేవంత్ విద్యార్థులు తదితరులు కార్యక్రమంలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



## గుండాల మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గుండాల, ఆగష్టు 15 ప్రభాతవార్త:**

మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, వివిధ సంస్థల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేసి దేశభక్తిని చాటుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎస్. హరికృష్ణ, మండల పరిషత్



కార్యాలయంలో ఎంపీడీవో చండీరాణి, పీఏసీఎస్‌లో చైర్మన్ అండ్నె సంజీవరెడ్డి, ప్రెస్‌క్లబ్‌లో సిరిపురం దశరథ, నేత సహకార సంఘంలో చైర్మన్ చిందం ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇమ్మడి దశరథ, కొడపర్తి భాస్కర్, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఎండీ ఖలీల్, రైతు వేదిక వద్ద ఏవో సూరజ్‌కుమార్, ప్రభుత్వ పాఠశాలలో గంధం చంద్రకళ, గుండాల గ్రామపంచాయతీలో దేవనబోయిన ఐలయ్య లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అన్నపర్తి యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నపర్తి ఆంజనేయులు, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వి. సైదులు, విద్యుత్ కార్యాలయంలో ఏఈ నరసింహ జాతీయ జెండాలను ఎగురవేశారు. బండకొత్తపల్లిలో సర్పంచ్ గద్వాల ఉపేందర్, అనంతారంలో సర్పంచ్ పెండ్యాల వినోద్‌కుమార్, మరిపడిగలో సర్పంచ్ గూడెపు కుమార్, సుద్దాలలో గడ్డమీది మహోదయ, తురకల షాపురంలో సర్పంచ్ కునగళ్ళ లిల్లీ గణేష్ లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. బీజేపీ కార్యాలయం వద్ద అధ్యక్షుడు పింగళి విజయ్, ఛత్రపతి శివాజీ విగ్రహ స్థాపన కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు రొయ్యల ఉపేందర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరసరపు యాదగిరిగౌడ్, మాజీ ఎంపీపీ ధ్యాప కృష్ణారెడ్డి, గార్లపాటి సోమిరెడ్డి, మందడి రామకృష్ణారెడ్డి, లింగాల బిక్షం, సంగి వేణుగోపాల్, హరితదేవి, ఏలూరు రాంరెడ్డి, పొడిచేటి వెంకన్న, సీడబ్ల్యూసీ మెంబర్ కునగళ్ళ మల్లేష్, మద్దుల బాల్ రెడ్డి, ఆవుల సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విశిష్ట సేవలకు పోలీసులకు పతకాలుఉత్తమ సేవా పతకం ఒకరికి, సేవా పతకాలు ఐదుగురికి

**యాదాద్రి భువనగిరి, బ్యూరో ప్రభాతవార్త:**

విధి నిర్వహణలో ప్రతిభ, క్రమశిక్షణ, అంకితభావంతో పాటు ప్రజలకు అందించిన విశిష్ట సేవలకు యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ సిబ్బందికి గుర్తింపు లభించింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాకు చెందిన ఆరుగురు పోలీస్ సిబ్బందికి ప్రతిష్టాత్మక సేవా పతకాలు లభించాయి. ఇందులో ఒకరికి ఉత్తమ సేవా పతకం, ఐదుగురికి సేవా పతకాలు దక్కాయి. ఆలేరు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సీహెచ్. యాదగిరికి ఉత్తమ సేవా పతకం లభించింది. సేవా పతకాలకు రాజాపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ తకియుద్దీన్, క్లూస్ టీమ్ హెడ్ కానిస్టేబుల్ హబీబుద్దీన్, భువనగిరి డీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ రాములు, హెడ్ కానిస్టేబుల్ సంతోష్‌రెడ్డి, కానిస్టేబుల్ రమేష్ ఎంపికయ్యారు. విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరచడం, ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడం, పోలీస్ శాఖ పట్ల నిబద్ధతతో పనిచేయడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని వీరిని సేవా పతకాలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్



ఐపీఎస్ అవార్డులు అందుకున్న సిబ్బందిని అభినందించారు. వారి కృషి, అంకితభావం, క్రమశిక్షణను ప్రశంసించారు. పోలీస్ సిబ్బంది సేవలను గుర్తించి అందించే ఇలాంటి పురస్కారాలు ఇతర సిబ్బందిలోనూ స్ఫూర్తిని నింపుతాయని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలకు మరింత మెరుగైన, సమర్థవంతమైన పోలీస్ సేవలు అందించేందుకు అవార్డులు ప్రోత్సాహాన్ని ఇస్తాయని తెలిపారు. సేవా పతకాలు అందుకున్న సిబ్బందికి జిల్లా పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

**అడ్డగూడూరు, ఆగష్టు 15 (ప్రభాత వార్త):**

అడ్డగూడూరు పోలీస్‌స్టేషన్‌ను చౌటుప్పల్ డివిజన్ డీఎస్పీ



మధుసూదన్‌రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లోని వివిధ రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎస్ఐ వెంకటరెడ్డి, పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**భువనగిరి రూరల్ ఆగష్టు 15 ప్రభాతవార్త**

భువనగిరి పట్టణ పరిధిలో 80 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం ప్రధాన కార్యాలయాల వద్ద జాతీయ పథకాలు ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ



జెండా ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి, కమిషనర్ ఆధ్వర్యంలో పథకావిష్కరి జాతీయ జెండా ఆవిష్కరించారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఆర్డీవో ఆధ్వర్యంలో పోలీసుల ఆధ్వర్యంలో ఎస్పీ, డిఎస్పి కార్యాలయం ముందు, ఆర్డీవో కార్యాలయం ముందు, తహసిల్దార్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు, సుందరయ్య భవన్లో కమ్యూనిస్టు నాయకుల ఆధ్వర్యంలో, జిల్లా బిఆర్ఎస్ కార్యాలయం ఆవర ణలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో, డిటిఓ ఆధ్వర్యంలో ఆర్టీవో కార్యాలయం ముందు, బిజెపి కార్యాలయం ముందు బిజెపి నాయకులు, కార్యకర్తలు, తోహేర మసీద్ మదర్సా వద్ద మైనార్టీ నాయకులు, జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## గంగారంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవం వేడుకలు

**గంగారం ఆగష్టు 15, ప్రభాతవార్త**

గంగారం మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ పాఠశాలలో వివిధ పార్టీ కార్యాలయంలో శనివారం 80 వ స్వతంత్ర దినోత్సవం వేడుకలను మండలంలో ఘనంగా జరుపు కున్నారు తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బాలకిషన్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వైష్ణవి పోలీస్ స్టేషన్లో ఎస్సై కోటేశ్వరరావు అటవీశాఖ కార్యాలయంలో వంశీకృష్ణ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షురాలు వీరభద్ర బీఆర్ఎస్ కార్యాలయంలో అధ్యక్షులు ఈర్ప సూరయ్య జెండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాజీ ప్రజాప్రతినిధులు అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవం

**కొత్తగూడ ఆగష్టు 15 ప్రభాతవార్త**

80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని శనివారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, పార్టీ కార్యాలయాలవద్ద, ప్రైవేట్ కార్మిక సంఘాలు జాతీయ జెండాన్ని ఎగురవేసి ముందుగా వందేమాతరం పాడి ఆ తర్వా!!!తజాతీయ గీతం గేయంతో ఘనంగా నిర్వహించారు. ముందుగా తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాజు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అనురాధ, అటవీశాఖ కార్యాలయంలో ఎఫ్ ఆర్ వో వంశీ కృష్ణ , ఏ టి డబ్ల్యూ ఓ కార్యలయం వద్ద డిడి దేశి రామ్ నాయక్, విద్యుత్ కార్యాలయం వద్ద ఏఈ సురేష్, మండల విద్యా వనరుల కార్యాలయం వద్ద, ఎంఈఓజి. లక్ష్మీ ్రనారాయణ, గిరిజన బాలుర స్పోర్ట్స్ పాఠశాలలో హెచ్ఎం సారయ్య, గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో!!!హెచ్ఎం బంగారి ఆదిలక్ష్మి ్ర, ఎంపీ యుపిఎస్ పాఠశాలలో

## స్కూల్ బస్సు ఢీకొని చిన్నారి మృతి

**రామన్నపేట ఆగష్టు 15 ప్రభాతవార్త**

స్కూల్ బస్సు ఢీకొని చిన్నారి మృతి చెందిన సంఘటనతో ఆ కుటుంబం లో ఒక్కసారిగా తీవ్ర విషాదం అలముకుంది. బస్సు డ్రైవర్ నిరక్ష ్యల్ల 21 నెలల పసిపాప ప్రాణాలను బలిగొంది. ఈ హృదయవిదారక సంఘటన రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన ఈర్లపల్లి



మురళి శనివారం ఉదయం 7:30 గంటల ప్రాంతంలో తన పెద్ద కుమార్తె ఈర్లపల్లి శ్రేష్ఠజ్ఞ మాన్సి ని పాఠశాలకు పంపేందుకు స్కూల్ బస్సు వద్దకు తీసుకువెళ్లాడు. అదే సమయంలో ఆయన 21 నెలల చిన్న కుమార్తె ఈర్లపల్లి అభిజ్ఞతార కూడా ఆడుకుంటూ బస్సు సమీపానికి వచ్చింది. చిన్నారి బస్సు ముందు భాగంలో ఉన్న విషయాన్ని గమనించని బస్సు డ్రైవర్, వాహనాన్ని అత్యంత అజాగ్రత్తగా, నిరక్ష ్యల్లగా ముందుకు నడిపాడు. దీంతో బస్సు చిన్నారి అభిజ్ఞతారను ఢీకొట్టి, ఆమె పైనుంచి వెళ్ళింది. ఈ ప్రమాదంలో పసిపాపకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. కళ్ల ముందే కూతురు రక్తాశ్రవులతో పడి ఉండటం చూసి తండ్రి, కుటుంబ సభ్యులు బోరున విలపించారు. బాధిత తండ్రి ఫిర్యాదు మేరకు రామన్నపేట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. డ్రైవర్ నిరక్ష ్యమ్లే ప్రమాదానికి కారణమని నిర్ధారించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై సతీష్ గోపాతి తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో ఇంద్రపాలనగరం గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. పాఠశాల యాజమాన్యాలు, బస్సు డ్రైవర్లు విద్యార్థుల రవాణా విషయంలో మరింత బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు.

## అడవి పందిని వేటాడిన వ్యక్తికి రిమాండ్

**గూడూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త**

అడవి పందిని ఉచ్చులతో వేటాడి చంపి దాని మాంసం విక్రయించే ప్రయత్నం చేసిన వ్యక్తిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచిన్నట్లు గూడూరు ఎఫ్ ఆర్ ఓ ప్రసాదరావు తెలిపారు. మండలంలోని ఆదివారం పేట గ్రామానికి చెందిన భూక్య ఈర్యా అనే వ్యక్తి చిన్న ఎల్లాపురం గ్రామం పక్కన తన తోట వద్ద ఉచ్చులు పెట్టి అడవిపందిని వేటాడి చంపి దాని మాంసాన్ని విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు దాడి చేసి పట్టుకోవడం జరిగిందని, దీనిపై కేసు నమోదు చేసి అతనిని శుక్రవారం కోర్టులో హాజరుపరచగా కోర్టు 14 రోజుల రిమాండ్ విధించిందని ఎఫ్ఆర్ఓ తెలిపారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గూడూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం గూడూరు మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్య సంస్థలు, కార్యాలయాల ప్రాంగణాలు, ప్రధాన స్థలాలలో జాతీయ జెండాలను ఎగురవేసి ర్యాలీలు నిర్వహించారు. తహసిల్ కార్యాలయంలో తహసిల్దార్ నాగభవాని, గ్రామపంచాయతీలో సర్పంచ్ సునీత కొమ్మాలునాయక్, పిఎసిఎస్ లో చైర్మన్ చల్ల లింగారెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణ, పోలీస్ స్టేషన్ లో సిఐ వినయ్ కుమార్, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో మాలిక్, అటవీ కార్యాలయం వద్ద ఎఫ్ఆర్ఓ ప్రసాదరావులు జాతీయ జెండాలను ఎగురవేశారు.

## పోలీసుల ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ

**గూడూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త**

భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం గూడూరు పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలో జాతీయ సమైక్యత ర్యాలీ నిర్వహించారు. సుమారు 500 మీటర్ల నిడివి గల జాతీయ పతాకంతో నిర్వహించిన ఈ భారీ ర్యాలీని సీఐ వినయ్ కుమార్ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభించారు. పట్టణ ప్రధాన వీధుల్లో ఈ ర్యాలీ నిర్వహించిన అనంతరం బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీసు అధికారులు ఇతర శాఖల అధికారులు ప్రసంగించారు. ఈ సమైక్యత ర్యాలీలో సర్పంచులు, అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భారీ జాతీయ పతాకంతో కొనసాగిన ఈ ర్యాలీ పట్టణవాసులను ఆకట్టుకుంది.

## బస్సు స్టేషన్ కు గోడ గడియారం అందజేత

**గూడూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త**

ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని గూడూరు ఆర్టిసి బస్సు స్టేషన్ కు స్థానిక కేశవ కిరాణం వ్యాపారి చిదురాల వెంకటేశ్వర్లు గోడ గడియారం బహుకరించారు. ఈ మేరకు బస్ స్టేషన్ కంట్రోలర్ శనిగరపు సంపత్ కు గడియారాన్ని అందజేయగా దానిని గోడకు అమర్చారు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న గూడూరు బస్టాండ్ లో కంట్రోలర్ గా విధులు నిర్వహిస్తున్న సంపత్ ప్రయాణికుల సౌకర్యాల దిశగా దృష్టి సారిస్తున్నారు. ఇందుకు పలువురి సహకారం తీసుకుంటున్నారు.

## కలమలచెరువు గ్రామపంచాయతీ కార్యాలయంలో దాతలను సన్మానించిన సర్పంచ్ శ్రీను

పంచాయతీ కార్యాలయంలో స్టోర్ రూమ్ ప్రారంభం



**గరిడేపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త :** మండలంలోని కల్మలచెరువు గ్రామపంచాయతీ ఆవరణంలో దాతల సహకారంతో నిర్మించిన స్టోర్ రూమ్, మరుగుదొడ్లను శనివారం గ్రామ సర్పంచ్ బచ్చలకూరి శ్రీను ప్రారంభించారు. బీఆర్ఎస్ పార్టీ కల్మలచెరువు గ్రామ శాఖ అధ్యక్షుడు ఏల్గూరి సత్య నారాయణరెడ్డి నారాయణమ్మ దంపతులు 4 లక్షల రూపాయల వ్యయంతో స్టోర్ రూమ్ ను నిర్మించగా, స్వర్గీయ ఆరె అప్పిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన ధర్మపత్ని లక్ష్మమ్మ, కుమారుడు, గ్రామపంచాయతీ 9వ వార్డు సభ్యుడు ఆరె వెంకటరెడ్డి సుమారు 2 లక్షల రూపాయల వ్యయంతో మరుగుదొడ్లను నిర్మించారు. పంచాయతీ అభివృద్ధికి కృషి చేసిన దాతలను పూలమాలలు శాలలతో సత్కరించారు. కార్యక్రమంలో గరిడేపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ కుక్కునూరి అంజయ్య, మాజీ ఉపసర్పంచ్‌లు, మాజీ వార్డు సభ్యులు, మాజీ కోఆప్షన్ సభ్యులు, మాజీ సింగిల్ విండో సభ్యులు, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వరునికి వైభవంగా అర్చనలు, అభిషేకములు

మేళ్ళచెర్వు,ఆగస్టు 15, ప్రభాతవా ర్త

స్థానిక శ్రీ గోదా భూనీల సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయాలలో శ్రావణ శనివారం సందర్భంగా తులసీదళాలతో అర్చనలు, పంచామృత అభిషేకములు, అష్టోత్తర శతనామ కుంకుమార్చనలు, మంగళహారతులు, పల్లకీ సేవలు, గుడిసేవలు, దైవనామ స్మరణ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరినాథుని నర్సింహ్మాచార్యులు, రంగ భట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డులు పొందిన అధికారులకు, అభినందనలు

మేళ్ళచెర్వు,ఆగస్టు 15, ప్రభాతవార్త

భారత 80వ స్వాతంత్ర్యదినోత్సవ కార్యక్రమాలలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణములో రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌర సరఫరాల శాఖల మంత్రివర్యులు నలమాద ఉత్తమ్కుమార్రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవార్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు పొందిన మండల వ్యవసాయ అధికారి జాటోత్ పద్మ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మోషన్బాబా, మేళ్ళచెర్వు గ్రామ కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ఫరీద్, ఆర్ బి ఏ.ఇ. శివకుమార్, హెడ్కానిస్టేబుల్ ఏ. వెంకన్న, విద్యుత్ లైన్మెన్ పి. బాబు, వెంకట్రామాపురం అంగన్వాడీ టీచర్ బి. సునిత, ఆశా కార్యకర్త శకుంతల లను జిల్లా కోఆపరేటివ్ అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్.కె. శ్రీరాములు, యం.పి.డి.ఓ. ఖాజా అజ్గర్ అలీ, తహశీల్దార్ సుధారాణి, యం.ఇ.ఓ. షేక్ ఫాతిమాబేగం తోపాటు అన్ని శాఖల అధికారులు, అన్ని గ్రామాల సర్పంచ్లు, ఉత్తమ ఆవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపిఅభినందించారు.

## ఉత్తమ పురస్కారాలు అందుకున్న మండల అధికారులు

**వెంకటాపూర్ (రామప్ప ) ప్రభాతవార్త ::** 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెంకటాపూర్ మండలంలోని వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులకు మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందుకున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న రవీందర్ తో పాటు ఓ ఎస్ అబ్దుల్ రహీమ్ లు తమ ఉద్యోగులుగా అవార్డు దక్కించుకున్నారు. అదేవిధంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న దశరథ్, ఈసీ సురేష్ లు అవార్డు అందుకున్నారు.

## ఉత్తమ ఎండిఓగా సోమ సుందర్ రెడ్డి

నేరేడుచర్ల ఆగస్టు 15 ప్రభాతవార్త



ఉత్తమ సేవలను అందించిన నేరేడుచర్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి సోమ సుందర్ రెడ్డి ఉత్తమ ఎండిఓ గా ఎంపిక కాగా స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రమైన సూర్యాపేటలో జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్, జిల్లా ఎస్ పి నరసింహుల చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు, ఉత్తమ ఎండిఓగా ఎంపికై ప్రశంసా పత్రాన్ని అందుకున్న సోమ సుందర్ రెడ్డిని మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, వివిధ కార్యాలయాల అధికారులు సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అభినందనలు తెలిపారు

## చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్ సాధించడమే లక్ష్యం.

మఠంపల్లి. ఆగస్టు 15 ప్రభాతవార్త:



చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు 50 సాధించేంత వరకు పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నదని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు శనివారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్యతో కలసి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో .. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్రానికి పంపినప్పటికీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం షెడ్యూల్ 9లో చేర్చకుండా కాలయాపన చేస్తూ వస్తున్నదని అయినప్పటికీ దేశవ్యాప్త ఉద్యమాలు నిర్వహించి విజయం సాధించి తీరతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు భవిష్యత్తులో జరిగే అసెంబ్లీ మరియు పార్లమెంటు ఎన్నికల్లోగా దేశవ్యాప్తంగా చట్టసభల్లో అసెంబ్లీ పార్లమెంటుకు బీసీ కులాల వారికి 50 రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నదని బీసీ కులాల ఉద్యమ పోరాట ఫలితాలు ఒక్కొక్కటిగా సాధించుకున్న ఈ తరుణంలో ఈ ఉద్యమాన్ని ఇలాగే కొనసాగించి 2028లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గాని 2029 లో జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో గాని బీసీ కులాల వారికి చట్టసభల్లో 50 రిజర్వేషన్ సాధించే వరకు పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన వెల్లడించారు.

## మండలంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గోవిందరావుపేట ప్రభాతవార్త ఆగస్టు 15:

గోవిందరావుపేట మండల వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం దేశభక్తి, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు వేడుకలను నిర్వహించారు.అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాలను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. స్వాతంత్రం సాధించేందుకు మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ దేశ స్వాతంత్ర్య ప్రాధాన్యత, ప్రజాస్వామ్య విలువలు, పౌరుల బాధ్యతలపై ప్రసంగించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, దేశభక్తి ప్రాముఖ్యతను విద్యార్థు లకు వివరించారు.వేడుకల అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు.మండల వ్యాప్తంగా జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ ఉత్సాహభరితంగా ముగిశాయి. దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పలువురు పిలుపునిచ్చారు.

## మంత్రి ఉత్తమ్ కు తలపాగా అందించిన మోతిలాల్

పాలక వీడు ఆగస్టు 15 ప్రభాతవార్త



రాష్ట్ర భారీ నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాలోతు మోతిలాల్ నాయక్ తలపాగా అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా శనివారం సూర్యాపేట జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణకు విచ్చేసిన మంత్రి ఉత్తమ్ కు తెలంగాణ గిరిజనుల సాంప్రదాయక తలపాగాను ధరించాలని మోతీలాల్ కోరగా ఆహ్వానించి తలపాగా స్వీకరించి తలపై అలంకరించుకుని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ నరసింహ లు పుష్పగుచ్ఛం అందజేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానం పలికారు.

## గ్రాండ్ మాస్టర్ చోవా కోక్ సుయ్ జయంతి సేవా కార్యక్రమం

హుజూర్ నగర్ టౌన్, ఆగస్టు 15, ప్రభాతవార్త :



వరల్డ్ ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ ఆర్హాటిక్ యోగ ఫౌండర్ గ్రాండ్ మాస్టర్ చోవా కోక్ సుయ్ జయంతి సందర్భం గా ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ సూర్యాపేట హుజూర్‌నగర్ శాఖల ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో పలు సేవా కార్యక్ర మాలు నిర్వహించారు ఈ సందర్భంగా హుజూర్‌నగర్ చింతల బజార్ కు చెందిన చల్ల గిరి గురువమ్మకి 25 కేజీల బియ్యం, బుడిగ జంగాల కాలనీ వాసులకు 50 కేజీల బియ్యం, అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యరగాని రామకృష్ణ, పాలూరి అంజయ్య, పానుగంటి రాజేష్, బొల్ల వెంకటేశం, పెండేల కనకా రావు, బెల్లంకొండ శ్రీనివాస్, సులువ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క చేతుల మీదుగా ఉత్తమ అంగన్వాడీ టీచర్ గా ప్రశంసా పత్రం అందుకున్న గార దేవి



**ప్రభాతవార్త ఏటూరు నాగారం ఆగస్టు 15:** మండలం లోని కోయగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని రాంనగర్ అంగన్వాడీ సెంటర్ 1 టీచర్ గార దేవి ఉత్తమ అంగన్వాడి టీచర్ గా ఎంపికైనారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భం గా శనివారం ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించినటువంటి స్వాతంత్ర వేడుకల్లో రాష్ట్ర పంచాయతి రాజ్ ,గ్రామీణ అభివృద్ధి మహిళ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) చేతుల మీదుగా ఉత్తమ అంగన్వాడీ టీచర్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు . ఈ సందర్భంగా పలువురు గార దేవిని అభినందించారు.